తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

21 Glorious years

epaper.vaartha.com

WWW.VAARTHA.COM


హైదరాబాద్ సిటీ

: fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-8-2017 శుక్రవారం సంపుటి :23 సంచిక : 205 పేజీలు :12 వెల : 5.00





BIS 916 హాల్‌మార్క్

గతంలో మాదిరిగా ఎక్కువ తరుగు చెల్లించాల్సిన అవసరం లేదు. నగాజ్, కాస్టింగ్, డైమండ్ చక్రి, పోల్కి, ఆంటిక్, సూపర్-ఆంటిక్, ఎక్కువ పనితనం.. అని కొంతమంది నగల వ్యాపారులు చెప్పే తికమక మాటలతో పక్కదోవ పట్టకండి. తక్కువ తరుగుతో నగలు కొంటేనే కష్టపడి సంపాదించిన డబ్బుకు పూర్తిస్థాయి విలువతో బంగారాన్ని పొందగలరు. ఇదిగో, లలితా జ్యువెల్లరి ఇప్పుడు మన తెలంగాణలోకి వచ్చింది. నగలు కొనేందుకు ఎలాంటి జిమ్మిక్కులు లేని అత్యంత పారదర్శకమైన మార్గాన్ని కల్పిస్తోంది. మార్కెట్‌లో తక్కువ ధరకే మా వద్ద నగలు లభ్యం. బేరమాడే అవసరం మీకు ఏమాత్రం ఉండదు. అధిక తరుగు, అధిక ధరలకు ఇకపై స్వస్తి పలకండి!

డా॥ యం. కిరణ్‌కుమార్

చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్.

హైదరాబాద్‌లో లలితా జ్యువెల్లరి షోరూం

బ్రహ్మాండ ప్రారంభోత్సవం. సుస్వాగతం!

ప్రపంచంలోనే అతిపెద్ద షోరూంలలో ఒకటి!
1,30,000 చ॥అ

సోమాజిగూడ సర్కిల్ | ఆదివారం, 27.8.2017

6-3-883, SBR సౌక్, రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా, ఫోన్: 040 - 6748 6677.

విస్తృతశ్రేణి ఆభరణాల సమూహం! లక్షలాది డిజైన్లు !

ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక సదుపాయం - ఇది అత్యంత పరిమితకాలమే.

అన్ని బంగారు నగలకు
తరుగులో 1% రాయితి

అన్ని వజ్రాభరణాలకు క్యారెట్‌కు
రూ.2000 తగ్గింపు



హైదరాబాద్ • తిరుపతి • విశాఖపట్నం • చెన్నై • మదురై • తిరుచ్చి • పుదుచ్చేరి • కుంభకోణం • బెంగళూరు • రామనాథపురం • కోయంబత్తూరు



నేపాల్ ప్రధాని షేర్ బహదర్ దేవ్‌బా గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి కోవింద్‌తో భేటీ అయిన దృశ్యం



గురువారం రాజ్‌భవన్‌లో వినాయక ప్రతిమను పరిశీలిస్తున్న గవర్నర్ నరసింహన్

ఇక ఆన్‌లైన్

గాణ రాష్ట్రం నుండి సూడాన్, ఈజిప్ట్, ఫిలిప్పిన్స్ దేశాలకు 2,175 ఎకరాల్లో అంతర్జాతీయ ఒఇసిడి విత్తన ధ్రువీకరణ చేయబడిన 17 వేల క్వింటాళ్ల జజొన్న,వరి విత్తనాలను ఎగుమతి చేయడాన్ని పాలకమండలి ఘనంగా కొనియాడింది. ఈసంవత్స రంవచ్చే యాసంగిలో స్వరాష్ట్రంలో 6 వేల ఎకరాలలో చేయబోయే అంతర్జాతీయ ఒఇసిడి విత్తన ధ్రువీకరణతో పాటు, సంబంధిత నాలుగు రాష్ట్రాల్లో కూడా విస్తరించాలని భావించింది. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్‌లో వీలైనంత త్వరగా అక్కడి పేరెన్నికైన 20కి పైగా విత్తనోత్పత్తిదారులతో సమావేశం జరపాలని సూచించింది.

వారం - వర్జ్యం

25-8-2017 శుక్రవారం
హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం
భాద్రపదమాసం శుక్లపక్షం
చవితి రా. 9.21
హస్త సా. 4.42
రా. ఉ. 10.30-12.00
వ. రా. 1.04-2.43

26-8-2017 శనివారం
హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం
భాద్రపదమాసం శుక్లపక్షం
పంచమి రా. 9.53
చిత్త సా. 5.49
రా. ఉ. 9.00-10.30
వ. రా. 11.47-1.30

తెలుగు రాష్ట్రాలలో చవితి సందడి

మండపాలకు తరలుతున్న గణనాథులు



హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త : తెలుగు రాష్ట్రాలలో వినాయక చవితి సందడి ప్రారంభమైంది. తొమ్మిది రోజుల పాటు పూజలందుకునే గణనాథుడు శుక్రవారం కొలువుదీర నున్నాడు. వివిధ రూపాలలో రంగురంగులతో తయారుచేసిన గణనాథులు ఇప్పటికే మండపాలకు తరలారు. ఇందు కోసం తెలుగు రాష్ట్రాల ఉమ్మడి రాజధాని హైదరాబాద్‌తో పాటు తెలంగాణ-ఏపీ రాష్ట్రాలలోనిగ్రామాలు మొదలుకుని నగరాల దాకా నిర్వాహకులు గణనాథుని పూజించడానికి పందిళ్లు వేసి అందంగా అలంకరించారు. విద్యుద్దీపాల ధగధగల నడుమ మంటపాలన్నీ కాంతులీనుతున్నాయి.

హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో అధికారికంగా దాదాపు 26 వేల వినాయకులను ప్రతిష్టించడానికి ఏర్పాట్లు చేయగా, నగరంలోని కాలనీలు, చిన్నచిన్న బస్తీలలో కూడా ఇదే సంఖ్యలో ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన కూడళ్లు, రోడ్లు, ఇతర జనసమ్మర్ధ ప్రాంతాలలో ఎక్కువగా గణనాథులను ప్రతిష్టిస్తున్నారు. ఎప్పటి లాగానే హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడు ప్రత్యేక ఆకర్శణగా నిలవనున్నాడు.

ఈసారి 57 అడుగుల ఎత్తుతో చండీ 'కుమార మహాగణపతిని గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టించారు. గవర్నర్ నరసింహన్ నరసింహన్ శుక్రవారం ఉదయం ఇక్కడ ప్రత్యేక పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభించనున్నారు. కాగా, విజయవాడలో ఏర్పాటు చేసిన 72 అడుగుల భారీ వినాయకుడు అక్కడి ప్రజలను ఆకర్షిస్తున్నాడు.

ఎంపి కవితకు నారీ ప్రతిభా పురస్కారం

హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త: ప్రతిష్టాత్మక నారీ ప్రతిభా పురస్కార్ అవార్డును నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత అందుకున్నారు. యువత, మహిళల సాధికారిత కోసం కృషి చేసినందుకు ఆమెకు ఈఅవార్డును మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజేస్ (ఎంఎస్ఎంఇ) మంత్రిత్వశాఖ విమెన్ ఎంట్రర్‌ప్రెన్యూర్ అసోసియేషన్ సంయుక్తంగా ఈపురస్కారానికి కవితను ఎంపిక చేశారు. గురువారం హైదరాబాద్‌లోనీ వీ ఇండియా ఛైర్మన్ డా.టి. వసంతలక్ష్మీ ఎంఎస్ఎంఇ తరుపున కవితకు ఈఅవార్డుతోపాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి, శాలువాకప్పి సన్మానించారు. కవితతోపాటు వివిధ రంగాల్లో కృషిచేసిన కల్పకం ఏచూరి, అషాప్రకాశ, స్మృతి నాగపాల్, ప్రియభార్గవ, షేర్లే అబ్రహం అవార్డును అందుకున్నారు. ఇంకా తెలంగాణ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ బాధ్యతలు నిర్వహిస్తున్న ఐపిఎస్ అధికారి స్వాతిలక్రా ఈఅవార్డును అందకున్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
Draw No:115 DrawDate on:24/08/17

SINGAM SERIES
1st Prize Rs.10.000/- S 193675
2nd Prize Rs.7.000/- 31645
3rd Prize Rs.3.500/-
20349 21368 40622 48027 53388
71257 73291 84937 92985 94008
4th Prize Rs.200/-
0142 1932 3035 3814 5124 5587 5839
5922 6481 7792
5th Prize Rs.100/-
0568 0635 0702 1797 1963 4338 6017
6542 7700 9449
6th Prize Rs.50/-
0040 2010 3578 5166 6502 8096 9092
0169 2049 3655 5174 6805 8160 9253
0544 2335 3662 5210 6866 8222 9343
0735 2337 3713 5260 6899 8251 9361
0739 2390 3794 5276 6952 8325 9450
0874 2453 3801 5394 6978 8443 9521
0919 2788 3876 5545 7069 8487 9558
1261 2870 3904 5808 7375 8513 9561
1405 2902 4072 5857 7381 8640 9922
1437 2975 4076 5902 7428 8763 9946
1651 3079 4326 5914 7588 8783
1654 3250 4455 6034 7620 8791
1713 3280 4560 6201 7916 8807
1718 3320 4766 6254 7951 8829
1754 3358 4957 6288 8058 9002

KUIL SERIES
1st Prize Rs.10.000/- K 413080
2nd Prize Rs.7.000/- 99722
3rd Prize Rs.3.500/-
02551 14845 22471 29257 30994
57224 82761 93396 94552 97503
4th Prize Rs.200/-
3795 4064 5190 5961 6686 7422 7987
8324 8346 8813
5th Prize Rs.100/-
1647 2033 2202 2827 2843 3463 4111
5913 6101 9890
6th Prize Rs.50/-
0126 2112 2824 4568 6020 7329 8887
0133 2139 2876 4572 6090 7430 8934
0143 2145 2935 4698 6109 7531 9173
0569 2176 2936 4741 6171 7638 9178
0684 2214 2943 4881 6241 7659 9455
0745 2246 2953 4936 6453 7807 9640
0865 2306 3086 5198 6488 7913 9679
1207 2386 3096 5226 6603 7977 9857
1295 2437 3124 5506 6694 8286 9881
1449 2530 3638 5652 6929 8290 9888
1522 2575 3900 5679 6985 8466
1663 2627 4016 5738 7087 8588
1800 2656 4143 5754 7253 8727
1872 2682 4215 5845 7303 8742
1959 2695 4282 5903 7312 8754

ROSA DEER PLATINUM THURSDAY
Draw No:115 DrawDate on:24/08/17

ROSA SERIES
1st Prize Rs.10,000/- R 102290
2nd Prize Rs.7.000/- 51936
3rd Prize Rs.3.500/-
01198 04807 05513 30751 34823
38334 54665 77785 87430 93992
4th Prize Rs.200/-
0594 0898 3483 3911 4622 6165 6386
6630 6669 9045
5th Prize Rs.100/-
0136 0326 2261 4576 4776 5053 7207
8333 9619 9793
6th Prize Rs.50/-
0001 1163 2840 4541 5456 6862 8848
0041 1215 3041 4693 5460 6878 9500
0211 1294 3078 4811 5551 6934 9535
0308 1557 3213 4822 5579 6953 9574
0340 1606 3318 4867 5706 7052 9697
0495 1723 3372 4892 5893 7176 9755
0536 1891 3436 4970 5927 7442 9758
0599 1900 3473 5074 6106 7897 9824
0626 1933 3491 5109 6342 7932 9889
0691 1958 3804 5168 6409 8037 9940
0705 2062 3844 5188 6474 8045
0774 2355 3850 5275 6512 8151
0936 2415 3877 5375 6591 8272
1060 2463 4053 5387 6695 8467
1092 2723 4110 5437 6807 8778

DEER SERIES
1st Prize Rs.10.000/- D 388014
2nd Prize Rs.7.000/- 87621
3rd Prize Rs.3.500/-
12360 14466 22357 26677 52642
53628 55250 68836 76401 82141
4th Prize Rs.200/-
0054 1462 2438 3722 4231 4260 4794
5883 6671 8877
5th Prize Rs.100/-
1153 2286 3896 4824 4949 5990 6060
6895 8851 9061
6th Prize Rs.50/-
0240 2121 3478 4602 5669 6969 8608
0278 2262 3580 4607 5776 7119 8690
0372 2332 3624 4723 5870 7173 8844
0515 2379 3702 4882 5931 7372 9055
0740 2454 3732 4900 6030 7636 9189
0742 2473 3782 4946 6177 7780 9265
0834 2493 3913 5160 6197 7937 9429
0955 2564 4140 5179 6359 8007 9567
1019 2634 4180 5189 6380 8061 9604
1301 2660 4266 5286 6383 8129 9950
1519 3061 4334 5376 6503 8174
1525 3072 4430 5436 6597 8223
1635 3097 4437 5466 6625 8238
1803 3203 4485 5503 6646 8309
1966 3295 4521 5525 6783 8457

THANGAM NALLANERAM GAME THURSDAY
Draw No:115 DrawDate on:24/08/17

THANGAM SERIES
1st Prize Rs.10.000/- T 574321
2nd Prize Rs.7.000/- 29145
3rd Prize Rs.3.500/-
02145 05478 10635 16048 56348
66516 74961 77837 78821 86722
4th Prize Rs.200/-
1392 2220 4489 4535 5465 5812 6670
6791 8356 9362
5th Prize Rs.100/-
0756 1400 4156 4298 5194 5293 5640
6590 6886 9648
6th Prize Rs.50/-
0033 2762 4209 5364 7366 8788 9337
0148 2911 4228 6006 7443 8789 9369
0290 2940 4324 6284 7536 8794 9492
0934 3008 4373 6428 7726 8855 9517
1050 3025 4470 6448 7748 8857 9671
1162 3031 4528 6500 7858 8874 9775
1596 3130 4605 6715 7924 8919 9859
1765 3162 4880 6762 7958 8932 9871
1767 3182 4973 6898 8078 8973 9960
1832 3419 5008 6997 8109 9099 9971
1853 3507 5043 7031 8127 9119
2023 3587 5052 7160 8146 9128
2136 3744 5069 7210 8179 9152
2482 3847 5316 7222 8219 9280
2740 3855 5322 7258 8449 9325

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 311332
2nd Prize Rs.7.000/- 86060
3rd Prize Rs.3.500/-
09063 38715 42976 45860 50195
58377 62506 69262 75329 80633
4th Prize Rs.200/-
0009 1527 1795 2822 2955 5397 6163
6705 7395 7533
5th Prize Rs.100/-
0064 1655 2348 3170 6875 7324 8737
8922 9036 9228
6th Prize Rs.50/-
0042 1873 3644 5026 6584 7820 9297
0116 2002 3708 5118 6623 7923 9300
0166 2064 3996 5141 6631 7965 9347
0174 2213 4068 5187 6658 8032 9479
0224 2590 4148 5234 6684 8171 9483
0329 2651 4417 5390 6819 8317 9646
0490 2721 4493 5649 6924 8421 9662
0746 2814 4514 5722 6932 8563 9698
1069 2816 4574 5767 7033 8607 9941
1123 2873 4630 5984 7044 8710 9993
1178 2890 4636 6463 7049 8825
1488 3056 4651 6477 7085 8944
1771 3093 4708 6505 7467 8953
1772 3468 4834 6539 7486 9021
1843 3613 4893 6550 7789 9186

KUMARAN VISHNU FIRE THURSDAY
Draw No:115 DrawDate on:24/08/17

KUMARAN SERIES
1st prize Rs.10.000/- K 284705
2nd Prize Rs.7.000/- 08639
3rd Prize Rs.3.500/-
01778 07913 10282 28805 30529
68336 80036 84189 85266 94342
4th Prize Rs.200/-
0556 2692 3746 4352 5959 7227 7288
8611 8800 8921
5th Prize Rs.100/-
0983 2455 3779 5848 5866 6432 6781
7397 7459 8854
6th Prize Rs.50/-
0063 2528 3897 5385 6841 7635 9352
0084 2641 3898 5447 6921 7708 9424
0283 2727 3919 5459 6963 7758 9428
0427 2729 4191 5618 7005 7826 9447
0597 2884 4345 5868 7034 7853 9470
0642 3026 4348 5911 7149 7919 9522
0761 3094 4429 5969 7183 8015 9612
0828 3237 4578 5993 7220 8172 9670
1046 3533 4747 6088 7279 8605 9763
1180 3547 4768 6151 7321 8781 9970
1290 3595 4972 6243 7344 8942
1822 3818 4995 6494 7384 8962
2021 3838 5267 6554 7463 9022
2090 3870 5354 6742 7489 9149
2177 3891 5359 6799 7526 9306

VISHNU SERIES
1st prize Rs.10.000/- V 598915
2nd Prize Rs.7.000/- 49176
3rd Prize Rs.3.500/-
00040 10241 20818 22385 23634
67020 68431 72429 88063 91918
4th Prize Rs.200/-
0658 1266 1595 1867 2525 3266 5619
5967 6549 7630
5th Prize Rs.100/-
0700 0875 3259 4057 4241 5596 6068
6128 7962 9593
6th Prize Rs.50/-
0080 1278 2757 3449 5425 7684 9153
0141 1399 2782 3452 5471 7701 9311
0175 1440 2860 4150 5583 7972 9313
0201 1553 2881 4190 5681 8070 9485
0296 1715 2904 4243 5693 8147 9493
0450 1830 2982 4451 5778 8310 9554
0547 1895 3021 4478 5797 8400 9702
0558 2054 3027 4587 5825 8493 9713
0596 2183 3135 4603 5917 8567 9959
0671 2197 3324 4615 6195 8723 9975
0822 2212 3343 4895 6213 8730
0931 2413 3402 4917 6682 8801
0978 2456 3404 5120 6698 8843
1006 2599 3405 5283 6731 8952
1224 2622 3411 5343 7610 9087

బ్లాక్‌లిస్ట్‌లోకి

ఆదేశించారు. ఇక ఇన్‌బుక్‌లను జియోట్యాగింగ్ చేసి పనులను పర వ్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నగరానికి సంబంధించి దీర్ఘకాలికంగా, మీడియం, తక్కువ సమంలో చేయాల్సి న పనులకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేయాలని కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి చీఫ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. ఎక్కువగా సమస్యలు ఎదురయే ్య ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారుల నిర్వహణ, ఫుట్‌పాత్‌లు, ట్రేబుల్ డ్రైన్‌లు, వైట్ టాపింగ్ రహదారులు, పూడికతీత తదితర వాటిపై ఎప్పటికప్పుడు పనులు వివరాలు ఆన్‌లైన్‌లో ఉంచాలన్నారు. ప్రతి కార్పోరేటర్ వార్డుకు రహదారులు, డ్రైనేజీలకు సంబంధించి ఎఇలు ఇంచార్జ్‌లుగా ఉండాలని సూచించారు. ఐటి విభాగం ప్రతి వివరాలను ఆన్‌లైన్ చేయాలని, తెలిపారు. ప్రతి పనులను జియోట్యాగింగ్ చేయాలని ఆదేశించారు.

హైదరాబాద్‌కు నేపాల్ ప్రధాని

హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త: నేపాల్ ప్రధానమంత్రి షెహర్ బహుదూర్‌దుబ హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. ఈనెల 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు జరిపే పర్యటనల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. హైదరాబాద్‌లోని టి హబ్ తదితర కార్యక్రమాలతోపాటు, పలు సమావేశాల్లో పాల్గొననున్నారు.

వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్ నరసింహన్, సిఎంకెసిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు24: వినాయక చవితి సందర ్భంగా గవర్నర్ నరసింహన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను దేశ వ్యాప్తంగా హిందువులు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని, యువత పెద్ద ఎత్తున పాల్గొంటుందని పేర్కొన్నారు. విఘ్నాలన్నీ తొలిగిపోవాలని భక్తులు కోరుకుంటారన్నారు. వినాయకచవితి సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాలు ఎలాంటి విఘ్నాలు లేకుండా కొనసాగాలని, అన్ని పథకాల ప్రయోజనాలు ప్రజలకు అందాలని సిఎం ఆకాంక్షించారు.

నీళ్లిస్తేనే మళ్లీ పోటీ

రులు చెప్పారు. 50 వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లలో 15 పూర్తయ్యాయని, 27 పూర్తికావచ్చాయని, మిగతా 8 పురోగతిలో వున్నాయన్నారు. 49,238 కి.మీ. పైపులైనుకు గాను 43,427 (88శాతం) పైపులైన్లు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. 421 సంపుల్లో 247 పూర్తయ్యాయని, 143 జిఎల్‌బిఆర్‌లలో 73 పూర్తయ్యాయని, 562 ఒహెచ్‌బిఆర్‌లలో 192 పూర్తయా ్యయని, 248 పంపు హౌజ్‌లలో 51 పూర్తయ్యాయని, మిగతావి కొద్ది రోజుల్లోనే పూర్తవుతాయని అధికారులు చెప్పారు. విద్యుత్ శాఖ అధ్వ ర్యంలో నిర్మించాల్సి న సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్లు, ట్రాన్ ్సఫార్మర్ల పనులు అన్నీ నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జరుగుతున్నాయని అధికారులు వివరించారు. గ్రామాల్లో అంతర్గత పనులు మినహా మిగతావన్నీ డిసెంబర్‌లోగా పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్ చివరి నాటికి పనులు పూర్తి చేసి అన్ని గ్రామాలకు శుద్ధి చేసిన నదీ జలాలను జనవరి 1 నాడు నూతన సంవత్సర కానుకగా ప్రజలకు అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆ తర్వాత ఆరు నెలల్లో గ్రామాల్లో ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ల ఏర్పాటు, నల్లాలు బిగించడం లాంటి పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. వచ్చే నెల నుండే ఇంటేక్ వెల్స్ నుంచి డబ్ల్యుటిపిల ద్వారా మంచినీటిని పంపింగ్ చేయడం ప్రారంభించాలని చెప్పారు. మొదట్లో బాలారిష్టాలు తప్పవని, ఎప్పటికప్పుడు ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను వెంట వెంటనే పరిష్కరిం చాలని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రతీప శక్తులు ఆటంకాలు కలిగిస్తున్నా మొండి పట్టుదలతో ముందుకు పోతున్నాం

'తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలు మూడు, ఒకటి నిరంతర విద్యుత్ సరఫరా, రెండవదవి రైతులకు సాగునీరు అందివ్వడం, మూడవది ప్రజలకు సురక్షిత మంచినీరు సరఫరా చేయడం, విద్యుత్ సమ స్యను విజయవంతంగా అధిగమింగలిగాము, నిరంతరం విద్యుత్ సరఫరా జరుగుతోంది. 45శాతం వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటల విద్యుత్ అందిస్తున్నాం,త్వరలోనే 100 శాతం పంపుసెట్లకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తాం, విద్యుత్ రంగంలో అద్భుత విజయం సాధించాం. సాగునీరు అందించడం కోసం ప్రాజెక్టుల నిర్మాణం జరుపుతున్నాం. బడ్జెట్‌లో రూ.25వేల కోట్లు కేటాయించడంతో పాటు ఇతర ఆర్థిక సంస్థల ద్వారా కూడా నిధులు సమకూరుస్తున్నాం, మొత్తం ఏడాదికి రూ. 58వేల కోట్ల వరకు నీటిపారుదల శాఖ ప్రాజెక్టుల కోసం ఖర్చు పెడుతున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే ఏడాది నుండే గోదావరి జలాలు అందుబాటులోకి వస్తాయి. ప్రాజెక్టుల నిర్మాణం పనులు అనూహ్యంగా జరుగుతున్నాయి. ప్రగతి నిరోధక శకు ్తలు, ప్రతీప శక్తులు ఆటంకాలు కలిగిస్తున్నా ప్రభుత్వం మొండి పట్టుదలతో ముందుకు పోతున్నది. ప్రాజెక్టులను శరవేగంగా నిర్మిస్తున్నాం. ఇక మూడవది ముఖ్యమైనది అయిన మిషన్ భగీరథ పనులు నిర్ణయించుకున్న ప్రకారం జరుగుతు న్నయి. అధికారులు, ఇంజనీర్లు, వర్కింగ్ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. దేశంలో ఇంత పెద్ద పని మరెక్కడా జరుగదు,ఇది అతి గొప్ప ఇంజనీరింగ్ ఫీట్, ఇప్పటికే 11 రాష్ట్రాలు వచ్చి చూసి పోయాయి. కేంద్ర ప్రభుత్వం ప్రశంసిం చింది. నీతి అయోగ్ కొనియాడింది. ఇతర దేశాల ప్రతినిధులు వచ్చి చూస్తున్నారు. ఆర్థిక సంస్థలు మిషన్ భగీరథను చూసి అబ్బుర పడుతున్నారు. ప్రజలకు ఉపయోగపడే ఇంత గొప్ప కార్యక్రమంలో పాలుపంచుకోవడం మనందరికీ గౌరవం. ఇంతటి గొప్ప పనిని మరింత బాధ్యతగా పూర్తి చేయాలి. ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించుకోవాలి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు అవసరమైన సహకారం అందిస్తుంది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్వయంగా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి' అని సిఎం కెసిఆర్ అన్నారు.

పనులు చేసే వర్కింగ్ ఏజెన్సీలు సమన్వయంతో వ్యవహరించాలి

'పనులు చేసే వర్కింగ్ ఏజెన్సీలు సమన్వయంతో వ్యవహరించాలి. ఏజెన్సీలు సమాఖ్యగా ఏర్పడి పరస్పరం సహకరించుకోవాలి. ఎక్కడైనా పనిలో జాప్యం జరిగినా,ఏజెన్సీకి వేరే ఇబ్బంది వచ్చినా ఇతర ఏజెన్సీలు జోక ్యం చేసుకుని సహకరించు కోవాలి. మిషన్ భగీరథ పథకం కేవలం ప్రభుత్వానికే కాదు, వర్కింగ్ ఏజెన్సీలకు కూడా ప్రతిష్ఠాత్మకం,. ఇంత గొప్ప పని చేయడం మీకు కూడా గౌరవ ప్రదం, మంచి అనుభవం, ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు ఏ మాత్రం పెండింగ్ లేకుండా బిల్లులు చెల్లిస్తున్నది. సకాలంలో పనులు పూర్తి చేసిన వారికి 1.5శాతం ఇన్సెంటీవ్ కూడా అందిస్తున్నది. ఈ అవకాశాన్ని వర్కింగ్ ఏజెన్సీలు సద్వినియోగం చేసుకోవాలి. ప్రతీ ఏజెన్సీ సకాలంలో పనులు పూర్తి చేసి ఇన్సెంటీవ్ అందుకోవాలని నేను కోరుతున్నాను. ఎక ్కడ ఏ సమస్య తలెత్తినా స్థానికంగా వుండే మంత్రులు, ఎమ్మెల్యేలు సహకరించ డానికి సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం నుంచి ఇంత సహకారం అందుతున్నా పనుల్లో జాప్యం జరిగితే మాత్రం సహించం, పనులు ఆలస్య ంగా చేస్తున ్న వర్కింగ్ ఏజెన్సీల నుంచి పనులను తప్పించడానికి కూడా ప్రభుత్వం వెనుకాడదు' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.'ఇంటేక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణం పూర్తయ్యేనాటికి వాటికి కావాల్సి న కరెంట్ కూడా అందుబాటులోకి రావాలి. దానికి అనుగుణంగా సబ్ స్టే ్షన్ల నిర్మాణం జరగాలి. విద్యుత్ కేటాయింపు జరగాలి. నిరంతర విద్యుత్ సరఫరా అందాలి, మిషన్ భగీరథ పనులను పర్యవేక్షించేందుకు ట్రాన్స్‌కో. ఎస్‌పిడిసిఎల్, ఎన్‌పిడిసిఎల్‌కు చెందిన ముగ్గురు అధికారులను ప్రత్యేకంగా నియమించాలి' అని ముఖ్యమంత్రి సూచించారు.

'జలాశయాల నీటిని వాడుకొనే విషయంలో మంచినీటికే అత్యధిక ప్రాధాన్యం ఇస్తాం. అందుకోసమే ప్రాజెక్టులలో 10శాతం నీటిని మంచినీటి కోసం కేటాయిస్తూ చట ్టం తెచ్చాం. తెలంగాణలోని అన్ని బ్యారేజీలు, రిజర్వాయర్లలో 10శాతం నీటిని మిషన్ భగీరథకు కేటాయిస్తాం. దీనికోసం రిజర్వాయర్లలో ఎండిడిఎల్(మినిమమ్ డ్రా డౌన్ లెవల్స్) ఉండేలా చూసుకోవాలి. దీని కోసం నీటిపారుదల శాఖతో కలిసి అంచనాలు రూపొందించాలి. ఏ రిజర్వాయర్లలో ఎంత మేర ఎండిడిఎల్ ఉంచాలో నిర్ణయించాలి. దీనికోసం ప్రాజెక్టు ఆపరేషన్ మాన్యువల్ మార్చాలి. రాష్ట్రంలోని 19 ప్రాంతాల్లోని నీటి వనరుల్లో కేవలం దుమ్ముగూడెం వద్ద మాత్రమే 365 రోజులు నీటి లభ్యత ఉంటుంది. మిగతా 18 నీటి వనరులలో ఎప్పుడూ నీరు అందుబాటులో ఉండటం కోసం ఎండిడిఎల్ వుండేలా చూడటం అత్యంత ముఖ్యమైన విషయం' అని ముఖ ్యమంత్రి చెప్పారు.'రాబోయే 30 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మిషన్ భగీరథ పథకాన్ని రూపొందించాం. దీనికి అనుగు ణంగా గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మేర మంచినీరు అందించే ఏర్పాటు జరగాలి. ట్యాంకులు, పైపులైన్ల సామర్థ్యాన్ని మరోసారి మదింపు చేయాలి.అవసరమైతే ట్యాంకుల సంఖ ్య, వాటి నీటి నిలువ సామర్థ్యం పెంచాలి. ఇందుకోసం ప్రతి జిల్లాలో మంత్రుల సమక్షంలో ఎమ్మెల్యేలు, అధికారులు సమావేశమై నిర్ణయం తీసుకోవాలి' అని ముఖ్యమంత్రి సూచించారు.

జిఎస్టీ వల్ల నిర్మాణ వ్యయం పెరుగుతుందని వర్కింగ్ ఏజెన్సీల ఆందోళన సమావేశంలో వర్కింగ్ ఏజెన్సీలు జిఎస్టీ వల్ల తమపై అధిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పరికరాలు, మెటీరియల్ కొనుగోలు సందర్భంగా తాము 18శాతం జిఎస్టీ చెల్లించాల్సి వస్తుందని, దీని వల్ల నిర్మాణ వ్యయం పెరుగుతున్నదని చెప్పారు. ముఖ్యమంత్రి చొరవ తీసుకుని జిఎస్టీని తగ్గించడానికి కేంద్రంపై వత్తిడి తేవాలని కోరారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి ప్రజోపయోగ పనులకు అధిక జిఎస్టీ విధించవద్దని తాము కేంద్రాన్ని గట్టిగాడిమాండ్ చేస్తున్నామనిచెప్పారు. త్వరలోనే హైదరాబాద్‌లో జరిగే జిఎస్టీ సమావేశంలోనూ ఈ అంశాన్ని రాష్ట్రం తరఫున గట్టిగా ప్రస్తావిస్తామని సిఎం హామీ ఇచ్చారు. కేంద్రంకూడా సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రం స్పందిం చకుంటే వర్కింగ్ ఏజెన్సీలకు నష్టం కలగని విధంగా విధానం తీసుకుంటా మని స్పష్టం చేశారు.

సిఎం వద్ద జరిగిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రులు ఈటెల రాజేందర్, పోచారం శ్రీనివాస్ెండ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జగదీష్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, మహేందర్‌రెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మాదే వేందర్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్‌రరావు, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, బాజిరెడ్డి గోవర్దన్, రాజ్యసభ సభ్యుడు కేప్టెన్ లక్ష్మీకాంతరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్, ముఖ్యమంత్రి కార్యదర్శి స్మితా సభర్వాల్,ఇఎన్‌సి సురేందర్‌రెడ్డి, ఎస్‌పిడిసిఎల్ సిఎండి రఘు మారెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ అధికారులు, వర్కింగ్ ఏజెన్సీలు పాల్గొన్నారు. ఇంకా ఈసమావేశంలో సిఇలు కృపాకంరెడ్డి, విజయ ప్రకాశ్, జగన్మోహన్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక హక్కు

వ్యక్తి గత భద్రతకు, హక్కులకు నష్టం జరుగుతోందని దాఖలైన పలు అప్పీళ్లని స్వీకరించిన 5గురు న్యాయమూర్తుల సుప్రీం కోర్టు ధర్మాసనంకు ఆధార్‌తో ప్రజల వ్యక్తిగత సమాచారంపై నిఘా పెట్టడం సాంకేతికగా సాధ్యం కాదని, యూనిక్ ఐడెంటిఫికేషన్ అధారిటీ ఆఫ్ ఇండియా సుప్రీంకు వివరించింది. ఈ అంశంపై సందిగ్ధావస్థ నెలకొన్న నేపథ్యంలో మరింత లోతైన అధ్యయనం జరపాలని నిర్ణయిస్తూ, జూలై 18న 9 మంది సభ్యులతో ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. అసలు పౌరుల వ్యక్తిగత గోప్యత, ప్రాథమిక హక్కులలో భాగమా? కాదా? అనే అంశంపై స్పష్టంత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే తొమ్మిది మంది సభ్యుల ధర్మాసనాన్ని ఏర్పాటు చేసిన సుప్రీం పిటీషన్‌పై పూర్తి స్థాయిలో విచారణ జరిపిన తుది తీర్పును రిజర్వు చేసింది, గురువారం సుప్రీం ధర్మాసనం తన తీర్పు వెలువరిస్తూ, ప్రజల వ్యక్తిగత వివరాల గోప్యత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రజల ప్రాథమిక హక్కులలో భాగమేనని అయితే వీటిపై స్పష్టత వచ్చాకనే తుది తీర్పు వెలువరిస్తామని తేల్చి చెప్పింది. అలాగే 1954, 63లలో ధర్మాసనాలిస్తున్న తీర్పును కొనసాగిస్తూ వచ్చిన కోర్టులు, ఇదే అంశంలో పలు బెంచ్‌లు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేసినా గోప్యత విషయమై స్పష్టత లేని క్రమంలో ఆధార్ నిబంధనలకు వ్యతిరేకంగా దాఖలైన పిటీషన్లపై విచారణ జరిపిన సుప్రీం గతంలో ఇచ్చిన తీర్పులను కొట్టి వేస్తూ, వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కేనని, ప్రజల వివరాలను బైటకు వెలువరించడం సహేతుకం కాదని, ఇది పౌరహక్కులకు భంగం వాటిల్లడమేనని తన తీర్పులో ధర్మాసనం పేర్కొంది. ఈ అంశంపై అంతకు ముందు కేంద్ర ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ కెకె వేణుగోపాల్ తన వాదనలు వినిపించగా, పిటీషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు అరవింద్ దాతర్, గోపాల్ సుబ్రహ్మణ్యం, ఆనంద్ గోవర్, శ్యామ్ దివాన్ తదితరులు తమ వాదనలు వినిపించారు.

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
25-8-2017 శుక్రవారం సంపుటి :23 సంచిక : 205 పేజీలు :12 వెల : 5.00

వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కు



9మంది న్యాయమూర్తుల ధర్మాసనం సంచలన తీర్పు

గతంలో ఇచ్చిన రెండు తీర్పులను కొట్టివేసిన న్యాయస్థానం

ఆధార్ అనుసంధానంపై మరో ప్రత్యేక ధర్మాసనం విచారణ

న్యూఢిల్లీ, ఆగస్టు 24 : వ్యక్తిగత గోప్యత పౌర హక్కులలో భాగమేనని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. ఆధార్‌తో ప్రజల వ్యక్తిగత సమాచారం అంతర్జాలంలో ఉంచడం వల్ల వారి స్వేచ్ఛకు భంగం వాటిల్లుతోందంటూ 2015లో దాఖలైన పిటీషన్‌పై సుప్రీం ధర్మాసనం గురువారం తీర్పు చెప్పింది. చీఫ్ జస్టిస్ ఖేహార్ నేతృత్వంలో జస్టిస్ జాస్తి చలమేశ్వర్, ఎస్ఏ బాబ్డే, డివై చంద్ర చూడ్, ఎస్ అబ్దుల్ నజీర్, ఆర్‌కె అగర్వాల్, రోహిన్‌టన్ ఫాలీ నారిమన్, అభయ్ మనోహర్ సాప్రే, సంజయ్ కిషన్ కౌర్ తొమ్మిది మంది సభ్యుల ధర్మాసనం ఏక గ్రీవంగా ఈ తీర్పుని వెలువరించడం విశేషం. ప్రజల సమాచారం ప్రభుత్వం వద్ద తప్పని సరిగా ఉండాలంటూ ఆధార్‌పేరుతో కేంద్రం దేశ పౌరుల ఫోటోలు, వేలిముద్రలు, కళ్లతో సహా అనేక వ్యక్తిగత సమాచారం సేకరించిందని, పిటీషనర్ పేర్కొన్నారు. ఈ వ్యక్తిగత సమాచారం సేకరించే బాధ్యతలను ప్రయివేటు సంస్థలు నిర్వహించాయని, వ్యక్తిగతసమాచారం బహిర్గతం అయ్యే అవకాశాలున్నాయని, ఇది ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లేలా చేయటమేనని పిటీషర్ చేసిన వాదనలతో ధర్మాసనం ఆగస్టు 2న జరిగిన విచారణల సందర్భంగా ఏకీభవించింది కూడా. అంతకుముందు కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డును తప్పని సరిచేస్తోందని, ఈ చర్యలు ప్రజల ≫2



పండుగ శుభాకాంక్షలు

వినాయకచవితి పర్వదిన సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్



సెలవు
పండుగ సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. శనివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 27వ తేదీ ఆదివారం.



గురువారం న్యూఢిల్లీలో నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా దంపతులను రాష్ట్రపతి భవన్ వద్ద ఆహ్వానిస్తున్న ప్రధాని మోదీ

నీళ్లిస్తేనే మళ్లీ పోటీ

జనవరి 1న కొత్త సంవత్సర కానుకగా అన్ని గ్రామాలకు మంచినీరు

డిసెంబర్ నాటికి మిషన్ భగీరథ పనులన్నీ పూర్తికి భారీ ఏర్పాట్లు

పనులు లేటైతే ఏజెన్సీలపై వేటు సకాలంలో పూర్తి చేస్తే ఇన్సెంటివ్‌లు

మిషన్ భగీరథ పనులపై ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ సమీక్ష



గురువారం ప్రగతిభవన్‌లో మిషన్ భగీరథపై సమీక్ష జరిపిన సిఎం కెసిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు24: అన్ని ఆవాస ప్రాంతాలకు సురక్షిత మంచి నీరు అందివ్వకుంటే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోమని సవాల్ తీసుకుని మిషన్ భగీరథ పనులు చేస్తున్నామని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్ మరోసారి గుర్తు చేశారు. దేశంలో ఎవరూ తీసుకొని సవాల్ స్వీకరించామని, దానికి తగినట్లు పని చేయాలని, సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు సురక్షిత మంచి నీరు ఇవ్వడం మన రాష్ట్ర గౌరవానికి సంబంధించిన అంశమని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్‌నాటికే గ్రామాలకు మంచినీరు అందాలని, ఈ లోపు గానే ఇన్‌టెక్ వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణం పూర్తయి నీటినిఅందించాలని చెప్పారు. సెప్టెంబర్ నుంచే పంపులు ప్రారంభించాలని, డిసెంబర్ నాటికి వందకు వంద శాతం పూర్తి కావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మిషన్ భగీరథ జీవన్మరణ సమస్యఅని, కాబట్టి అధికారులు, ప్రజాప్రతినిధులు, వర్కింగ్ ఏజెన్సీలు రేయింబవళ్లు పనిచేసి లక్ష్యాన్ని చేరుకోవాలని సిఎంకోరారు. ఎక్కడ చిన్నజాప్యం జరిగినా ప్రభుత్వం దృష్టికి తేవాలని, ఏ సమస్య వచ్చినా జోక్యం చేసుకుని పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంద న్నారు. మిషన్ భగీరథపై ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రూ.43వేల కోట్ల వ్యయంతో, దేశంలో మరెక్కడా లేని విధంగా యావత్ రాష్ట్రం కోసం ఇంత పెద్ద పథకం తెస్తున్నారని సిఎం చెప్పారు. అది పెద్ద సవాల్ తీసుకున్నాం, కనుక ఇకపై తానే స్వయంగా కార్యక్షేత్రాలను సందర్శిస్తానన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ పరిధిలో పనులను నిరంతరంసమీక్షించాలని, పర్యటనలు జరపాలని ఆదేశించారు.

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సెగ్మెంట్ల పరిధిలో జరుగుతున్న ఇంటేక్‌వెల్స్,వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, విద్యుత్ సరఫరా, వర్కింగ్ ఏజెన్సీల పనితీరు, పైపులైన్ల నిర్మాణం, రిజర్వాయర్లలో నీటివిలువ, అంతర్గత పనులు తదితర అంశాలపై కూలంకశంగా చర్చించారు. 19 ఇంటెక్ వెల్స్‌లో 16 పూర్తయ్యాయని, మిగతావి త్వరలోనే పూర్తవుతాయని అధికా ≫2

ధ్రువీకరణ సేవలన్నీ

ఇక ఆన్‌లైన్

విత్తన అథారిటీ పాలక మండలి సమావేశం



హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త: విత్తన నాణ్యత సమస్యలను అధికమించేందుకు ధ్రువీకరణ సేవలన్నింటినీ ఆన్‌లైన్‌లో అందించాలని తెలంగాణ రాష్ట్ర విత్తన మరియు సేంద్రీయ ధ్రువీకరణ అథారిటీ 6వ సాధారణ పాలక మండలి సమావేశం తీర్మానించింది. అంతేకాకుండా ఈ ఆన్‌లైన్ సేవల కారణంగా రైతులకు నకిలీ, కల్తీ విత్తన బెడదలేని నాణ్యమైన విత్తన ఉత్పత్తి, సరఫరా జరుగుతుందని తెలిపింది. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర విత్తన మరియు సేంద్రీయ ధృవీకరణ అథారిటీ కార్యాలయంలో గురువారం వ్యవసాయ శాఖ కార్యదర్శి సి పార్థసారథి అధ్యక్షతన పాలకమండలి సమావేశం జరిగింది. పాలకమండలి మొదటగా సంస్థ పనితీరును విశ్లేషిస్తూ నాణ్యమైన విత్తన ధృవీకరణలో డైరక్టర్ కేశవులు చూపుతున్న చొరవ, చేస్తున్న కృషిని ప్రశంసించింది. ఈ మధ్యకాలంలో ఎదురైన విత్తన నాణ్యత సమస్యలన్నింటినీ అధిగమించడానికి ఆన్‌లైన్ సేవలు ముఖ్యమని భావించింది. భారత దేశానికి తలమానికంగా తెలంగాణ రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ నిలుస్తోందని, రైతులకు, విత్తనోత్పత్తి దారులకు అత్యంత అనుకూలంగా ఉన్నదనే గుర్తింపు సాధిస్తోంది. రాష్ట్రంలో మాదిరిగా దేశమంతటా విత్తన ధ్రువీకరణ సేవలను ఆన్‌లైన్‌లో అందించాలని నిర్ణయించింది. దేశంలోనే మొదటిసారి తెలం ≫2



మోడీ కేబినెట్ రేపు విస్తరణ!

అమిత్‌షా, జెడియు, అన్నాడిఎంకెలకు చోటు

న్యూఢిల్లీ, ఆగస్టు 24 : ఎట్టకేలకు కేంద్ర మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. శనివారం మంత్రివర్గ విస్తరణ చేసేలా ప్రధాని మోడీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షాతో పాటు ఎన్‌డిఏలోని పలు పార్టీల నేతలతో చర్చలు జరుపుతున్నారు. ఎన్‌డిఏలో ఇప్పటికే ఉన్న పార్టీలతో పటు కొత్తగా చేరిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలోని జెడియుతో పాటు, తమిళనాడు నుంచి అన్నాడిఎంకెలోని ఇద్దరికి మంత్రి పదవులు దక్కే అవకాశాలున్నట్లు కనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా మంత్రి వర్గాన్ని విస్తరించాలని మోడీ భావిస్తున్నారు. ఈ క్రమంలో పదవీ నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటున్న ఏడుగురు మంత్రులపై వేటు పడే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మంత్రి వర్గంలోని కలక నేతగా ఉన్న వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావటం, అలాగే ఇటీవల కేంద్ర మంత్రి అనిల్‌దవే ఆకస్మికంగా కన్నుమూయటం, రక్షణ మంత్రి పారికర్ గోవా సిఎంగా వెళ్లిపోవటం, రైల్వే మంత్రి సురేష్ ప్రభు రాజీనామా వ్యవహారాన్ని సైతం ఓ కొలిక్కి తేవాలని భావిస్తున్న ప్రధాని, ఈ మేరకు చర్యలు తీసుకుని పార్టీ కోసం కొందరు మంత్రులనుపంపాలని యోచిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకునే అవకాశాలున్నాయి. అలాగే ప్రస్తుతం కేంద్ర రైల్వే మంత్రి సురేష్‌ప్రభు శాఖ మార్పు ఖాయంగా కనిపిస్తోంది. అలాగే పలువురు మంత్రుల శాఖలను పూర్తిగా మార్చే ఆస్కారం ఉన్నట్లు ఢిల్లీ వర్గాలు చెప్తున్నాయి. ఏది ఏమైనా శనివానం నాడు మంత్రి వర్గాన్ని పునర్ వ్యవస్తీకరించాలని ప్రధాని పట్టుదలతో ఉన్నట్లు కనిపిస్తోంది.

కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే

బ్లాక్‌లిస్ట్‌లోకి



రహదారులు ఎక్కువకాలం మన్నేలా చర్యలు తీసుకోండి

ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించండి: పురపాలక మంత్రి కెటిఆర్

హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగరంలో రహదారులకు సంబంధించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని, ఎక్కువ కాలం ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని పురపాలక శాఖ మంత్రి కె.తారక రామారవు అధికారులను ఆదేశించారు. గురువారం ఖైరతాబాద్‌లోని ఆస్కిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రధానంగా నగరంలో మెరుగైన రహదారుల కోసం ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని, ఎక్కువ కాలం మన్నిక ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా పనులను నిర్ణీత కాలంలో పూర్తిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, నిర్ణీత కాలంలో పూర్తిచేసే కాంట్రాక్టర్లకు ఇన్‌సెంటీవ్‌లు ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో ఉంచాలని సూచించాలని, వారికి జరిమానాలు విధించాలని ఆదేశించారు. భవిష్యత్తులో కాంట్రాక్టర్లు టెండర్లలో పాల్గొనకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులకు సంబంధించి రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేయాలని ≫2



రైతుల ఆదాయం

రెట్టింపు చేస్తాం

అదే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం రూ.72 కోట్ల ప్రీమియం చెల్లిస్తే.. 200 కోట్లను బీమా కంపెనీలు రైతులకు ఇస్తాయి

ఒబిసిలకు వర్గీకరణ కమిషన్ చాలా గొప్ప నిర్ణయం

కేంద్ర కార్మిక మంత్రి బండారు దత్తాత్రేయ

హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త: రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పనా శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ అధికారులు, బీమా కంపెనీ ప్రతినిధులతో గురువారం హైదరాబాద్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ కేంద్ర, ప్రభుత్వం 2016లో ప్రవేశపెట్టిన ఫసల్‌బీమా యోజన ద్వారా అనేకమంది రైతులు లబ్దిపొందుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల మంది రైతులు ఉండగా 8 లక్షల మందికి మాత్రమే ఫసల్‌బీమా యోజనను వర్తింపచేయడం విచారకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 72కోట్ల ప్రిమియంను చెల్లిస్తే.. బీమా కంపెనీలు రైతులకు చెల్లించాల్సిన 200 కోట్లను చెల్లిస్తాయని దత్తాత్రేయ స్పష్టం చేశారు. రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగేటట్లు భూస్వస్థత కార్డులను, ఇనామ్ పథకాన్ని ప్రవేశపెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సాంకేతిక విజ్ఞానం ద్వారా వ్యవసాయంలో మార్పులు తీసుకరావాలని దత్తాత్రేయ కోరారు.

రైతులకు పెట్టుబడులకు తగ్గట్లుగా దిగుబడులు రావాలని దత్తాత్రేయ ఆకాంక్షించారు. రాజకీయాలకు అతీతంగా రైతు సంఘాలను భాగస్వాములను చేసి ఫసల్ బీమా యోజనపై అవగాహన సదస్సులను నిర్వహించాలని ఆయన కోరారు. యూనిఫైడ్ ప్యాకేజీ స్కీమ్ కింద దేశవ్యాప్తంగా 50 జిల్లాలల్లోనూ తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్‌లో మంచి ఫలితాలు వచ్చాయని వివరించారు. ఈస్ఫూర్తితో 2017-18లో ఆదిలాబాద్, సిద్దిపేట, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, యాదాద్రి, జనగాం, సూర్యాపేట, మహబూబ్‌నగర్, జిల్లాలను దీనికింద ఎంపిక చేశారని దత్తాత్రేయ పేర్కొన్నారు. రైతుల బీమా సంబంధిత సమస్యలపై కేంద్ర ఆర్థిక, వ్యవసాయ మంత్రలను హైదరాబాద్‌కు ఆహ్వానించి ఒక సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

*దేనినైనా ఆశించబోయే ముందు
అందుకు కావలసిన
అర్హతను సంపాదించుకో.*
-బర్ట్రాండ్ రస్సెల్

వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కే

ఏ సంస్కరణలు ప్రవేశపెట్టినా.. మరే పథకాలు చేపట్టినా అవి ప్రజలకు ప్రయోజనకరంగా ఉండాలి. గతంలో మన పాలకులు ఆ కోణంలో ఆలోచించి, అధ్యయనం చేసి సంస్కరణల అమలుకు ప్రయత్నం చేసేవారు. ఆచరణలో ఎదురైన సాధకబాధకాలను అర్థం చేసుకుని మార్పులు, చేర్పులు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. అదే సమయంలో ఆ ప్రతిపాదనలు, సంస్కరణలవల్ల పౌరుల హక్కులకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. భారతదేశంలో ప్రజల జీవన విధానంలో కీలకపాత్ర వహిస్తున్న 'ఆధార్‌కార్డు' విషయంలో సుప్రీంకోర్టు సంచలనాత్మక తీర్పు చెప్పింది. ఐదారు దశాబ్దాలుగా వ్యక్తిగతగోప్యత ప్రాథమిక హక్కా, కాదా? అనే విషయంలో జరుగుతున్న చర్చలకు, వివాదాలకు సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం గురువారం నాడు ఫుల్‌స్టాప్ పెట్టింది. వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కేనని ప్రధాన న్యాయమూర్తితోసహా తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన విస్తృత ధర్మాసనం గురువారం ఏకగ్రీవంగా తీర్పువెలువరించింది.తొమ్మిది మంది న్యాయమూర్తుల్లో ఈవిషయంలో ఏఒక్కరూ విబేధించకపోవడం గమనార్హం. ఆధార్‌వల్ల పాలనాపరంగా ఎన్నో ప్రయోజనాలున్నమాట వాస్తవమే.కానీ దీనివల్ల ఇబ్బందులు, నష్టాలు కూడా లేకపోలేదు. ఆధార్‌కార్డు లేకపోతే దేశంలో సాధారణ జీవనం సాగించలేని పరిస్థితులు కల్పించారు.రేషన్‌కార్డు మొదలుకుని డ్రైవింగ్ లైసెన్సు, వాహనాల రిజిస్ట్రేషన్లు, బ్యాంకురుణాల మంజూరు, చివరకు సెల్‌ఫోన్,సిమ్‌కార్డులజారీకి, బస్సు,రైలు, విమానాల ప్రయాణాలతోసహా ఒకటేమిటి ప్రతి పనికి ఆధార్ తప్పనిసరి చేశారు. సర్వం ఆధార్‌మయమైపోయింది.

ఆధార్‌కార్డుకోసం దేశంలో కోట్లాది మంది ఇంకా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. దీనిని ఆసరాగా తీసుకుని కొందరు దళారులు, మరికొందరు వ్యాపారులు వ్యక్తిగత వివరాలను తీసుకుని ప్రధానంగా బ్యాంకుల నుండి సమాచారం సేకరించి ఫ్లాట్ కావాలా, ఇల్లు కావాలా, భవనాలు కొంటారా? అంటూ ఫోన్లుచేసే వారి సంఖ్య కూడా పెరిగిపోయింది. బ్యాంకు అకౌంట్లలో ఎంత నిల్వ ఉందో కూడా వారికి తెలిసిపోతున్నది. ఇక వ్యక్తుల లావాదేవీలకు సంబంధించిన రికార్డులు, ఆస్తుల వివరాలు బ్యాంకు నిల్వలు, తదితర సమాచారం కూడా బయటి వ్యక్తులకు చేరిపోతోంది.ఇలా వ్యక్తిగత వివరాలను సేకరించి వ్యాపార ప్రయోజనాలకు ఇతర మోసాలకు ఉపయోగించుకుంటున్నారని అన్నిటికీ ఆధార్ తప్పనిసరి చేయడం ప్రాథమిక హక్కుకు ఉల్లంఘనేనని సుప్రీంకోర్టులో అనేక మంది పిటీషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేసిన ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ముందుగా వ్యక్తిగతగోప్యత ప్రాథమిక హక్కా, కాదా? అనే విషయంపై చర్చ జరగాలని తేల్చింది.వాస్తవంగా 1954 నుండి వివిధ కోర్టుల్లో వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కా, కాదా? అనే విషయంలో వివాదాలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో పరస్పర విరుద్ధ అభిప్రాయాలు వచ్చాయి. 1954లో ఎంపి శర్మ కేసులో భాగంగా వ్యక్తిగత గోప్యతపై సుప్రీంలో వాదోపవాదాలు జరిగాయి.దాల్మియా ఎయిర్‌వేస్ వ్యవహారంలో అవకతవకలు జరిగాయని అప్పట్లో కేసు నమోదైంది. అందులో భాగంగా దాడులు, తనిఖీలు, సోదాలు జరిగాయి. ఈ సోదాలు రాజ్యాంగ విరుద్ధంగా జరిగినట్లు ప్రాథమిక హక్కుకు భంగం కలిగినట్లు కేసు దాఖలైంది. అయితే అది తాత్కాలికంగా హక్కుతో జోక్యం కల్పించుకోవడమేనని చట్టబద్ధంగా నిర్దేశించిన ప్రక్రియ ప్రకారం జరిగినందువల్ల తప్పులేదని అప్పట్లో కోర్టు అభిప్రాయపడింది. వ్యక్తిగత వివరాల గోప్యత ప్రాథమిక హక్కు కాదని, రాజ్యాంగంలో దీని ప్రస్తావన లేదని ఆనాడు ఎనిమిది మందితో కూడిన ధర్మాసనం తీర్పు చెప్పింది. మళ్లీ 1963లో మరొకసారి ఈ అంశం చర్చకు వచ్చింది. దోపిడీ కేసుల్లో తగిన ఆధారం, సాక్ష్యాలు లేని ఉత్తరప్రదేశ్‌కు చెందిన తారక్‌సింగ్ అనే నిందితుడిని విడుదల చేశారు. ఆయనపై యుపి పోలీసులు నిఘా పెట్టారు. దీంతో ఆయన తన ప్రాథమిక హక్కుకు ఉల్లంఘన కల్పిస్తున్నారని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ కేసునుకూడా సుప్రీంకోర్టుతిరస్కరించింది.అంతకు ముందు ఆతర్వాతకూడా వివిధబెంచీలముందుకువచ్చిన కేసుల్లో పరస్పరవిరుద్ధమైన అభిప్రాయాలు పెల్లుబుకాయి. ఐనా ఇప్పటివరకూ 1954,63లలో సుప్రీంకోర్టుధర్మాసనం ఇచ్చిన తీర్పునే కొనసాగిస్తున్నారు. ఎన్నో కోర్టుల్లో ఈ తీర్పులకు అనుగుణంగానే జడ్జిమెంట్లు ఇస్తున్నారు. అవే అమలవుతున్నాయి.ఇప్పుడు విస్తృతమైన రాజ్యాంగం ముందుగా వ్యక్తిగతగోప్యత ప్రాథమిక హక్కా? అనే విషయంలో తేల్చాల్సిన అవసరం ఉందని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. ఆ ప్రతిపాదనమేరకే ప్రధాన న్యాయమూర్తితోసహా తొమ్మిది మందితోకూడిన విస్తృత ధర్మాసనం వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కేనని సుస్పష్టంగా ఏకగ్రీవంగాతీర్పుచెప్పింది. ఆనాడువ్యక్తిగతగోప్యత ప్రాథమికహక్కంటూ రాజ్యాంగంలో ఎక్కడాలేదని చెప్పిన తీర్పులనుకూడా విస్తృత ధర్మాసనం తోసిపుచ్చింది. ఆధార్ విషయంలో ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ చేస్తుందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పును పలురాజకీయపక్షాలతోపాటు న్యాయనిపుణులు స్వాగతించారు. ఏదిఏమైనా సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో ఆధార్ విషయంలో పాలకులు పునః సమీక్షించుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

"పటిష్టమైన బ్యాంకుల ఏర్పాటు నిర్ణయానికి వ్యాపారపరమైన అంశాలే పూర్తి ప్రాతిపదిక."



■ కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ

"ఇన్ఫోసిస్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనిశ్చిత పరిస్థితుల్లో నందన్ నిలేకనిని ఛైర్మన్‌గా నియమించడం మంచిది."



■ ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌ఓ వి. బాలకృష్ణన్

ప్రజావాక్కు

సామాజిక సంబంధాలను మెరుగుపరచాలి

సామాజిక సంబంధాలను మెరుగుపరచడం కోసం కార్తీక మాస సమారాధనల వంటి కార్యక్రమాలు, సామూహిక భోజనాలు వంటివి కొన్ని వర్గాల ప్రజలు నిర్వహిస్తారు. సోదర అనుబంధాన్ని ఆత్మీయంగా వ్యక్తపరచడానికి రక్షాబంధన్ లాంటి వేడుకలు జరుపుకుంటాం. ఇవన్నీ మన హిందూ సంస్కృతిలో భాగంగా అంతర్లీనమై ఉన్నాయి. అయితే వ్యక్తుల మధ్య సామాజిక సంబంధాలు, ఆత్మీయతలు తగిన రీతిలో మెరుగుపడటం లేదు. పాజిటివ్ దృక్పథం లోపిస్తోంది. కళాశాలల్లో అబ్బాయిలను అమ్మాయిలను ఆటపట్టించే ర్యాగింగ్ లాంటి విష ధోరణులు విద్యార్థుల్లో నాటుకొంటున్నాయి. దీనికి భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు దూరంగా తల్లిదండ్రులు నేటి తరాన్ని పెంచుతుండటం ఓ కారణం. తల్లిదండ్రులు ఆదర్శాలు వల్లిస్తున్నారు కానీ ఆచరణలో అడుగులు వేయడం లేదు. ఇప్పటికైనా పిల్లల పెంపకంలో తమబాధ్యతలను గుర్తెరిగి మంచి మార్గం చూపాలి.

● జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

అమలుకాని సంక్షేమ పథకాలు

నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతో బాలల సంక్షేమం కోసంప్రభుత్వాలు ఎన్ని సంక్షేమపథకాలు అమలు చేస్తున్నా ఆచరణలో ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రధాన పాత్ర పోషించాల్సిన కార్మిక, విద్యుత్‌శాఖ, ఐసిడియస్, స్వచ్ఛంద సంస్థల మధ్య సమన్వయ లోపం బాలలకు శాపంగా మారింది. బాలకార్మికులను నియంత్రించేందుకు పలు శాఖల అధికారులతో తెలుగు రాష్ట్రాలలోనియమించిన టాస్క్‌ఫోర్స్ కమిటీ కాలగర్భంలో కలిసిపోయింది. ప్రభుత్వాలు కేటాయించిన నిధులు సైతం పక్కదారి పడుతున్నాయి.నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టు శాశ్వతంగా మూతపడిపోయింది.బాలకార్మికులకు అందాల్సినరాయితీలు, మండలానికి ఒక రెసిడెన్షియల్ స్కూలు, ప్రత్యేక వైద్యసదుపాయం, వంటి పథకాలు ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదు.

● సి.ప్రతాప్, శ్రీకాకుళం

రహదారులపై మతపరమైన ఉత్సవాలు వద్దు

రోజులు మారాయి.రాజ్యాలు మారాయి. జనాభా పెరిగింది. మోసాలు పెరిగాయి. పాపాలు పోవాలంటే భక్తి, దేవుడు అవసరమయ్యాయి. రానురాను రాజకీయం మతం చొరబడి స్వార్థ పూరితంగా విగ్రహారాధన తయారైంది. ఎక్కడపడితే అక్కడ మండపాలు ఏర్పాటు చేసి విగ్రహాలను ప్రతిష్టించి వారం, పది రోజుల పాటు పూజలు నిర్వహిస్తూ ఉత్సవాలు జరుపుకోవడం మంచిదే. కానీ దీని వల్ల ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులు ఎవరూ అర్థం చేసుకోవడం లేదు. రోడ్లపై ఉత్సవాలు జరపడం వల్ల రహదారులు స్తంభించడం, ఊరేగింపుల ద్వారా వాతావరణం కాలుష్యం అవుతుంది. ఎందుకంటేఊరేగింపులో రంగులను ఎక్కువగా ఉపయోగిస్తారు. అన్నదానం చేయడం వల్ల ఎక్కడపడితే అక్కడ విస్తరాకులు పడి రోడ్లపై అంతా ఆహార పదార్థాలే ఉంటాయి. దీనివల్ల పర్యావరణం కాలుష్యమైపోతోంది. దీనిని నివారించాలి

● మోతుకూరి అరుణకుమార్, విజయవాడ

కల్తీలపై కొరడా ఝుళిపించాలి

కొందరు స్వార్థపూరిత దుర్మార్గుల వల్ల కల్తీ సరుకులు విచ్చలవిడిగా రాజ్యమేలుతున్నాయి. ఆహార పదార్థాలు విషమయమైపోతున్నాయి. పాలిచ్చే పశువులకూ ఇంజక్షన్లు ఇస్తున్నారు. కోళ్లకీ ఇంజక్షన్లు ఇస్తున్నారు.ఆపాలను తాగేవారికీ, చికెన్ తినే వారికి ప్రమాదకరమైన వ్యాధులు వస్తున్నాయి. ఆరోగ్యాన్నిచ్చే పళ్లను కార్బైడ్‌తో విషపూరితం చేస్తున్నారు. కూరగాయలు రసాయనమయం. దినుసులలో కల్తీ, ఫాస్ట్‌ఫుడ్స్, హోటళ్లల్లో తయారు చేసే ఆహార పదార్థాల నూనెలు ఎంత భయంకరమైనవో తెలిసిందే. ఇలా చెప్పుకుంటూపోతే సమస్తం కల్తీ విషమయమే. స్వదేశంలోనే ఉగ్రవాదులను మించిన స్వార్థపూరితశత్రువుల మధ్య ఉంటున్నాంమనం. అధికారులు నిరంతరం మోసగాళ్లపై కొరడా ఝుళిపించాలి. కల్తీలను అరికట్టాలి. ప్రజారోగ్యాన్ని కాపాడాలి.

● సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

చట్టాలకు పదునుపెట్టాలి

మన ప్రభుత్వాలు ఇన్ని సదుపాయాలు, సౌలభ్యాలు కలుగచేస్తుంటే మన చట్టాలేమిటి వాటిని సద్వినియోగపరచుకోవడం లేదు. ఒకవేళ వాటికి ఈ సౌలభ్యాలు అందుబాటులో ఉన్నట్లుగా తెలియని యెడల వాటికి ఎరుకపరచడం మనందరి కర్తవ్యం కాదా! చట్టాలు సక్రమంగా, పటిష్టంగా కటువుగా నిష్పక్షపాతంగా పనిచేయనప్పుడు ఇలాంటి ప్రశ్నలే అందరిలో ఉత్పన్నమవుతాయేమో! సుమారు మూడు నెలలు కావొస్తుంది. నిర్భయ కేసులో నలుగురు నేరస్తులకు అత్యున్నత న్యాయస్థానం ఉరిశిక్ష విధించి తీర్పునిచ్చింది. అయితే చట్టం మాత్రం దానిని అమలుపరచకుండా రోగగ్రస్తమై మూలుగుతోంది.మన చట్టాలు మత్తులోఉన్నాయి. ఈదుస్థితి మారాలి. చట్టాలు మేల్కొని శిక్షలు తక్షణం అమలు జరగాలి.

● బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

అటవీ సంరక్షణ అవసరం

అటవీ సంరక్షణ విధానం బోర్డులు రాసుకోవడానికి, సమావేశాలు నిర్వహించడానికి మాత్రమే పరిమితమవుతుండటంతో అడవుల్లోని పచ్చనిచెట్లు కలపదొంగల బారినపడుతున్నాయి. టేకు వంటి విలువైన చెట్లను కొట్టివేసి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు.అడవులు హరించుకుపోతుండడంతో పర్యావరణసమస్యలు తలె త్తుతున్నాయి.ఇప్పటికైనా అధికారులు అప్రమత్తం కావాలి.

● కె.శివసాయి, నల్గొండ

పెరుగుతున్న మోసాలు

కొన్ని పెట్రోల్ బంకుల్లో మోసాలకు అడ్డూ ఆపూ లేకుండా పోతోంది.అసలే పెరుగుతున్న ఇంధనం ధరలతో సతమతమవుతున్న వాహనదారులకు ప్రస్తుత పరిస్థితి గోరు చుట్టుపై రోకలి పోటులా మారింది. పెట్రోల్, డీజిల్ నింపించుకునే వినియోగదారులు తమకు తెలియకుండానే మోసపోతున్నారు. అక్రమాలను అరికడతామన్న కేంద్ర ప్రభుత్వ హామీలు, కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలు ఇప్పటికైనా మేలుకొని ప్రత్యేక బృందాలతో ఆకస్మిక దాడులు నిర్వహించాలి. అవసరమైతే ఆయా బంకులను సీజ్ చేయాలి.

● ఎన్.రాజేష్, నల్గొండ

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

విగ్రహాల తయారీకి ఎన్నో విఘ్నాలు

పి.వెంకటేశం

వినాయక విగ్రహాల తయారీకి ధూల్‌పేట ప్రసిద్ధి చెందింది.దాదాపు 4వేల కుటుంబాలు ఈ విగ్రహాల తయారీపై ఆధారపడి జీవిస్తున్నారు. గతంలో కన్నా ఈసారి విగ్రహాల తయారీకి డిమాండ్ పెరిగి ఆర్డర్లు వచ్చినా ఆమేరకు విగ్రహాలను తయారు చేసి ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఈ తయారీ కార్మికుల షెడ్లను జిహెచ్‌ఎంసి కూల్చివేయడం, విగ్రహాల తయారీకి కావలసిన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఫైబర్ వంటి ధరలు పెరగడం, దీనికి జిఎస్‌టి పన్ను పోటు విధించడం, రవాణా కు అడ్డంకులు, వేధింపులు ఎదురవుతుండడంతో విగ్రహాల తయారీకి అనేక విఘ్నాలు ఎదురై వ్యాపారం సగానికి సగం పడిపోయింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈసారి తయారీదారులు, వ్యాపారులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోక తప్పలేదు. విఘ్నాలు తొలగించి విజయాలు చేకూరాలని విఘ్నేశ్వరుడ్ని ఆరాధిస్తుంటారు. కానీ ఆ విఘ్నేశ్వరుని ప్రతిమల తయారీకే అనేక విఘ్నాలు ఎదురుకావడంవిచిత్రమే మరి. వినాయక చవితి పండగ వచ్చిందంటే దూల్‌పేట వాతావరణమే శోభాయమానంగా మారిపోతుంది. ఆ ప్రాంతంలో గల్లీలన్నీ గణేష్ ప్రతిమల కొలువుగా కనిపిస్తాయి. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా ఉత్సవాల ఆర్గనైజర్లు వచ్చి ప్రతిమలను తీసుకువెళ్తుంటారు. భారీ విగ్రహాలకు ఆర్డర్లు ఇస్తుంటారు. ఈసారి భారీ విగ్రహాలకు ఆర్డర్లు పెరిగాయి. దీనికి కారణం విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా ఊపులో ఉండడమే. ఈ వ్యాపారులంతా తొలిపండగ వినాయకచవితిని ఘనంగా జరుపుకుంటే తమ వ్యాపారంలాభాల బాటలో సాగుతుందన్న నమ్మకంతో విఘ్నేశ విగ్రహాల కొనుగోలుకు లక్షల వరకు ఖర్చుపెడుతుంటారు. 15 అడుగుల ఎత్తుఉన్న విగ్రహానికి లక్షకుపైగా ధర పలుకుతున్నా వెనుకాడరు. విజయవాడ, గుంటూరుల్లోఉత్సవాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నా, విగ్రహాల తయారీ మాత్రం ధూల్‌పేట్‌లోనే బ్రహ్మాండంగా ఉంటుందని చెబుతుంటారు. అంతేకాక విజయవాడ, గుంటూరు నగరాల్లో ఈ విగ్రహాల తయారీ నిపుణులు అంతగా లేరు. విజయవాడ, గుంటూరు నుంచి వచ్చే కొనుగోలుదారులకు 15 అడుగుల ఎత్తుకన్నా పెద్దవైన భారీ విగ్రహాలను తయారీ చేసి ఇస్తుంటామని, మా తయారీని చూసి వారు చాల ముచ్చట పడుతుంటారని ధూల్‌పేట్‌కు చెందిన విగ్రహాల తయారీ కళాకారుడు సురేందర్ సింగ్ చెప్పారు.ఏటా విగ్రహాల కోసం ఇక్కడకు ఆర్డర్లు రావడం పరిపాటి. కానీ ఏ ఏడాది మాత్రం డిమాండ్ బాగా పెరిగింది. కొంత మంది భక్తులు ముంబైకి చెందిన ప్రఖ్యాత గణేష్ విగ్రహం 'లాల్ బాగ్ కా రాజా' మోడల్‌లో విగ్రహాలు కావాలని కోరుకుంటారని మిగతావారు రంగురంగుల వస్త్రాలు ధరించిన ముగ్ధమనోహర విఘ్నేశ్వర విగ్రహాలను కోరుతుంటారని ధూల్‌పేట్ కళాకారులు చెప్పారు. పోలీసుల తనిఖీలసమస్య ఉందనితెలిసినా ఉత్సవనిర్వాహకులు అలాంటివేమీ పట్టించుకోకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి విగ్రహాలు కొనుగోలు చేస్తుంటారు. విజయవాడలోని బెంజిసర్కిల్, వన్‌టౌన్, ఏలూరు రోడ్డు ప్రాంతాల నుంచి గుంటూరు నుంచి ఇక్కడకు ఎక్కువగా ఆర్డర్లు వస్తుంటాయి. ఇప్పటికే ఇక్కడ నుంచి ఆయా ప్రాంతాలకు



ప్రతిమలు తరలించుకు వెళ్లారు. చవితి రెండు రోజులు ఉందనగా ధూల్‌పేట్, ఎగువ ధూల్‌పేట, మంగల్‌హాట్, ప్రాంతాలన్నీ ఉత్సవాల నిర్వాహకు లతో కళకళ లాడుతుంటాయి. విగ్రహాల రవాణా సందడి అడుగడు గునా కన్పిస్తుంది. విగ్రహాల తయారీదారులకు ఈ ఏడాది కొన్ని సమస్యలు వచ్చిపడ్డాయి. ఎక్కువ సంఖ్యలో షెడ్లను జిహెచ్‌ఎంసి సిబ్బంది జనవరిలో కూల్చివేయడంతో విగ్రహాల తయారీకి చోటు కరువైంది.దాంతో విగ్రహాలు చాలా వరకు పూర్తికాలేదు. దీంతో విగ్రహాల అమ్మకాలు సగానికిసగం తగ్గాయని తయారీదారులు పేర్కొన్నారు.15 నుంచి 16అడుగుల ఎత్తుగల భారీ విగ్రహాల తయారీని జనవరిలోనే ప్రారంభించాం.ఆగస్టులోగా చాలా విగ్రహాలు తయారవుతాయని ఆశించాం.కానీ జనవరిలోనే ఆకస్మాత్తుగా మా షెడ్లను కూల్చివేశారు.దాంతో భారీవిగ్రహాల తయారీకి ఆటంకం ఏర్పడింది. ఇక చేసేది లేక చిన్న సైజుల ప్రతిమల తయారీని చేపట్టవలసి వచ్చిందని 24 ఏళ్ల నుంచి విగ్రహాలను తయారు చేస్తున్న ఎం. జగజిత్ ఆవేదన వెలిబుచ్చారు. నిర్మాణాల తొలగింపులో దాదాపు 50 షెడ్లు కూల్చివేశారు. ఆ షెడ్లన్నీ విగ్రహాల తయారీకి, విగ్రహాల భద్రతకు ఉపయోగించేవే. ఈ విగ్రహాల తయారీ, వ్యాపారం వల్ల దాదాపు నాలుగువేల కుటుంబాలు బతుకుతున్నాయి. 'షెడ్ ఏర్పా టుకు సుమారు ఏడులక్షలు ఖర్చవుతుంది. ఇప్పుడు మళ్లీ కొత్తగా షెడ్ ఏర్పాటు చేసుకోవడానికి మరో ఏడు లక్షలు ఖర్చుపెట్టవలసి వచ్చింది. దీంతో విగ్రహాల తయారీకి కావలసిన ముడిసరుకులు కొనడానికి డబ్బులు చాలలేదు' అని మరో కళాకారుడు మహదేవ్‌సింగ్ ఆవేదన వెలిబుచ్చారు. తనలాగే అనేక మంది బొమ్మల తయారీ దారులు ఆర్థికంగా నష్టపోయారని బాధపడ్డారు.

ఏటా ఈ విగ్రహాల తయారీదారులు సరాసరిన 16 అడుగుల ఎత్తుగల 40 విగ్రహాలను, 10 అడుగుల ఎత్తుగల 20 విగ్రహాలను తయారు చేస్తుంటారు. ఇవికాకుండా చిన్నసైజు విగ్రహాలను ఎక్కువ సంఖ్యలో చేస్తుంటారు. కానీ ఈ ఏడాది మాత్రం సగానికి సగం మాత్రమే చేయగలిగారు. ప్రతి వారి వ్యాపారం 50 శాతం వరకూ పడిపోయింది.సాధారణంగా ఏప్రిల్ నెలాఖరున ఈ పని ప్రారంభిస్తాం.కానీ ఈసారి చిన్నవిగ్రహాలను కూడా సరిగ్గా చేయలేకపోయారు. విగ్రహాల తయారీకి కావలసిన మెటీరియల్ దొరకలేదు. సమయం కూడా చాలలేదు. షెడ్ల నుంచి విగ్రహాలను బయటకు తీసుకువెళ్లడానికి కూడా అధికారులు ఒప్పుకోకుండా బుల్‌డోజర్లతో షెడ్లను, షెడ్లలోని విగ్రహాలను ధ్వంసం చేశారని జగన్నాథ్ మినాషి అనే వ్యాపారి చెప్పారు.

గణేష్ విగ్రహాల ధర ఈసారి బాగా పెరిగింది. రంగులు, మట్టి, ఇనుప స్క్రాప్, తదితర ముడి సరుకులపై జిఎస్‌టి పోటు ఎక్కువ కావడంతో వాటి ధరలు విగ్రహాల తయారీదారులకు అందుబాటులో లేని విధంగా భారమైంది.30నుంచి 80శాతం వరకు ముడిసరుకుల ధరలు పెరిగాయి. దేశం మొత్తం మీద గణేష్ విగ్రహాల తయారీకి భారీగా ఆర్డర్లు పొందే సుందర్ కళాకార్ అనే కళాకారుడు ఈ పరిస్థితి వివరిస్తూ ఏటా విగ్రహాల తయారీకి కావలసిన 29 లక్షల రూపాయల విలువైన మెటీరియల్ సమకూర్చుకుంటాను. అయితే ఈసారి మట్టి, ప్లాస్టర్, ఫోమ్,స్టీల్, ఫైబర్‌వంటి వాటిపై 18శాతం జిఎస్‌టి విధించడంతో వీటి ధరలు అమాంతంగా పెరిగాయి. గత ఏడాది ఎక్కువ నాణ్యత కలిగిన స్టోన్‌ప్లాస్టర్ టన్ను ఒక్కింటికి రూ. 1700కు లభించగా ఈ ఏడాది రూ. రెండువేలకు ధర పెరిగింది. అదే విధంగా ఫైబర్ 35 కిలోలబస్తా రూ.4200 నుంచి 5800కు ధర పెరిగింది. రంగులధరలూ 50శాతం పెరిగాయి.పెయింట్స్, ప్లాస్టర్ ఆఫ్ వేరిగ్ సరఫరా ముంబై, కొల్హాపూర్, సూరత్, కోల్‌కతా నుంచి జరుగుతుంది. కానీ సరఫరాదారులు 18శాతం జిఎస్‌టి విధించి అమ్ముతున్నా ఎలాంటి బిల్లుఇవ్వడం లేదని విగ్రహం తయారీదారులు ఆరోపిస్తున్నారు. ఇతరరాష్ట్రాల నుంచి ఈ ముడిసరుకులను తీసుకురావడంలో కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అమ్మకందారులు బిల్లు ఇవ్వకపోవడంతో సరిహద్దుల్లో చెక్‌పోస్టుల దగ్గర ఈ రవాణాను ఆపేస్తున్నారు. దాంతో అదనంగా మామూళ్ల పేరున కొంత డబ్బు చెక్‌పోస్టులకు చెల్లించవలసి వస్తోంది. ఇవన్నీ కలిపి విగ్రహం తయారీకి వ్యయాన్ని అమాంతంగా పెంచేశాయని తయారీదారులు వివరించారు.గణేష్ పెండాల్ ఆర్గనైజర్ ఎన్. తిరుపతి రెడ్డి (రాజేంద్రనగర్) గత ఏడాది 10 అడుగుల విగ్రహాన్ని రూ. 5500కు కొనుగోలు చేశామని ఈ ఏడాది అదేఎత్తు విగ్రహానికి 9500చెల్లించవలసి వచ్చిందని చెప్పారు.దీంతోపాటు రవాణా ఛార్జీలుపెరిగాయి. ధూల్‌పేట్‌లో స్థలవివాదం కారణంగా హైదరాబాద్ రెవెన్యూ విభాగం ఆరునెలల క్రితం 50యూనిట్ల బొమ్మల తయారీ షెడ్లను కూల్చి వేయించింది.ఈకారణంగా విగ్రహం తయారీదారులు మరోచోట కొత్తగాస్థలాన్ని లీజుకుతీసుకోవలసి వచ్చింది. సాధారణంగా 100కన్నా ఎక్కువ పెద్దయూనిట్లు 150చిన్న యూనిట్లలోవిగ్రహాలు తయారవుతుంటాయి. షెడ్లకూల్చివేత ఈ తయారీని దెబ్బతీసిందని జుమ్మెరాత్‌బజార్‌కు చెందినవ్యాపారి రవీందర్‌సింగ్ చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది విగ్రహాల ధరలు పెరిగాయనే చెబుతున్నారు. వ్యాపారులు,విగ్రహాల తయారీలో వాడే ముడి సరుకులపై జిఎస్‌టి28శాతానికి పెరగడంతో విగ్రహాలధరలను 30శాతానికిపెంచడం తప్పలేదంటున్నారు.కూలీల జీతాలు,రవాణా ఖర్చులు, గోడౌన్‌లఅద్దెలు భారీగాపెరగడంతో విగ్రహాలధరలు పెంచాల్సి వచ్చిందని వ్యాపారులు అంటున్నారు. ధూల్‌పేట్‌లో తయారయ్యే విగ్రహాలలో సగానికి పైగా ముందుగానే బుక్ చేసుకుంటారని చెప్పన్నారు.మొత్తానికి ధరలుపెరిగినా ధూల్‌పేట్‌లో తయారయ్యే గణేష్ విగ్రహాలకు మాత్రం డిమాండ్‌తగ్గలేదు.కొనుగోలు చేయడానికివచ్చే భక్తుల తాకిడితట్టుకోలేక ట్రాఫిక్‌ఆంక్షలు విధించడం విశేషం.

తీర ప్రాంతాల్లో అడవుల పెంపకానికి డ్రోన్లసాయం

కనుకుల యాదగిరి రెడ్డి

సముద్రతీర ప్రాంతాల్లో పెట్టని గోడలా రక్షణ కల్పించే మడ అడవులు వంటి తేమ భూముల అడవులు నాశనం కావడంతో పర్యావరణం దెబ్బతినడమేకాక వరదలు, తుపాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాలకు తీర ప్రాంత నగరాలకు, పట్టణాలకు రక్షణ లేకుండాపోతోంది. వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్‌ను వేగంగా గ్రహించి స్వచ్ఛమైన గాలిని అందించడానికి, జలచరాల సంతతి పెంపొందించడానికి తగిన వాతావరణాన్ని కల్పించడానికి తీర ప్రాంతాల్లోని అడవులు ఎంతో దోహదపడతాయి. కానీ భవిష్యత్ ప్రయోజనాలను పట్టించుకోకుండా ఈ అడవులను నాశనం చేస్తున్నారు. కొందరు వ్యవసాయ భూములను, ఆక్వాఫారాలను అభివృద్ధి చేసుకుని కోట్లరూపాయలు ఆర్జిస్తున్నారు. ఇందులో ప్రభుత్వ పాత్ర కూడా ఉంది. అడవులను నరికి వేసి వివిధ అభివృద్ధి పనుల పేరుతో కట్టడాలను నిర్మిస్తున్నారు. నరికి వేసిన అడవుల స్థానంలో కొత్తగా మళ్లీ వనాల పెంపకానికి ఎవరూ శ్రద్ధవహించడం లేదు. ఈ వనాల పెంపకం పేరుతో తీర ప్రాంత రక్షణ అభివృద్ధి చర్యల పేరుతో వివిధ ప్రణాళికల కింద కేటాయిస్తున్న కోట్ల రూపాయలనిధులు స్వాహాపరుల కైంకర్యమవుతున్నాయి. ఇది ఒక్క భారత్‌లోనే కాదు వివిధ దేశాల్లోఈ కబ్జా సంస్కృతి విచ్చలవిడిగా సాగుతోంది. ఈ నేపథ్యంలో మయన్మార్ వంటి దేశాలు తీర ప్రాంతాల్లో నాశనమైన అడవుల స్థానంలో కొత్తగా చెట్ల పెంపకానికిఅంతర్జాతీయస్థాయిలో ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. ఆధునిక సాంకేతిక ప్రక్రియల ద్వారా చెట్ల పెంపకానికి అనుకూలమైన నేలతత్వాన్ని గుర్తించడానికి విత్తనాలు వెదజల్లడానికి, డ్రోన్ల సాయం తీసుకొంటున్నారు. మయన్మార్‌లోని సముద్రతీర ప్రాంతాల్లో పెరిగే మడఅడవులు వంటి వనాలు పూర్తిగా అంతరించిపోతున్నాయి. ముఖ్యంగా ఆయెయర్వాడీ డెల్టా ప్రాంతంలో అడవులు కొన్ని దశాబ్దాలుగా నరికివేయబడడం, కొంత వ్యవసాయ భూమిగా, మరికొంత స్థలం రొయ్యల చెరువులుగా మారుతుండడంతో తీర ప్రాంతానికి పర్యావరణపరంగా రక్షణ లేకుండాపోతోంది. తుపానులు వచ్చినా సముద్రం ఉప్పొంగినా, ఆ ప్రమాదాలు ముందుకు రాకుండా అడవులు రక్షణగా ఉండేవి. వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి స్వచ్ఛమైన గాలిని అందించేవి. మత్స్య సంపద పెంపొందించడానికి దోహదపడేవి.1980నుంచి మయన్మార్ ఒక మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలోని అడవులను కోల్పోయింది.

ఆయెయర్వాడి డెల్టా ప్రాంతం మయన్మార్ దేశానికి ధాన్యాగారంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ సహజమైన అడవుల తోపులు 16 శాతం మాత్రమే మిగిలాయని థామ్సన్ రాయిటర్స్ ఫౌండేషన్ ప్రతినిధి జోర్డోఫ్ట చెప్పారు. తక్షణం ఈ తీర ప్రాంత అడవులను పెంచాల్సిన అవసరం ఏర్పడింది. అడవులు లేకపోతే వ్యవసాయ భూములన్నీ ఉప్పునీటిలో మునిగి సాగుకు పనికిరాకుండాపోతాయి. తీర ప్రాంతం కోతకు గురై సముద్రం ఉప్పొంగి ముందుకు చొచ్చుకు వచ్చే ప్రమాదం ఎదురవుతుంది.కోస్తా ప్రాంతంలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు తుపాన్ల వల్ల వరదల వల్ల రక్షణలేకుండాపోతుంది. ఈ దేశం కొన్ని దశాబ్దాల పాటు సైనిక పాలనలో మగ్గిపోయింది. 1996 నుంచి 2015వరకు వాతావరణ బీభత్సానికి గురైన10 దేశాల్లో మయన్మార్ ఒకటి. ఈదుస్థితిని గమనించి వరల్డ్ వ్యూ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (డబ్ల్యుఇఎఫ్) ఇంతవరకు మూడు మిలియన్ చెట్లను నాట గలిగింది. కానీ ఈ చర్య ఎంతో శ్రమతో కూడుకుంది. చాలా కాలాతీతమవుతోంది. ఈ నేపథ్యంలో డ్రోన్లను వినియోగించి చెట్లను నాటగలుగుతున్నారు. మామూలుగా చెట్లునాటే పద్ధతి కన్నా 10 రెట్లు వేగంగా డ్రోన్ల వల్ల చెట్లు నాటగలుగుతున్నారు. దీనికి వ్యయం కూడా సగానికి సగం తగ్గుతోందని బ్రిటన్‌కు చెందిన బయోకార్బన్ ఇంజినీరింగ్ సంస్థ సిఇఒ చెప్పారు. ఈయన మాజీ నాసా ఇంజినీర్. అంగారక గ్రహంపై ప్రాణిమనుగడ ఉంటుందా? అన్న కోణంలో పరిశోధనలు కావించారు. ఒకసారి ఈ పద్ధతి పూర్తిగా గాడిలోపడితే ఒకేఒక్క పైలట్ ఆరు డ్రోన్లను ఆపరేట్ చేసి రోజుకు ఒకలక్ష చెట్లను నాటగలుగుతాడని బయోకార్బన్ ఇంజినీరింగ్ (బిసిఇ) సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ప్రణాళిక ప్రకారం 250 హెక్టార్లలో చెట్లు నాటవచ్చు. వరల్డ్ వ్యూ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సభ్యుడు బ్రెమ్లీలింగ్డో ఈ మేరకు అదనపు ఆర్థిక సాయం కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ ఏడాది తరువాత పనులు ప్రారంభం కావచ్చున్న ఆశాభావంతో ఉన్నారు.

2008లో ఎదురైన భారీ తుపాన్లు వంటివి మళ్లీ వచ్చి కొన్ని వేల మంది ప్రాణాలు కోల్పోయే దుర్ఘటనలు రావడాన్ని మేం కోరుకోవడం లేదని అన్నారు.నర్గీస్ తుపాన్ బీభత్సాన్ని ఈ సందర్భంగా ఉదహరించారు. ఆనాడు ఈ తుపాన్ బీభత్సానికి ఆయెయర్వాడీ డెల్టా ప్రాంతం అంతా ధ్వంసం అయింది. 1,40,000 మంది చనిపోయారు. క్షీణించిపోయిన 350 మిలియన్ హెక్టార్ల అడవులను వ్యవసాయ క్షేత్రాలకు తిరిగి 2030 నాటికి విస్తరింపచేయాలన్న అంతర్జాతీయ సమాజం లక్ష్యాలు డ్రోన్ల వల్ల నెరవేరుతాయని అన్నారు. తీర ప్రాంతాల చెట్ల పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం వల్ల ఇతర ఉష్ణప్రాంతాల అడవుల పర్యావరణం కన్నా కార్బన్‌ను మూడు నాలుగు రెట్లు ఎక్కువగా సంగ్రహించడానికి దోహదపడతుందని చెప్పారు. ఫలితంగా వాతావరణంలో భూతాపాన్ని ఉష్ణవాయువులను తగ్గించడానికి వీలవుతుంది. తుపాన్లు, వరదలను అడ్డుకోవడమేకాక తీర ప్రాంత భూమి కోతను క్రమంగా తగ్గిస్తుందని అన్నారు. డ్రోన్లకు సంబంధించి బిసిఇ టెక్నాలజీ రెండు దశలుగా పనిచేస్తుంది. మొదట భూ ఉపరితలానికి 100 మీటర్ల ఎత్తులో డ్రోన్లు ఎగురుతాయి.అంత ఎత్తు నుంచి నేలతత్వం, నాణ్యత, తేమ తదితర పూర్తి వివరాలను సెన్సార్ల ద్వారా రికార్డు చేస్తాయి. ఆ డేటా ప్రకారం ఎటువంటి చెట్లను ఏ విధంగా నాటాలో విశ్లేషిస్తారు. ఆ తరువాత ఆయా స్థలాల మ్యాప్‌లను భూమికి రెండు మీటర్ల ఎత్తులో డ్రోన్లు ఉండగా తయారు చేయడమవుతుంది.

విత్తనీకరణ సవ్యంగా సాగేలా సీడ్‌పాడ్స్‌ను రూపొందిస్తారు. ఒక్కొక్క డ్రోన్ 300 సీడ్‌పాడ్లను మోసుకెళ్తుంది. 18 నిమిషాల్లో ఒక హెక్టారు విస్తీర్ణంలో విత్తనాలను నాటగలుగుతారు. అలాగే మొక్కల్లో మూడువేల తెగల మొక్కలను పరీక్షించారు. ఎక్కడ ఎలాంటి వాతావరణంలో ఏరక మయిన మొక్కలను నాటాలో, విత్తనాలను చల్లాలో విశ్లేషించారు. బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి దేశాల వాతావరణాన్ని పరీక్షించారు. అదే విధంగా మయన్మార్ దేశ వాతావరణానికి తగిన చెట్లను మొక్కలను నాటుతారు.

అందుబాటులో లేని అత్యవసర మందులు

బి.రామకృష్ణ

అత్యవసరమైన మందులు, ఔషధాలు, కొనుగోలు చేయడానికి తగిన ఆర్థిక స్తోమత లేక ఏటా ఎందరో పేద రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. 2016 నవంబర్‌లో ఐక్యరాజ్యసమితి ఈ పరిస్థితిని విశ్లేషిస్తూ నివేదిక సమర్పించింది. పేద దేశాలకే ఈ సమస్య పరిమితం కాదని ప్రపంచ మొత్తం మీద లక్షలాది మంది రోగులు ఖరీదైన మందుల కారణంగానే వైద్యం చేయించుకోలేక కృశించిపోతున్నారని స్పష్టం చేసింది. ఇదే సందర్భంగా కొత్త ఔషధం మార్కెట్‌లోకి రాడానికి వేల కోట్ల రూపాయలు వెచ్చించాల్సి వస్తుందని అందువల్ల మేధోహక్కుల పరిరక్షణ నిబంధనలకు భంగంవాటిల్లకూడదన్న వాదనను ఐక్యరాజ్యసమితి తోసిపుచ్చింది. మేధోహక్కుల కన్నా ఆరోగ్యసేవలకే ప్రాముఖ్యం కల్పించాలన్న మానవ ధర్మానికి మద్దతు ఇచ్చింది. అందుకని ఖరీదైన మందుల స్థానంలో వాటి మూల ఔషధాలను జనరిక్ రకాల పేరిట ఉత్పత్తిచేయగల అవకాశాలు విస్తరింపచేయాల్సిన అవసరంఉంది.సాధారణ రోగాల చికిత్సకు ఉపయోగపడే దాదాపు 300 రకాల జనరిక్ మందులు మనదేశంలో అందుబాటులోకి వచ్చినా వాటికి తగిన ప్రజాదరణ కనిపించడం లేదు.

గత పదిహేనేళ్లకాలంలో గుండెజబ్బులు, హెచ్‌ఐవి/ ఎయిడ్స్, మధుమేహం, క్యాన్సర్ వ్యాధుల చికిత్సకు దాదాపు 500కుపైగా ఫార్మాస్యూటికల్, బయోటెక్ సంస్థలు, ప్రవేశపెట్టాయి. వాటన్నిటికీ ప్రత్యామ్నాయంగా జనరిక్ మందులు ఉత్పత్తి ఎంతో అవసరం. గతంలో బ్లడ్‌క్యాన్సర్ రోగులు 'గ్లివెక్'మందు నెలరోజుల మోతాదుకే లక్షాపాతిక వేల రూపాయల వరకూ ఖర్చుపెట్టవలసి వచ్చేది. అయితే సుప్రీంకోర్టు ఆ మందు ఉత్పత్తిదారులైన నొవార్టిస్‌కు పేటెంట్ హక్కులు నిరాకరించడంతో ధరలో 90 శాతం వరకు తగ్గుముఖం వచ్చింది. ఇలా బహుళజాతి సంస్థలు అధిక ధరలతో రోగుల నుంచి విపరీత లాభాలు పిండుకుంటున్నాయి.ఈపరిస్థితిని గ్రహించి గతంలో యుపిఎ ప్రభుత్వం 'జన్ ఔషధి'ని ప్రవేశపెట్టినా అసమర్థ నిర్వాకంగానే అప్రతిష్ట మూటగట్టుకుంది. గతంలో భారతీయ డ్రగ్ కంట్రోలర్ కార్యాలయం సరైన క్లినికల్ పరీక్షలు నిర్వహించకుండా కొత్త ఔషధాలకు అనుమతులు మంజూరు చేసిన ఉదంతాలు నిరాఘాటంగా సాగాయి.ఈ నేపథ్యంలో ఔషధ వ్యయభారాన్ని తట్టుకోలేక తల్లడిల్లుతున్న పేద రోగులకు మేలు చేకూర్చే విధానాలు అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం దీక్ష వహించక తప్పదు. వైద్య వ్యయంలో 70 శాతం వరకు ప్రజలే భరించాల్సి వస్తోంది. రోగి క్షేమానికే ప్రాధాన్యం ఇవ్వాల్సిన ప్రభుత్వం ఆస్పత్రుల్లోనూ అవినీతి జాడ్యం జడలు విచ్చుకొంటోంది. 'గ్రామీణ ఆరోగ్య మిషన్' మాటున వేలకోట్ల రూపాయలు ప్రజాధనం దారిమళ్లిన సంఘటనలు ఉన్నాయి. ఇటువంటి అక్రమ విధానాలను అరికడితేనేకాని ఆరోగ్య బీమా లక్ష్యానికి స్పష్టత చేకూరదు. ఈ నేపథ్యంలో తాజాగా ఔషధ ధరల నియంత్రణ వ్యవస్థ (ఎన్‌పిపిఎ) అనేక ఫార్మా సంస్థలకు దేశీయ మొదటి, రెండవ భారీ ఔషధాల తయారీ సంస్థలయిన సనఫార్మా,డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీలకు నోటీసులు జారీ చేసింది. దీనికి కారణం కొన్ని మందుల ధరలు విపరీతంగా పెంచి వినియోగ దారులకు అందుబాటులో లేకుండా చేయడమే. నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపి ఎ)వివరాలప్రకారం కొన్ని ఫార్మా సంస్థలు113ఔషధాలను ఒకరేటుతో విక్రయిస్తున్నాయి.అవి డ్రగ్‌ప్రైస్ కంట్రోలు ఆర్డర్ (డిసిసిఒ) ప్రకారం నిర్దేశించిన ధరలకన్నా ఎక్కువ ధరలకు అమ్ముడుపోతున్నాయి.ఈ నియంత్రణ వ్యవస్థ ఆ ఔషధాలు కొన్నిరూపాయలనుంచి కొన్నివేలరూపాయలకు అమ్ము డుపోతున్నాయని కనుగొంది.నోటీస్‌లు జారీఅయిన సంస్థల్లో సన్‌ఫార్మా, లుపిన్, టొరెట్, జిఎస్‌కె, ఎబ్బోట్,సిప్లా, న్యూటిక్, తదితర సంస్థలు ఉన్నాయి. ఔషధాల ధరల నియంత్రణ ఉత్తర్వు (డిసిసిఒ) ప్రకారం నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ)షోకాజ్ నోటీసులను జారీచేసి ఏ మందులకు ఎంత ఎక్కువ ఛార్జీలకు విక్రయించారో ఆయా కంపెనీల నుంచి అదితిరిగి వసూలు చేయవచ్చు. అయితే ఇదంతా చట్టప్రకారం జరగాలి.ఎన్ పిపిఎ 680 మందుల ధరలను నిర్దేశిస్తూ నిర్ణయించింది. డిపిసిఒ షెడ్యూలు ఒకటిలో భాగంగా ఈ నిర్ణయం జరిగింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2017-18లో ఔషధ ధరల క్రమబద్ధీకరణ వ్యవస్థ నిర్ణయించిన ధరల కన్నా అత్యధికంగా విక్రయించిన 65 కేసులను పరిశీలించింది.ఈ వ్యవస్థ 1997లో ఏర్పాటయిన దగ్గర నుంచి ఎన్‌పిపిఎ అత్యధిక ధరలకు మందులను విక్రయించే 1610 కేసులకు కనుగొనగలిగింది. ఫార్మాస్యూటికల్ కంపెనీలు తమకు తామే స్వచ్ఛందంగా సుమోటో ఆధారంగా మందులకు సంబంధించి 156.62కోట్ల రూపాయలను డిపాజిట్ చేసినప్పటికీ డిపిసిఒ 2013 కింద ఆయా ఔషధ ధరలను స్థిరీకరించినప్పటికీ అధిక చార్జీల సొమ్మును తిరిగి రాబట్టుకోడానికి డిమాండ్ నోటీస్ ఇంకా జారీ చేయాల్సి ఉందని అధికార యంత్రాంగం చెబుతోంది. అయితే 145.11కోట్ల రూపాయలను తిరిగి రాబట్టుకోడానికి షోకాజ్ నోటీస్ ఆయా సంస్థలకు పంపడమయిందని ఎన్‌పిపిఎ అధికారి ఒకరు చెప్పారు.అసాధారణ పరిస్థితులు,ప్రజాప్రయోజనాల దృష్ట్యా మందుల ధరలను నియంత్రించే సాధికారత ఎన్‌పిపిఎకు ఉందని ఆయా మందులు జాతీయఅత్యవసర మందుల జాబితాలోలేవని చెప్పారు. దేశం మొత్తం మీద నాసిరకం మందుల జోరు విచ్చలవిడిగా సాగుతోంది.దేశంలోని 654 జిల్లాలనుంచి47954 మందుల నమూనాలను సేకరించారు. షాపుల్లో విక్రయించే మందుల కన్నా ప్రభుత్వ వ్యవస్థాపరంగా సరఫరా చేసే మందుల్లోనే అత్యధిక శాతం నకిలీవి, నాసిరకానివి బయటపడడం విశేషం. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బయోలాజికల్స్(ఎన్‌ఐబి)అనే స్వతంత్ర సంస్థతోపాటు ఆరోగ్య శాఖ నిర్వహించిన సర్వేల్లో షాపుల్లో మూడు శాతం మందులు నాసిరకానివి, నకిలీవని ప్రభుత్వ వ్యవస్థలోని 10.2 శాతం నాసిరకానివి, 0.059 శాతం నకిలీవని తేలింది. తెలంగాణ మేఘాలయ, మిజోరం అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ రాష్ట్రాల్లో కూడా ఏవి చిల్లర దుకాణాలవి, ఏవి ప్రభుత్వ సరఫరాలోనివి అనేతేడా కనిపించడం లేదు.

ఎపిలో 80 గిరిజన గురుకులాల ఏర్పాటు

హైదరాబాద్, ఆగష్టు 24, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 134 గిరిజన సంక్షేమ హాస్టళ్ళను గిరిజన గురుకులాల్లోకి మార్చారు. రాష్ట్రంలోని మొత్తం 179 గిరిజన హాస్టళ్ళలో 134 హాస్టళ్ళను 80 గిరిజన గురుకులాల్లోకి మార్చారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. క్రిష్ణ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపూర్ జిల్లాల్లో ఉన్న హాస్టల్స్‌ను గురుకులాల్లోకి మార్చినట్లు ప్రభుత్వం పేర్కొంది. వీటిలో ఇప్పటికే 50 గురుకులాలను ఏర్పాటు చేసే ప్రాంతాలను ప్రభుత్వం ప్రకటించింది. వీటిలో టీచింగ్, నాన్‌టీసింగ్ పోస్టులను కూడ ప్రకటించడం జరిగింది.

దశలవారిగా రాష్ట్రంలోని అన్ని గిరిజన హాస్టళ్ళను గురుకులాల్లోకి మార్చ నున్నారు. గిరిజన విద్యార్థులందరికీ ఉచిత నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇదివరకే మంజూరు చేసిన 50 గిరిజన గురకులాల్లో 6 గురుకులాలను ఇదివరకు ప్రకటించిన ప్రాంతంలో గాకుండా ఇతర ప్రాంతాలను గిరిజన సంక్షేమ శాఖ ప్రతిపాదించింది. మిగితా 30 గిరిజన గురుకులాలకు కూడ ఏర్పాటు చేసే ప్రాంతాలకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించారు. వీటి నిర్వహణకు డిపార్ట్‌మెంట్ వద్ద ఇప్పటికే రూ.20 కోట్లు గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టరేట్‌వద్ద అందుబాటులో ఉండగా 2016-17లో మరో 22 కోట్లు కేటాయించారు. 80 గిరిజన గురుకులాల నిర్వహణకు రూ.28.46 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేయడం జరిగింది. దీంతో నిధుల సమస్య అంటూ ఏమిలేదని అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదించింది. గుంటూరు జిల్లాలో బాలికల కోసం కారంపూడి, తెనాలి, బాలుర కోసం పిడుగురాళ్ల, బెల్లంకొండ, నర్సరావుపేట, కారంపూడి, విను కొండ, ప్రకాశం జిల్లాలో బాలుర కోసం అద్దంకి, కారెదు, పర్చూరు, చీరాల, దోర్నాల, గిద్దలూరు, బాలికలకోసం చీరాల, నెల్లూరు జిల్లాలో బాలుర కోసం కొడవలూరు, ఇందుకుర్‌పేట, గూడూరులలో బాలికల కోసం కావలిలో చిత్తూరు జిల్లాలో బాలురకు రామకుప్పం, పీలేరు, తంబళ్ళ పల్లె, బంగారుపాలెం, బాలికలకు పుంగ నూరు, కర్నూలు జిల్లాలో కర్నూలులో బాలి కలకు, తుగ్గలిలో బాలురకు, కడప జిల్లాలో కడ పలో చెరొకటి, అనంతపురం జిల్లాలో బాలురకు బికె సముద్రం, కదిరి, బాలికలకు ఉర్వకొండలలో గిరిజన గురుకులాలలను ఏర్పాటు చేస్తున్నారు. ఇదివరకే స్థలాలను ప్రతిపాదించిన 50 గురుకులాల్లో 6 గురుకులాలకు సంబంధించిన స్థలాలను మారుస్తూ కొత్త స్థలాలను ప్రతిపాదించారు. క్రిష్ణ జిల్లాలోని కంచికచెర్లకు బదులు నందిగామలో బాలికల గురుకులాన్ని, గుంటూరు జిల్లా బాపట్లకు బదులు స్టూవర్ట్లుపురంలో బాలురకు, మోదుకూరుకు బదులు పొన్నూరులో బాలురకు ప్రకాశంజిల్లా చీమకుర్తి బాలికల గురుకులాన్ని బాలుర గురుకులంగా గిద్దలూరుకు బదులు ఆత్మకూరులో బాలికల గురుకులాన్ని కడప జిల్లా పులివెందులలో ప్రతిపాదించిన బాలికల గురుకులానికి బదులు బాలుర గురుకులాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

బాబు ప్రోత్సాహంతోనే శిల్పాపై కాల్పులు

రౌడీషీటర్‌కు గన్‌లైసెన్సు ఎలా ఇచ్చారు
తక్షణమే అభిరుచి మధును అరెస్టు చేయాలి
వైఎస్సార్సీ ఎంఎల్ఏ శ్రీకాంత్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ప్రోత్సాహంతోనే ఏపిలో ఫ్యాక్షన్ పెరిగిపోతుందని వైఎస్సార్సీ ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు. రౌడీషీటర్‌లకు గన్‌మెన్‌లను కేటాయిస్తూ రౌడీయిజాన్ని ప్రోత్సాహిస్తున్నారన్నారు. నంద్యాలలో వైఎస్సార్సీ నేత, మాజీ ఎంఎల్‌సి శిల్పా చక్రపాణిరెడ్డి లక్ష్యంగా జరిగిన కాల్పుల దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. గురువారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తప్పు చేసిన వారు ప్రజలచే శిక్షించబడాలని ప్రతిపక్షనేత వైఎస్ జగన్ మాట్లాడితే దాన్ని రాద్ధాంతం చేస్తున్నారన్నారు. టిడిపి నాయకులు నడిరోడ్డుపై కత్తులు పట్టుకుని, కాల్పులు జరుపుతూ స్వైర విహారం చేస్తున్నారన్నారు. నంద్యా లలో అభిరుచి మధు తీరుపై పోలీసులు సైతం పారిపోయారన్నారు. పోలీస్ వ్యవస్థ అంతా ఉన్నా కత్తులు పట్టుకుని 10-15 నిమిషాలపాటు హల్‌చల్‌చేసి ఐదు రౌండ్లు కాల్పులు జరిపిన రౌడీ షీటర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. ఇటీవల వైఎస్సార్సీ నేత నారాయణరెడ్డిని దారుణంగా హత్యచేస్తే నిందితులను నేటికి అరెస్టు చేయలేదని, ఆ ఘటనపై కనీసం పశ్చాత్తాపం వ్యక్తం చేయ లేదన్నారు. చంద్రబాబు పాలనంతా రక్తచరిత్ర అని, తునిలో స్వార్థానికి రైలు తగుల బెట్టించి దాన్ని రాయలసీమ గుండాల పని అంటూ నిందలు వేసారని మండిపడ్డారు. నంద్యాలలో ఎన్నికలు జరుగుతుండగా మైనారీ కౌన్సిలర్‌పై టిడిపి నేతలు దాడిచేసినా వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఒక నియోజక వర్గంలో రెండు లక్షలమంది అభిమానం పొంద లేక, పోలింగ్ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు దుర్మార్గంగా వ్యవహరించారన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే పోలీసులు, అధికారులు చట్టప్రకారం వ్యవహరించాలని అలా వ్యవహరించకపోవడం వల్లే ఈ ఘటన చోటు చేసుకుందన్నారు. శిల్పామోహన్‌రెడ్డి ఇంట్లో ఏజెంట్ ఫారాలు ఇస్తుంటే ఇవ్వకూడదన్నట్లుగా తయారన్నారు. నడిరోడ్డుపై కాల్పులు జరిపినా అరెస్టులు ఉండవు, కేసులు ఉండవన్నారు. ఇదేనా అనుభజ్ఞుడు అని చెప్పుకుంటున్న ఇదేనా చంద్రబాబు పాలనా అంటూ నిలదీశారు.

టిడిపి హాత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోంది: ఎమ్మెల్యే రోజా



పుత్తూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన చిత్తూరు జిల్లా నగరి ఎమ్మెల్యే ఆర్.కె.రోజా గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. కర్నూలు జిల్లాలోని నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో శిల్పా చక్రపాణిరెడ్డిపై జరిగిన హత్యా యత్నాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. నడిరోడ్డుపై పట్టపగలు తుపాకులు, కత్తులతో తెలుగుదేశం పార్టీ నాయకులు స్వైర విహారం చేస్తున్నారని, దీనిని అణిచివేయాల్సిన పోలీసులు నేరస్తులకు నచ్చచెప్పడం సిగ్గుచేటని పేర్కొన్నారు. అర్హత లేని వారికి గన్‌మ్యాన్ సౌకర్యం కల్పించడమే కాకుండా వారిని ప్రతిపక్షాలు, ప్రజల పైకి ఉసిగొల్పుతూ చంద్రబాబునాయుడు పైశాచికానందం పొందుతున్నారని విమర్శిం చారు. ఎన్నికల కోడ్ అమల్లో వున్న పరిస్థితుల్లో టిడిపి నాయకులు గన్‌లు, బుల్లెట్లు ఎక్కడ నుంచి వచ్చాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కర్నూలు జిల్లాలో నారాయణరెడ్డి హత్య, ప్రకాశం జిల్లాలో గొట్టిపాటి రవి, కరణం బలరామ్ వర్గాల నడుమ జరిగిన దాడుల్లో ఇద్దరు మృతి చెందినా ఆ కేసులకు ఇప్పటికీ అతి, గతి లేదని తెలిపారు.

చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో శాంతి, భద్రతలను గాలికి వదిలేశారన్నారు. మర్డర్, రేప్ కేసుల్లో నిందితులను కాపాడేందుకు 120 జిఒలను జారీ చేసిన చంద్రబాబుకు హైకోర్టు అక్షింతలు వేసినా బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలు వీటిని గమనించి టిడిపికి, చంద్రబాబు నాయుడుకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

సూపర్‌విజ్‌కు ఐసిడబ్ల్యుఎ(సిఎంఎ)ఫైనల్‌లో

ఆలిండియా రెండవ ర్యాంకు

ఐసిడబ్ల్యుఎ ఇంటర్‌లో మరో 6 ఆలిండియా ర్యాంకులు

విజయవాడ(సూర్యారావుపేట),ఆగస్టు 24, ప్రభాతవార్త: జూన్ 2017న జరిగిన ఐసిడబ్ల్యుఎ ఫైనల్,ఇంటర్ పరీక్షలకు సంబంధించిన ర్యాంకులను ఐసిడబ్ల్యుఎ(సిఎంఎ) చాప్టర్ కలకత్తా వారు గురువారం అధికారికంగా ప్రకటించారని, దీనిలో సూపర్‌విజ్ విద్యార్థులు ఐసిడబ్ల్యుఎ ఫైనల్‌లో ఆలిండియా రెండవ ర్యాంకు,ఐసిడబ్ల్యుఎ ఇంటర్‌లో 6 ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సబ్బినేని వెంకటేశ్వరరావు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సూపర్‌విజ్ ఇప్పటి వరకు ఎన్నో వేల ఆలిండియా ర్యాంకులు సాధించిందని వాటిలో 55 ఆలిండియా ర్యాంకులు సాధించిన ఘనత ఒక్క సూపర్‌విజ్‌కే దక్కిందని ఆయన తెలిపారు. ఐసిడబ్ల్యుఎ ఫైనల్‌లో ఆలిండియా 2వ ర్యాంకును సాధించిన కృష్ణాజిల్లా కైకలూరుకు చెందిన కొణిజేటి సాయి శ్రీ లక్ష్మి తాను ఈ ర్యాంకును సాధించడానికి సూపర్‌విజ్ అధినేత గుప్తా టెక్నిక్స్,మోటివేషన్ కారణమని తెలిపారు. ఐడిడబ్ల్యుఎ ఇంటర్‌లో 7వ ర్యాంకును సాధించిన రాజమండ్రికి చెందిన ఉపమాక చల్లారామ్,20వ ర్యాంకును సాధించిన మెదక్ జిల్లా,సిద్ధిపేటకు చెందిన గంగి స్వప్నలు గుప్తా టెక్నిక్స్‌ను తూచ తప్పకుండా పాటిస్తే ఖచ్చితంగా ర్యాంకులు వస్తాయని, తాము ఆ విధంగానే ర్యాంకులను సాధించామని తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రిన్సిపాల్ సబ్బినేని వెంకటేశ్వరరావు అభినందించారు.



కెఎస్ఎస్ లక్ష్మి
సెకండ్‌ర్యాంక్



యు.చల్లారామ్
సెవన్త్ ర్యాంక్



కె.తేజశ్వి
24 ర్యాంక్



పి.సౌభాగ్య
28 ర్యాంక్



జి స్వరూప
20 ర్యాంక్



వై శ్రీరామ్
37 ర్యాంక్




ఎ గౌతమి
40 ర్యాంక్

జైలులో ఎర్ర లేడి డాన్ సంగీత ఆత్మహత్యాయత్నం

ఎర్రచందనం స్మగ్లింగ్ కేసుల్లో బెయిల్ రాలేదని నిస్పృహ - బాత్‌రూమ్‌లో టాయ్‌లెట్ క్లీనర్ సేవించి అపస్మారక స్థితి

చిత్తూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త: అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్, లేడి డాన్ సంగీత చటర్జీ గురువారం చిత్తూరు సబ్ జైలులో ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. జైలులో బాత్‌రూమ్‌లను శుభ్రపరచడానికి ఉపయోగించే బాత్‌రూమ్ క్లీనర్‌ను సంగీత అధిక మొత్తంలో సేవించడంతో అపస్మారక స్థితికి చేరుకొంది. గురువారం మధ్యాహ్నం సంగీత చటర్జీ అపస్మారక స్థితిలో పడి వుండటం గమనించిన జైలు సిబ్బంది అప్రమత్తమై హుటాహుటిన ఆమెను వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు ఆమె కడుపును శుభ్రం చేసి ప్రమాదం ఏమిలేదని పేర్కొనడంతో జైలు సిబ్బంది ఆమెను మళ్ళీ సబ్ జైలుకు తరలించారు. అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్ మార్కొండ లక్ష్మణ్‌కు సంగీత చటర్జీ భార్య. ఈమె మోడల్‌రంగంలో వుండి ఎయిర్ హోస్టెస్‌గా విధులు నిర్వహిస్తూ ఎర్రచందనం అంతర్జాతీయ స్మగ్లర్ లక్ష్మణ్‌కు పరిచయం అయ్యింది. ఈ మేరకు పోలీసులు అంతర్జాతీయ స్మగ్లర్ లక్ష్మణ్‌ను అరెస్టు చేయడంతో ఆమె ఎర్రచందనం స్మగ్లింగ్ కార్యక్రమాలను పర్యవేక్షించేది. ఈ క్రమంలో కలకత్తాలో స్థిర నివాసం వుంటూ జిల్లా పోలీసులకు పట్టుబడకుండా సంగీత చటర్జీ చుక్కలు చూపించింది. సంగీత చటర్జీపై జిల్లాలో మూడు పోలీస్ స్టేషన్‌లో ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు నమోదయ్యాయి. ఆమెను కలకత్తా నుండి పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు.



ఈమె ప్రస్తుతం చిత్తూరు సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా వుంటోంది. ఈ కేసులకు సంబంధించి రెండు కేసుల్లో సంగీత చటర్జ్కి బెయిల్ మంజూరు కాగా ఒక కేసులో ఆమెకు బెయిల్ రాలేదు. చిత్తూరు సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా వుంటున్న సంగీత చటర్జీ తనకు బెయిల్ రాకపోవడంతో గత వారం రోజులుగా నిస్పృహాలో కొట్టు మిట్టాడుతోంది. జైలులో బాత్‌రూమ్‌కు వెళ్ళిన సంగీత చటర్జీ అక్కడ సిబ్బంది ఉపయోగించి బాత్ రూమ్ క్లీనర్‌ను తీసుకొని తాగి అపస్మారక స్థితిలో పడిపోయింది. ఈ విషయం గమనించిన జైలు సిబ్బంది ఆందోళనకు గురై ఆమెను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మాజీ సైనికుల పిల్లలకు

పిఎం స్కాలర్‌షిప్

హైదరాబాద్, అగస్టు 24, ప్రభాతవార్త: మాజీ సైనికుల పిల్లలకు 2017-18 విద్యా సంవత్సరానికిగాను ప్రధానమంత్రి స్కాలర్‌షిప్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు సైనిక సంక్షేమ శాఖ అధికారులు వెల్లడించారు. దీనికి సంబంధించి గురువారం ఒక ప్రకటనలో కేంద్రీయ సైనిక బోర్డు న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సుల్లో ప్రథమ సంవత్సరం చదువుతున్న మాజీ సైనిక పిల్లలకు ఈ స్కాలర్‌షిప్‌ను ఇవ్వనుంది. ఇందుకు ధరఖాస్తులను కోరుతోంది.

మాజీ సైనికుల కుమారులు, కుమార్తెలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నవంబర్ 15వ తేదీలోగా దరఖాస్తులు చేయాలి. డబ్ల్యుడబ్ల్యు.కెఎస్‌బి.జిఒవి.ఇన్ ద్వారా ఆన్‌లైన్ ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపింది. ఇంజనీరింగ్, మెడిసిన్, బిఇడి, బిబిఎ, బిసిఎ, ఎంబిఎ, బిఫార్మా, ఎంసిఎ తదితర వృత్తి విద్యా కోర్సులు చదివే మాజీ సైనికుల పిల్లలు ఇందుకు అర్హులు. విద్యార్థులకు నెలకు 2 వేల రూపాయలు, విద్యార్థినులకు నెలకు 2,500 రూపాయలు చొప్పున స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయనుంది. ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ కోర్సుల్లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలిపింది.

నేటి నుండి కాణిపాకం బ్రహ్మోత్సవాలు

కాణిపాకం(చిత్తూరు జిల్లా), ఆగస్టు 24, ప్రభాతవార్త: సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో శుక్రవారం నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏటా ఆలయంలో 21 రోజులు పాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయి. ఇందులో భాగంగా ఈనెల 25న వినాయకచవితితో ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలు వచ్చే నెల 3న జరిగే ధ్వజావరోహణం కార్యక్రమంతో ముగుస్తుంది. అలాగే 4న అధికార నంది వాహనంతో ప్రారంభమయ్యే ప్రత్యేక ఉత్సవాలు 14న జరిగే తెప్పోత్సవంతో ముగియనుంది. ఈమేరకు 25న వినాయక చవితి, 26న ధ్వజారోహణం, హంసవాహనసేవ, 27న నెమలివాహన సేవ, 28న మూషికవాహన సేవ, 29న శేషవాహనసేవ, 30న వృషభవాహనసేవ, 31న గజవాహనసేవ, సెప్టెంబర్ 1న రథోత్సవం, 2న తిరుకళ్యాణం, అశ్వవాహన సేవ, 3న ధ్వజావరోహణం, వడాయత్తుఉత్సవం, ఏకాంతసేవ జరుగనుంది. అదేవిధంగా ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా 4న అధికార నందివాహనసేవ, 5న రావణ బ్రహ్మ వాహనసేవ, 6న యాళివాహనసేవ, 7న సూర్యప్రభ వాహనసేవ, 8న చంద్రప్రభ వాహనసేవ, 9న పుష్పపల్లకి సేవ, 10న విమానోత్సవం, 11న కల్పవృక్ష వాహనసేవ,12న కామదేను వాహనసేవ, 13న పూలంగిసేవ, 14న తెప్పోత్సవం జరుగనుంది. ఈఉత్సవాలను విజయవంతం చేయడానికి దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాటు చేపట్టి పూర్తి చేశారు.

సెప్టెంబర్ 1,2 తేదీల్లో తిరుమలకు

ప్రధమపౌరుడు కోవింద్ రాక

శ్రీవారి దర్శనం,తిరుపతిలో పర్యటన

తిరుపతితిరుమల, ఆగస్టు 24 ప్రభాతవార్త: ప్రపంచప్రఖ్యాతిగాంచిన కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి దర్శనార్థం దేశప్రథమపౌరుడు ,రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ తొలిసారిగా ప్రథమపౌరుని హోదాలో సెప్టెంబర్ 1,2తేదీల్లో శుక్ర,శనివారాలు రెండురోజులపాటు తిరుమల,తిరుపతికి విచ్చేస్తున్నారు. ప్రధానంగా తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేస్తున్న రాష్ట్రపతి కోవింద్ చేతుల మీదుగా తిరుపతిలో పలు ప్రారంభోత్సవాలు చేయిస్తున్నారు. తిరుమల,తిరుపతి పర్యటనకు రాష్ట్రపతి విచ్చేస్తుండటంతో గురువారం తిరుపతిలో జిల్లా కలెక్టర్ పిఎస్ ప్రద్యుమ్న , సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్, తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్‌మహంతి,అడిషనల్ ఎస్పీ ఎంవిఎస్ స్వామి, డిఎస్పీ రవిమనోహరాచారి ఇతరఅధికారులు పలుచోట్ల పర్యవేక్షించారు.

సెప్టెంబర్ 1వతేదీ శుక్రవారం సాయంత్రం తిరుమలకు విచ్చేస్తుండటంతో ఇదివరకు తిరుపతి, తిరుమలలో పలు కార్యక్రమాల్లో,విశేష పర్వదినాల్లో పనిచేసిన స్ఫూర్తితోనే ఆయన పర్యటనలోనూ విధులు నిర్వహించాలని కోరారు. తిరుమలకు విచ్చేస్తున్న రాష్ట్ర పతి కోవింద్ పర్యటనకుముందు తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన వ్యూహం, వసతి,దర్శన ఏర్పాట్లు తది తర అంశాలపై అన్నిశాఖల అధికారులతో సమీక్షించారు. గత అనుభవాలను దృష్టిలోపెట్టుకుని రాష్ట్రపతికి తిరు మలలో ఎలాంటి లోటులేకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి పర్యటనలో ఆయన వెంట వచ్చే అను చరగణానికి, భద్రతాదళాలకు చిన్నలోపాలు తలెత్తకుండా అంకితభావ సేవలందించాలని అన్నారు. ఘాట్‌రోడ్లలో క్రేన్‌లు అందు బాటులో వుంచాలని, అవసరమైన బ్యాటరీ వాహనాలను వుండేలా చూడాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు.



రాష్ట్రపతి పర్యటన సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షిస్తున్న గురువారం తిరుపతిలో జిల్లా కలెక్టర్ పిఎస్ ప్రద్యుమ్న, సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్, తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్‌మహంతి,అడిషనల్ ఎస్పీ ఎంవిఎస్ స్వామి, డిఎస్పీ రవిమనోహరాచారి

పేదలకు పక్కా ఇళ్లు ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

సెప్టెంబర్ 15లోపు మంజూరు ఉత్తర్వులు ఇవ్వండి - ఇళ్ల నిర్మాణంలో దేశంలో రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా నిలుపుదాం
ప్రీ ఎన్‌టిఆర్ అసంపూర్తి ఇళ్లలో దసరాకు గృహ ప్రవేశాలు సాగేలా చర్యలు - రాయలసీమ స్థాయి హౌసింగ్ సమీక్షలో మంత్రి కాలవ

అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త: గూడు లేని నిరుపేదలకు పక్కా ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర గ్రామీణ గృహ నిర్మాణ శాఖా మాత్యులు కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో వున్న జిల్లా పంచాయితీ వనరుల కేంద్రంలో రాయలసీమ జిల్లాల గృహ నిర్మాణశాఖ అధికారులతో ప్రాంతీయ సదస్సును నిర్వహించారు. ఈసదస్సుకు మంత్రి కాలవ ముఖ్య అతిథిగా హాజరు కాగా ఆయనతో పాటు గృహనిర్మాణ శాఖ ఎండి కాంతిలాల్ దండే, అనంత జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ గృహనిర్మాణ శాఖకు చెందిన రాయలసీమ జిల్లాల అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి కాలవ మాట్లాడుతూ నిరుపేదల స్వంత ఇంటి కలను పూర్తి చేయడానికి ప్రభుత్వం పాటు పడుతోందన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి స్వంత ఇంటిని నిర్మించి ఇవ్వడం పూర్వజన్మలో మీరు చేసుకున్న సుకృతమని హౌసింగ్ అధికారులకు ఆయన ఉద్బోదించారు. ఎన్‌టిఆర్ గ్రామీణ గృహ నిర్మాణంలో భాగంగా 2016-17 సంవత్సరానికి రాష్ట్రంలో 2 లక్షల గృహాలను కేటాయించగా 1,99,768 మందికి మంజూరు ఉత్తర్వులు ఇచ్చామని, అందులో 1,63,716 ఇండ్లను గ్రౌండింగ్ చేశామన్నారు. సీమ జిల్లాల వారీగా చూస్తే చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో మొత్తం 60,185 గృహాలను కేటాయిస్తే 60059 మంజూరు ఉత్తర్వులు ఇచ్చామని, అందులో 43577 ఇండ్లను గ్రౌండింగ్ చేశామని వివరించారు. అనంతపురం జిల్లా 99.72 శాతం మంజూరు సాధించిందన్నారు. అనంతపురం జిల్లాఆకకు 17400 గృహాలను కేటాయిస్తే 17352 మందికి మంజూరు ఇచ్చి 12766 ఇండ్లను గ్రౌండింగ్ చేశారన్నారు. కడప జిల్లాలో 10562 ఇండ్లను కేటాయిస్తే 100శాతం మంజూరు ఉత్తర్వులు ఇచ్చి 7895 గృహాలను గ్రౌండింగ్ చేశారని, కర్నూలులో 16623 గృహాల కేటాయింపుకు గాను 16545 మంజూరు ఉత్తర్వులు ఇచ్చి 10903 ఇండ్లను గ్రౌసింగ్ చేశారన్నారు. అదేవిధంగా చిత్తూరు జిల్లాలో 15600 ఇండ్లను కేటాయిస్తే 100శాతం మంజూరు ఉత్తర్వులిచ్చి 12013 ఇండ్లను గ్రౌండింగ్ చేశారన్నారు. 2017-18, 2018-19 సంవత్సరాల్లో నిర్మించనున్న గృహాలకు అర్హులైన లబ్దిదారుల ఎంపిక వేగవంతంగా సాగాలని మంత్రి, అధికారులను ఆదేశించారు. ఆయా ఇండ్లకు సంబంధించి సెప్టెంబర్ 15వ తేది లోపు 100శాతం లబ్దిదారులకు ఉత్తర్వులు మంజూరు చేసి సెప్టెంబర్ 30వ తేది నాటికి 100శాతం గ్రౌండింగ్ పూర్తి చేయాలన్నారు. ప్రీ ఎన్‌టిఆర్ హౌసింగ్ విభాగంలో వివిధ కారణాలతో ఆగిపోయిన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం అదనంగా 25వేల రూపాయలు మంజూరు చేసిందని, వాటిని నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూసి రానున్న దసరా పండుగకు గృహ ప్రవేశాలు చేయించాలని అధికారులను ఆదేశించారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా పనిచేసి మంచిపేరు తేవాలని, ఇళ్లులేని నిరుపేదలకు గృహాలను నిర్మించి ఇవ్వడంలో దేశంలోనే రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా నిలపాలని సూచించారు. ఈసదస్సులో హౌసింగ్ ఎండి కాంతిలాల్ దండే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రానున్న రెండేళ్లలో 10 లక్షల ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. అనంతపురం జిల్లాలో పండగ వాతావరణంలో ఒకే రోజున లక్ష ఇండ్లకు భూమి పూజ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వీరపాండ్యన్ సదస్సులో మాట్లాడుతూ రాష్ట్ర గ్రామీణ గృహనిర్మాణ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా అని, వందశాతం లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఇకపై కారణాలు చెప్పవద్దు.. అవసరమైన సిబ్బందిని కేటాయించాము, లబ్దిదారులను గుర్తించి అవగాహన కల్పించి ఇండ్ల నిర్మాణంలో పురోగతిని చూపాలని ఆదేశించారు. ఈసదస్సులో జెసి-2 సయ్యద్ ఖాజా మోహిద్దీన్, గృహనిర్మాణ శాఖ రాష్ట్ర అధికారులు శ్రీరాములు, మల్లికార్జునరావు, వెంకటరెడ్డి, అనంతపురం, కర్నూలు, చిత్తూరు, కడప జిల్లాల హౌసింగ్ పిడిలు సిపి ప్రసాద్, కెవి వెంకటేశ్వరరెడ్డి, వి ధనుంజయుడు, ఎస్‌విఆర్ ప్రసాద్‌లతో పాటు ఈఈలు, డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

సిపియస్ విధానం రద్దు చేసే వరకు రాజీలేని పోరాటం

వచ్చే నెల 1న సిపియస్ ఉద్యోగుల మిలియన్ మార్చ్‌ని జయప్రదం చేయండి : ఎపి జెసి ఛైర్మన్ అశోక్‌బాబు

విజయవాడ, ఆగస్టు24 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం అమలు చేస్తున్న కాంట్రీబ్యూటరీ పెన్షన్(సిపియస్) విధానాన్ని రద్దు చేసే వరకు పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల జెఎసి ఛైర్మన్ ఆశోక్‌బాబు స్పష్టం చేశారు. సిపియస్ ఉద్యోగులు సెప్టెంబర్ 1న నిర్వహించనున్న మిలియన్ మార్చ్, బహిరంగ సభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను గురువారం విజయవాడలోని ఎపి ఎన్జీవో హోంలో ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో ఆశోక్‌బాబు మాట్లాడుతూ 2004వ సంవత్సరం నుంచి ఉద్యోగంలో చేరిన ఉద్యోగులకు కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ విధానం వలన ఉద్యోగులు వారి కుటుంబాలకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఎన్జీవో అసోషియేషన్ ప్రభుత్వాల దృష్టికి తీసుకువచ్చినప్పటికి పెడచెవిన పెట్టి సిపియస్ విధానాన్ని బలవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. దీనిపై జాతీయ స్థాయిలో ఉద్యోగులు నుండి తీవ్ర నిరసనలు వెలువెత్తుతున్నాయని అన్నారు. సిపియస్ విధానం రద్దు చేయాలని అఃల భారత ఉద్యోగ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఆం ధ్రప్రదేశ్‌లో ఉద్యోగులకు సిపియస్ విధానం వల్ల కలుగుతున్న నష్టాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చిన మీదట ఆయన స్పందించి దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్, గ్రాడ్యూటీ మంజూరు చేయడం కొంత మేరకు ఊరట కలిగించినప్పటికి కేంద్ర ప్రభుత్వం సిపియస్ విదానాన్ని పూర్తిస్థాయిలో రద్దు చేసే వరకు పోరాటాన్ని కొనసాగించవలసిన అవసరం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా దాదాపు 15నుంచి 18లక్షల మంది ఉద్యోగులు సిపియస్ విధానం వల్ల నష్టపోతున్నారని, మన రాష్ట్రంలో దాదాపు లక్ష మంది సిపియస్ ఉద్యోగులు ఉన్నారన్నారు. ఒకే పని ఒకే వేతనం విధానాన్ని అన్ని స్థాయిలో అమలు చేయాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. సిపియస్ విదానాన్ని రద్దు చేసే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఐక్య పోరాటానికి సమాయత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించే సిపియస్ ఉద్యోగుల చేపట్టిన మిలియన్ మార్చ్ బహిరంగ సభలను విజయవంతం చేయడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉద్యోగుల సత్తాను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు సంఘ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మాగంటి శ్రీనివాస్, జెఎసి డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎన్ చంద్రశేఖరరెడ్డి, కృష్ణాజిల్లా ఛైర్మన్ విద్యాసాగర్ తదితర ఉద్యోగుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



పోస్టర్ విడుదల చేస్తున్న జెఏసి ఛైర్మన్ పి. అశోక్‌బాబు

ఐపిఎస్ అధికారి సునీల్‌కుమార్‌పై

వేధింపులు,అదనపు కట్నం కేసు నమోదు

హైదరాబాద్,ఆగస్టు 24 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఐపిఎస్ అధికారి సునీల్‌కుమార్‌పై వేదింపులు,అదనపు కట్నం కేసు నమోదైంది.తెలంగాణ సిఐడి పోలీసులు డిజిపి ఆదేశాలపై ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.సునీల్ భార్య అరుణ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. 498(ఎ),506 డిపి యాక్ట్ 3,4 సెక్షన్లను సునీల్‌పై నమోదయ్యాయి.సిఐడి ఉమెన్ ్స ప్రొటెక్షన్ సెల్ పోలీసులు దర్యాప్తు సాగుతుంది.

ప్రజలకు విజయం చేకూర్చాలి

వైఎస్ జగన్ వినాయక చవితి శుభాకాంక్షలు

హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల ప్రజలందరికి విజయాలు చేకూర్చాలని ప్రతిపక్షనేత, వైఎస్సార్సీ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వినాయకచవితి సందర్భంగా తెలుగురాష్ట్రాల ప్రజలందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికి విజయాలు చేకూర్చాలని ఆయన ఆకాంక్షించారు.

రేషన్ బియ్యం అక్రమ రవాణాపై నిఘా

రంగంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ బృందాలు

అక్రమార్కులపై పిడి యాక్ట్: కమిషనర్ సివి ఆనంద్



హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త: రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పౌరసరఫరాల శాఖ ఉక్కుపాదం మోపుతోంది. ఆ శాఖకు సంబంధించిన ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ బృందాలు రేషన్ బియ్యం అక్రమ రవాణాదారుల కదలికలపై నిఘా పెట్టాయి. ఈ బృందాలు నిర్వహించిన దాడుల్లో ఇప్పటికే ఇద్దరిపై పిడీ కేసులు, పలువురు అక్రమ వ్యాపారులపై 6ఏ కేసులు, క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ప్రజా పంపిణీకి సంబంధించిన బియ్యాన్ని పక్కదారి పట్టించిన నల్గొండ జిల్లా దేవరకొండలోని హనుమాన్ నగర్‌కు చెందిన చంద్రశేఖర్ పై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పిడి కేసు నమోదు చేశారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేయడం చంద్రశేఖర్ సిద్ధహస్తుడని అధికారులు వెల్లడించారు. నల్లగొండ, దేవరకొండ కేంద్రంగా కొన్ని సంవత్సరాలుగా పిడిఎస్ బియ్యాన్ని సేకరించి అక్రమ రవాణా చేస్తున్నట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. 2014లో అతనిపై తొలికేసు నమోదు అయ్యింది. అప్పటి నుండి ఇప్పటివరకు చంద్రశేఖర్‌పై 6ఏ కేసులు 16, క్రిమినల్ కేసులు 5, మూడు బైండోవర్ కేసులు నమోదయ్యాయి. అయినప్పటికీ అతని బియ్యం అక్రమ రవాణా కొనసాగుతూనే ఉంది. దీంతో పౌరసరఫరాల శాఖ అతని కదలికలపై గట్టి నిఘా పెట్టింది. గత ఏప్రిల్ అతని వద్ద నుంచి అక్రమంగా నిల్వఉంచిన 16.40 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. గత మే నెలలో చంద్రశేఖర్ ఇంటిపై, కల్వకుర్తి రోడ్డున ఉన్న శ్రీమహాలక్ష్మి గార్డెన్‌పై దాడులు చేసి 4.50 క్వింటాళ్లు, 18 క్వింటాళ్లు రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. గత జూన్‌లో నిర్వహించిన దాడుల్లో అతని వద్ద నుంచి అక్రమంగా నిల్వ చేసిన 5.50 క్వింటాళ్ళు, 46 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు.

ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కొందరు పేదలకు చెందాల్సిన ప్రజా పంపిణీ బియ్యాన్ని అక్కడక్కడా పక్కదారి పట్టిస్తూనే ఉన్నారని పౌరసరఫరాల శాఖ కమిషనర్ సివి ఆనంద్ అన్నారు. కొంత మంది వివిధ ప్రాంతాల నుండి రేషన్ కార్డుదారులు, డీలర్లు, ఇతర వ్యాపారస్తుల నుండి రేషన్ బియ్యాన్ని సేకరించి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారన్నారు. పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ బృందాలను అప్రమత్తం చేయడం జరిగిందని ఈ బృందాలు రేషన్ బియ్యం అక్రమ రవాణాదారుల కదలికలపై నిఘా వేసి పట్టుకోవడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే గత ఫిబ్రవరిలో సూర్యాపేటలో బియ్యం వ్యాపారి మిర్యాల నరసింహారావుపై, ఖమ్మం జిల్లా మల్లాయగూడెంలోని కిరాణ వ్యాపారి ఎ.సత్యనారాయణపై పిడి చట్టం కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. రేషన్ బియ్యం అక్రమార్కులపై వేట కొనసాగుతోందని త్వరలో మరికొంత మందిపై పిడి కేసులు పెట్టనున్నట్లు తెలిపారు. గత ఆరునెలల కాలంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రాష్ట్ర వ్యాప్తంగా 444 ప్రాంతాల్లో ప్రత్యేక కనిఖీలు నిర్వహించి 6ఏ కేసులు 97, క్రిమినల్ కేసులు 25, నమోదు చేసి రూ.4.26 కోట్ల విలువ చేసే నిత్యావసర సరుకులను స్వాధీనం చేసుకున్నట్లు కమిషనర్ తెలిపారు. ముగ్గురు బియ్యం అక్రమ రవాణా దారులపై పిడి కేసులు నమోదు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ బృందాల నిఘాతో ప్రభుత్వానికి దాదాపు రూ. 25కోట్లు ఆదా అయ్యిందన్నారు.



గురువారం హైదరాబాద్‌లో దేవులపల్లి శతజయంతి ఉత్సవ సభలో మాట్లాడుతున్న బండారు దత్తాత్రేయ

తెలుగుభాషను ఉద్యమంలా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి: కేంద్ర మంత్రి దత్తాత్రేయ

వైభవంగా దేవులపల్లి రామానుజరావు శతజయంతి ఉత్సవం

హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 24 ప్రభాతవార్త: తెలుగుభాష, సాహిత్యం అభివృద్ధికి ఇతోధికంగా కృషిచేసిన దేవులపల్లి రామానుజరావు బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని, ఉభయ తెలుగురాష్ట్రాల్లో తెలుగుభాష తెరమరుగైపోతుందని, తెలుగుభాష సర్వతోముఖాభివృద్ధి చెందకపోతే ఇరురాష్ట్రాలు అభివృద్ధి చెందవని, ఏదియేమైనా తెలుగుభాష పరివ్యాప్తిని ఉద్యమంలా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతినిధులుగా ఉభయ తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులపై ఉందని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పనాశాఖ మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. మాతృభాషతో ఆత్మాభిమానం పెరుగుతుందని, తెలుగుదనాన్ని కాపాడుకుంటూ ప్రేమాభిమానాలతో తెలుగుభాష వ్యాప్తిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం రవీంద్రభారతిలో ప్రముఖ సాహితీవేత్త, రచయిత డా. దేవులపల్లి రామానుజరావు శతజయంతి ఉత్సవం వైభవంగా జరిగింది. ఈ ఉత్సవంలో ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, గౌరవ అతిథులుగా ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, ప్రభుత్వ కార్యదర్శి అనితా రాజేంద్ర, తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డా. నందిని సిధారెడ్డి, తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య, దేవులపల్లి సుధాకరరావు, దూరదర్శన్, ఎస్‌విబిసి పూర్వ డైరెక్టర్ పాలకుర్తి మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ముద్రించిన 'డా. దేవులపల్లి రామానుజరావు గ్రంథావళి' పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తూ తెలుగుభాష ప్రాచుర్యం కావాలంటే ఇంట్లో, బడిలో, ప్రభుత్వంలో మార్పురావాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలతోసహా అన్ని పాఠశాలల్లో తెలుగుభాషను తప్పనిసరి చేయాలని, తెలుగును కచ్చితంగా చెప్పించాలన్నారు. ఆయన తెలంగాణలో జన్మించినా ప్రపంచంలోని తెలుగు వారందరి గురించి ఆలోచించిన ఆదర్శవంతుడని, తెలుగుజాతికే గర్వకారణమైన మహోన్నత వ్యక్తియని, ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లి స్ఫూర్తిగా తీసుకొన్ననాడే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని దత్తాత్రేయ అన్నారు. పాతూరి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేవులపల్లి రామానుజరావు అంటేనే ఒక గ్రంథాలయమన్నారు. రామానుజరావు నెలకొల్పిన ఆంధ్ర సారస్వత పరిషత్తు ద్వారా ఎన్నో ప్రాచ్యకళాశాలలు ఏర్పాటు కావడం, ఎంతోమంది భాషా పండితులు రావడం, తెలుగుభాష అభివృద్ధి చెందడం, అందుకు కారకుడైన మహనీయుడిని స్మరించుకోవడం గర్వకారణమన్నారు. ముందుగా సభకు తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ స్వాగతం పలుకుతూ ఆయన జీవిత విశేషాలను, సాహితీ వైభవాన్ని క్షుణ్ణంగా తెలియజేశారు. అనితా రాజేందర్ మాట్లాడుతూ దేవులపల్లి రామానుజరావు అలుపెరగని అక్షర సైనికుడని, మహా సాహితీవేత్త అన్నారు. ఆయన జయంతిని ప్రభుత్వం తరఫున పండుగగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రామానుజరావు ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేట్ సభ్యుడుగా ఉన్నారని, వారి సేవలకు నిదర్శనంగా విశ్వవిద్యాలయం ఈరోజు ఇంత గొప్ప స్థితిలో ఉందని చెప్పారు. ఆయనకు తెలుగు భాష, సంస్కృతి అంటే ఎంతో మక్కువని, జన్మస్థలం మీద ఉన్న భక్తిని తన ప్రతీ రచనల్లో చెప్పుకొన్నారని తెలిపారు. ఆయన రచనలన్నీ తెలుగుభాషకు మచ్చుతునకలని అభివర్ణించారు. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ దేవులపల్లి రామానుజరావు పుట్టుదలకు మారుపేరని, నమ్మినదానికోసం నిలబడ్డ వ్యక్తి అని కొనియాడారు.

ఫార్మాసిటి, టెక్స్‌టైల్ పార్కుల నిర్మాణానికి చర్యలు వేగవంతం: ప్రభుత్వ సలహాదారు రాజీవ్ శర్మ



హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త : ఫార్మాసిటి, టెక్స్ టైల్ పార్కుల నిర్మాణం పూర్తి చేయడానికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన సలహాదారు డా. రాజీవ్ శర్మ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఫార్మాసిటీ, టెక్స్ టైల్ పార్కుల నిర్మాణాలపై ఆయన ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన టెక్స్ టైల్ పార్కుకు సంబంధించి రోడ్డు నిర్మాణంతో పాటు మాస్టర్ ప్లాన్, ఇంటర్‌నెట్, మౌలిక సదుపాయాలు, నిధుల సమీకరణ, కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు, వివిధ కంపెనీలతో ఎంఒయు, ఆంకర్ యూనిట్, డిపిఆర్‌క, సిఇటిపి నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ పార్కుల నిర్మాణం ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని, చేనేత రంగానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని ఈ సందర్భంగా రాజవ్ శర్మ అన్నారు. పార్క్ నిర్మాణానికి డిటేల్డ్ ఇంజనీరింగ్ ప్లాన్ తయారు చేయాలన్నారు. ఫార్మా సిటీకి సంబంధించి రోడ్డు నిర్మాణానికి సంబంధించిన పనులను వేగవంతం చేయాలని, భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పార్కు నిర్మాణానికి సంబంధించి మాస్టర్ ప్లాన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లాన్, నిర్మాణపు ప్రణాళిక, కేంద్రం ద్వారా నిధులు, సిఇటిపి నిర్మాణం తదితర అంశాలను ఈ సందర్భంగా సమీక్షించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఇండస్ట్రియల్ పార్కులలో అందుబాటులో ఉన్న ల్యాండ్ బ్యాంకులపై సమీక్షించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి, డిల్లీలోని తెలంగాణ భవన్ ప్రిన్సిపల్ రెసిడెంట్ కమిషనర్ అర్విందర్ కుమార్, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్, కమిషనర్ నదీమ్ అహ్మద్, పిసిబి కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, టిఎస్ఐఐసి ఎండి వెంకట నరిసింహారెడ్డి, ఆర్ అండ్ బి ఈఎన్‌సి గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోట్లాది మంది ఒబిసిలకు ప్రధాని మోడీ నిర్ణయంతో ఎంతో ప్రయోజనం: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా. కె. లక్ష్మణ్



హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త: కోట్లాది మంది ఓబిసిలకు లాభం చేకూర్చే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈవర్గీకరణ వల్ల వార్షికాదాయం రూ.8 లక్షలకు పెంచడం వల్ల మెజారిటీ ఓబిసిలకు న్యాయం జరుగుతుందని, మోడీకి బిజెపి రాష్ట్ర తరుపున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.కే. లక్ష్మణ్ తెలిపారు. కేంద్ర జాబితాలోని ఓబిసిల వర్గీకరణ చేపట్టేందుకు కమిషన్ వేయడానికి మోడీ ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ.. ఈనిర్ణయాన్ని బిజెపి రాష్ట్ర శాఖ స్వాగతిస్తోందన్నారు. జాతీయస్థాయిలో ఓబిసి కేటగిరిలో క్రిమిలేయర్ గరిష్ట వార్షికాదాయం రూ.6 లక్షల నుంచి రూ.8 లక్షలకు పెంచుతూ కేంద్ర మంత్రిమండలి నిర్ణయించడం వల్ల అనేక మంది ఓబిసిలకు ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. ఓబిసిలను వర్గీకరించాలని 1992లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పినప్పటికీ 2012-13లో పార్లమెంటరీ స్థాఇ సంఘం కూడా ఓబిసిలను వర్గీకరించాలని, సిఫార్సు చేసినప్పటికీ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఓబిసిల పట్ల ఆపార్టీకి ఉన్న ప్రేమ ఈచర్య ద్వారా స్పష్టమవుతుందని ఆయన దుయ్యబట్టారు. 1993లో మండల్ కమిషన్ అమల్లోకి వచ్చినా కేంద్ర విద్యా, ఉద్యోగాల్లో 27% రిజర్వేషన్లు కల్పించినా ఏనాడు 15%కు మించి ఓబిసిలకు లబ్ది చేకూరలేదన్నారు. క్రిమిలేయర్ విధానం, ఎస్సీ,ఎస్టీలకు లేకపోయిన గత కాంగ్రెస్ ప్రభుత్వం బిసి క్రిమిలేయర్ వార్షిక ఆదాయం రూ.4 లక్షలు తర్వాత రూ.6 లక్షలకు పరిమితి విధించడం వల్ల ఓబిసిలకు మేలు జరగలేదన్నారు. ఇప్పుడు రూ.8 లక్షలకు పెంచడం ద్వారా ఎక్కువ మందికి మేలు చూకూరుతుందన్నారు. మండల్ కమిషన్ నిర్ణయం వల్ల 27% ఓబిసిలకు రిజర్వేషన్లు కల్పించారు కానీ, ఉపవర్గీకరణ లేకపోవడం, తక్కువ వార్షికాదాయం వల్ల చాలామంది ప్రయోజనం పొందలేకపోయారని లక్ష్మణ్ పేర్కొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకున్నందుకే అరెస్టు

- రైతుల ఆత్మహత్యలు కొనసాగేలా కాంగ్రెస్ చర్యలు
- వీరి కుట్రలను తెలంగాణవాదులు ప్రతిఘటించాలి
- ప్రజలకు పిలుపునిచ్చిన మంత్రి హరీష్‌రావు



హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త: కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి శ్రీధర్‌బాబు పెద్దపల్లిలో చేసిన రౌడియిజాన్ని శాసనసభ, మండలిలో ప్రతిపక్ష నేతలు జానారెడ్డి, షబ్బీర్‌అలీ సమర్ధించడం విడ్డూరంగా ఉంద ని తెలంగాణ రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి టి.హరీష్‌రావు అన్నారు. ప్రాజెక్టులను అడ్డుకుంటూ రైతుల ఆత్మహత్యలను కొనసాగేలా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైతుల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇరిగేషన్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తుంటే కాంగ్రెస్ నేతలు మాత్రం గ్రీన్ ట్రిబ్యునల్, కోర్టుల చుట్టూ తిరగడమే కాకుండా ప్రజాభిప్రాయ సేకరణను సైతం విచ్చినం చేసే చర్యలకు పాల్పడుతున్నా రని ధ్వజమెత్తారు. ఇప్పటి వరకు 11 జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ సజావుగా సాగిందన్నారు. నల్గొండ, సంగారెడ్డి, కామారెడ్డి, పెద్దపల్లి, నిర్మల్, జగిత్యాల, మెదక్, కరీంనగర్, యాదాద్రి, మేడ్చల్, నిజామాబాద్ జిల్లాల్లో ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం నమోదు చేసిందన్నారు. తాము ఈ ప్రాజెక్టుకు అనుకూలంగా ఉన్నట్లు ప్రజలు సైతం స్పష్టం చేశారని తెలిపారు. త్వరితగతిన ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారన్నా రన్నారు. ప్రభుత్వానికి ప్రజలేమనుకుంటున్నారనేదే ముఖ్యమన్నారు. వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు స్వేచ్ఛగా తమ అభిప్రాయం వ్యక్తం చేసే వాతావరణాన్ని కల్పించినా ప్రధాన ప్రతిపక్షం చౌకబారు ప్రచారం కోసం ఆరాటపడుతుందని విమర్శించారు. శ్రీదర్‌బాబుతో పాటు ఇతర నేతలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే అవకాశం ఉన్నా... పబ్లిక్ హియరింగ్‌ను భగ్నం చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. 300 మంది కార్యకర్తలతో సభా ప్రాంగణంలోకి వచ్చి ప్రశాంతంగా కొనసాగుతున్న సభను అడ్డుకున్నందుకే ఆయనను పోలీసులు అరెస్టు చేయాల్సి వచ్చిందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజాభిప్రాయ సేకరణ వేదిక ను రాజకీయం చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. తమ అభిప్రాయాన్ని చెప్పాలని మాట్లాడాలనుకున్న వారందరికీ అవకాశం కల్పిస్తామని సభను డిస్టర్బ్ చేయవద్దని పెద్దపల్లి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి పదే పదే ప్రకటించినా సీఎం వ్యతిరేక నినాదాలతో సభను అరగంట పాటు నడవకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. సీపీఐ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్, కొందరు కాంగ్రెస్ నాయకులు కూడా తమ అభిప్రాయాలను చెప్పారన్నారు. వి విధ జిల్లాల్లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ సభల ద్వారా వివిధ పక్షాల నేతలతో పాటు రిటైర్డు ఇంజనీరింగ్ సంఘాలు, తెలంగాణ వికాస సమితి, తెలంగాణ జాగృతి, తెలంగాణ ఎన్జీవోలు, రైతు సంఘాలు, వృత్తి సంఘాల ప్రతినిధులు సైతం పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారని మంత్రి వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా పబ్లిక్ హియరింగ్ జరుగుతున్నదని కేంద్ర ప్రభుత్వానికి మర్రి శశిధర్‌రెడ్డి ఫిర్యాదు చేయడం కూడా కాంగ్రెస్ పార్టీ పాగునీటి ప్రాజెక్టుల వ్యతిరేక కుట్రలో భాగమేనని మంత్రి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుని అడ్డుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలను తెలంగాణ వాదులు, ప్రజలు, రైతులు నిలదీయాలని మంత్రి పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌కు టీల పన్నాగాలను భగ్నం చేయాలని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యం కుదింపు


హైదరాబాద్, అగస్టు 24, ప్రభాతవార్త: ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యంలో రాష్ట్ర ప్రభుత్వం కోతపెట్టింది. ఏ ఏటికాయేడు ఆహారధాన్యల ఉత్పత్తి లక్ష్యం పెరగాల్సిందిపోయి తగ్గడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. 2017-18 సంవత్సరంలో రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 90.89 లక్షల మెట్రిక్ టన్నులుగా ప్రభుత్వం నిర్ణయించింది. అయితే గత ఏడాది కంటే ఆహార ధాన్యాల ఉత్పత్తిని ఈ ఏడు కుదించింది. గతుడాదికంటే ప్రస్తుత సంవత్సరంలో 6.56 లక్షల మెట్రిక్ టన్నులమేర కోతపడింది. 2016-17 సంవత్సరంలో వ్యవసాయ సీజనులో 97.45 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలను పండిం చాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆహార ధాన్యాల్లో కీలకమైన వరి ఉత్పత్తి లక్ష్యం మాత్రం గత ఏడాది కంటే పెరుగుదలచోటు చేసుకుంది. 2016-17 సంవత్సరంలో వరి ఉత్పత్తి లక్ష్యం 55.34 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, 2017-18 సంవత్సరంలో దాన్ని 58.11 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచారు. గత ఏడాదికంటే ప్రస్తుత సంవత్సరం వరి ఉత్పత్తి లక్ష్యం 2.68 లక్షల మెట్రిక్ టన్నులు పెరుగుదల చోటు చేసుకుంది. కాగా పప్పుధాన్యాల ఉత్పత్తి లక్ష్యం మాత్రం తగ్గు ముఖం పట్టింది. గత ఏడాదిలో పప్పుధాన్యాల ఉత్పత్తి లక్ష్యం 5.78 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా, ప్రస్తుత సంవత్సరం అది 4.68 మెట్రిక్ టన్నులకు పరిమితం అయ్యింది. రాష్ట్రంలో మొత్తం ఆహారధాన్యాల సాగు విస్తీర్ణం 2016-17 సంవత్సరంలో 87.60 లక్షల ఎకరాలు లక్ష్యంగా కలిగిఉండగా, 2017-18 ఆర్థిక సంవత్సరంలో 81.25 లక్షల ఎకరాలకు తగ్గించాలని నిర్ణయించడం వల్ల వాటి ఉత్పత్తి లక్ష్యాల్లోకోత పడిందని వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

సెప్టెంబర్ 17న టిటిసి పరీక్ష

హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త: టీటీసీ పరీక్షను సెప్టెంబర్ 17న నిర్వహించనున్నట్లు పరీక్షల నిర్వహణ డైరెక్టర్ ఆర్.సురేందర్‌రెడ్డి తెలిపారు. ఈ ఏడాది వేసవి శిక్షణలో భాగంగా 42 మందికి టెక్నికల్ టీచర్స్ సర్టిఫికేట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. 42 రోజుల పాటు ఈ శిక్షణలో భాగంగా ఫెలయిన విద్యార్థులకు మరోసారి పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పరీక్షను హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్గొండతోపాటు కరీంనగర్ సెంటర్లలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను ఇప్పటికే విడుదల చేశామన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులకు చెందిన హాల్‌టిక్కెట్లను పంపిణీ చేశామని తెలిపారు. తమ అధికారిక వెబ్‌సైట్ నుంచి సెప్టెంబర్ 8వ తేదీ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ పరీక్షల్లో మూడు పేపర్లుంటాయని తెలిపారు. ఇందులో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎడ్యుకేషనల్ ఫిజియాలజీ, స్కూల్ అడ్మినిస్ట్రేషన్, మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు మేథడ్స్ ఆఫ్ టీచింగ్ (జనరల్), మేథడ్స్ ఆఫ్ టీచింగ్ (స్పెషల్) పరీక్షను మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు నిర్వహించనున్నటుల సురేందర్‌రెడ్డి వివరించారు.

భూ సర్వేపై ఏవీ విధి విధానాలు!

- సర్వేలో విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి
- సాగర్ ఆయకట్టును కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే
- మీడియాతో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త: తెలంగాణలోని సాగర్ ఆయకట్టును కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. కృష్ణానది నీళ్ల తెలంగాణ రాష్ట్రానికి అందని దుస్థితి నెలకొందన్నారు. ఎగువను న్న కర్ణాటక విచ్చలవిడిగా నిర్మించిన ప్రాజెక్టుల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. ఈ విషయంలో కేంద్రం జోక్యం అవసరమన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ఒత్తిడి చేయాల్సిన అవసరముందని ఆయన వివరి ంచారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో గురువారం కార్యవర్గ సమావేశం జరిగింది. సీపీఎం ఎమ్మెల్యే సున్నం రాజయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర నాయకుడు బి.వెంకట్‌లతో కలిసి తమ్మినేని మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర భూ సర్వేకు సిద్ధమవుతుండడం మంచి పరిణామమే అయినా రాష్ట్రంలో వందల, వేల ఎకరాలు కబ్జాకు గురవుతున్నా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో భూ దందాలు బంద్ కావాలని పదే పదే చెప్తున్న ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కబ్జాదారులను వదిలిపెట్టమని, వారిపై కఠినంగా వ్యవహరిస్తామంటూ పదే పదే ప్రకటనలు చేస్తున్న సీఎం ఇప్పటి వరకు ఒక ఎకరం భూమిని కూడా స్వాధీనం చేసుకోలేదని ఎద్దేవా చేశారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో రాంకీ సంస్థ రైతులను మాయచేసిన విషయాన్ని తమ్మినేని గుర్తు చే శారు. రైతులకు చెందిన 150 ఎకరాల భూమిని బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని తెలిపారు. రైతుల నుంచి మూడున్నర లక్షల వరకు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్లలో మాత్రం తొమ్మిదిన్నర లక్షలుగా చూపించారన్నా రు. అదే భూములపై సదరు సంస్థ ఎకరాకు 35 లక్షల చొప్పున అప్పులు తెచ్చుకుందని వివరించారు. దీనికి సంబంధించి ఆదాయపు పన్ను శాఖ రైతులకు నోటీసులివ్వడంతో ఈ విషయం వెలుగుచూసిందన్నారు. దీంతో నాలు క్కరుచుకున్న సంస్థ ఎండీ గౌతమ్‌రెడ్డి తమకు భూమిలమ్మిన ఏజంట్లు మోసం చేశారని... మూడు నెలల్లో రైతులకు భూములను తిరిగి ఇస్తామని రాతపూర్వకంగా తెలిపారు. ఈ తతంగంపై సీసీఎల్, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

కృష్ణా జలాలపై సీఎం కేసీఆర్ స్పందించాలిః జూలకంటి

బచావత్ ట్రిబునల్‌కు భిన్నంగా కర్ణాటక, మహారాష్ట్రలు కృషాన నీటిని వాడుకుంటున్నాయని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. ఆయా రాష్ట్రాలు అక్రమంగా ప్రాజెక్టులు నిర్మించడం వల్ల ఇప్పటివరకు సాగర్‌తోపాటు శ్రీశైలానికి ఒక చుక్క నీరు రాలేదన్నారు. కృష్ణానది జలాలను ఏకపక్షంగా ఆయా రాష్ట్రాలు వినియోగించుకుంటున్న నేపథ్యంలో ఈ అంశంపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పందించాలన్నారు. అల్మట్టిలో నీటిని అవస రానికంటే ఎక్కువగా నిల్వ చేస్తున్న కర్ణాటక దిగువనున్న శ్రీశైలం, నాగార్జునసాగర్‌కు నీటిని నీటిని విడుదల చేయడం లేదన్నారు. దీంతో సాగర్ ఆయకట్టు పరిధిలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశా రు. సాగర్ పరివాహక ప్రాంతాలైన మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వ్యవసాయం పెను ప్రమాదంలో పడిందన్నారు. హైదరాబాద్‌కు మంచినీటి సమస్య తెలత్తనుందన్నారు.

టి-శాక్స్ బాధ్యతలనుంచి జాన్‌బాబు తొలగింపు

హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి (టీ శాక్స్) అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ జాన్‌బాబును ప్రభుత్వం ఆ బాధ్యతల నుంచి తొలగించింది. ఆయన స్థానంలో జాతీయ ఆరోగ్య మిషన్‌లో (ఎన్‌హెచ్‌ఎం) అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి రాజశేఖర్‌ను నియమించింది. ఇప్పటి వరకు టీ శాక్స్ ఏపీడీగా బాధ్యతలు నిర్వర్తించిన జాన్‌బాబు వ్యవహార శైలి ఇటీవలి కాలంలో వివాదాస్పదంగా తయారైంది. రాష్ట్రంలో ఎయిడ్స్ నియంత్రణ, ఈ వైరస్ బారిన పడిన వారికి చికిత్స అందించేందుకుగాను టీ ఎన్జీలకు కేంద్రం నుంచి విడుదలయ్యే నిధులను మంజూరు చేసేందుకు భారీ స్థాయిలో కమిషన్లు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఎన్జీవోల నిర్వాహకులు కేంద్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి అధికారులకు సైతం ఫిర్యాదు చేశారు. ఇక ఎయిడ్స్ నియంత్రణకు సంబంధించి ఎలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోవడం, కింది స్థాయి ఉద్యోగులను వేధించడం వంటి ఆరోపణలను సైతం ఆయన ఎదుర్కొన్నారు. తన పరిధిలో ఖాళీల భర్తీకి సంబంధించి ఒక వైద్యుని వద్ద రూ. 70 వేలు లంచంగా తీసుకుని ఆ తరువాత అతనికి ఇస్తానన్న ఉద్యోగం ఇవ్వకపోవడంతో సదరు వైద్యుడు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రికి ఫిర్యాదు చేసే వరకు వ్యవహారం వెళ్లింది. ఇక లెప్రసీ విభాగం అధికారిగా సైతం పనిచేస్తున్న జాన్‌బాబు ఆ విభాగాన్ని పూర్తిగా విస్మరించారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో పాటు ఆయన కుటుంబ అవసరాల కోసం ప్రభుత్వం కేటాయించిన అధికారిక వాహనాలను వినియోగిస్తున్నారని సాక్ష్యాధారాలతో సహా ఓ ఉద్యోగి టీ శాక్స్ పీడీ, మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ వివాదాల నేపథ్యంలో ప్రభుత్వం జాన్‌బాబును టీ శాక్స్ ఏపీడీ బాధ్యతల నుంచి తొలగించి లెప్రసీ విభాగానికే పరిమితం చేసింది.

మరో 15 ఆలయాలకు పాలక మండళ్ల నియామకం

హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త: రాష్ట్రంలోని వివిధ ఆలయాలకు పాలక మండలి సభ్యులను నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం మరో 15 ఆలయాలకు పాలక మండళ్లను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. తాజాగా, పాలక మండళ్లను ఏర్పాటు చేసిన దేవాలయాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంగపేట మండలం మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనరసింహస్వామి, మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం శ్రీసత్యనారాయణస్వామి, నిజామాబాద్ పట్టణంలోని శ్రీనీలకంఠేశ్వరస్వామి ఉన్నాయి. అలాగే, జంట నగరాల్లోని సికింద్రాబాద్‌లోని ద్వారకనగర్ శ్రీహనుమాన్ దేవాలయం, హైదరాబాద్ పోచమ్మబస్తీ శ్రీహనుమాన్ శివసాయి బాబా ఆలయం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మారుతీనగర్ శ్రీఆంజనేయస్వామి దేవ స్థానం, ఈసీఐఎల్ ఎక్స్‌రోడ్ కమలానగర్ శ్రీలింగేశ్వర స్వామి దేవాలయం, కామారెడ్డి జిల్లా మాచారెడ్డి శ్రీవీరహనుమాన్ దేవాలయం, వెంకటేశ్వరస్వామి, చుక్కాపూర్ శ్రీఆంజనేయస్వామి దేవాలయం, నిజామాబాద్ జిల్లా వేల్పూరు మండలం అంక్సా పూర్ శ్రీసంతమల్లన్న ఆలయం, మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట మండలం ఎక్లాస్‌పూర్ శ్రీబాలాజీ స్వామి దేవాలయం, వరంగల్ రూరల్ జిల్లా పరకాల మండలం మల్లక్కపేట శ్రీభక్తాంజ నేయస్వామి దేవస్థానం, రంగారెడ్డి జిల్ల హత్నూర మండలం షేర్‌ఖాన్‌పేట శ్రీపలుగుమీది నల్ల పోచమ్మ ఆలయం, రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం అమ్మపల్లి శ్రీసీతారామచంద్రస్వామి ఆల యాలకు నూతన పాలక మండలి సభ్యులను నియ మిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

తెలంగాణ బ్రాహ్మణ పరిషత్‌కు రూ. 25 కోట్లు మంజూరు

హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త: రాష్ట్రంలోని బ్రాహ్మణ సామాజిక వర్గానికి చేయూత అందించేందుకు ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు ప్రభుత్వం రూ. 25 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీపీ ఆచార్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిషత్ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి చైర్మన్ అభ్యర్థన మేరకు ఈ నిధులను విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని వెనుకబడ్డ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారిని విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో ఆదుకోవడానికి, ఆర్థికంగా చేయూతనందించడానికి గాను సంక్షేమ పరిషత్‌ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం ప్రతీ ఏటా రూ. 100 కోట్లను కేటాయించనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి త్రైమాసికానికి సంబంధించి ఇప్పటికే రూ. 25 కోట్లు మంజూరు చేయగా పరిషత్ పలు కార్యక్రమాల నిర్వహణకు గాను ఈ మొత్తాన్ని ఖర్చు చేసింది. తాజాగా, రెండో త్రైమాసికానికి సంబంధించి మరో రూ. 25 కోట్లను విడుదల చేస్తున్నట్లు గురువారం జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొన్నారు.

తెలంగాణను అడ్డుకున్న శక్తులతో కోదండరాం వేదికలు పంచుకుంటున్నారు: ఎంపి బాల్క సుమన్

హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త: తెలంగాణను అడ్డుకున్న శక్తులతో కోదండరాం వేదికలు పంచుకుంటున్నారనీ, అభివృద్ధిని అడ్డుకునే వారెవరైనా తెలంగాణ ద్రోహులేనని, అది కోదండరాం కావచ్చు..కొండమీది గోపయ్య కావచ్చని టిఆర్ఎస్ ఎంపీ బాల్క సుమన్ ధ్వజమెత్తారు. కోదండరాం కోదండరాంగ్‌గా మారారని ఆయన ఎద్దేవా చేశారు. కోదండరాం ఏజెండా ఏమిలో ఇప్పటికే అర్థమైందనీ, తెలంగాణలో ప్రజాస్వామ్యం లేకుండా కోదండరాం యాత్రలు చేస్తూ ప్రభుత్వంపై విమర్శలు చేసే వారా అని ఆయన ప్రశ్నించారు. బుధవారం పెద్దపల్లిలో కాళేశ్వరం ప్రాజెక్టుపై జరిగిన ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేత శ్రీధర్‌బాబు ప్రయత్నించారని సుమన్ ఆరోపించారు. ఈప్రాజెక్టును అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ విశ్వప్రయత్నం చేస్తుందన్నారు ప్రజలు స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్త పరిచేందుకు అభిప్రాయ సేకరణ వీలు కల్పిస్తోందన్నారు. కాంగ్రెస్ నేతల వైఖరిని టిఆర్ఎస్ ఖండిస్తుందన్నారు. తెలంగాణ రైతులు పచ్చగా ఉండటం కాంగ్రెస్‌కు ఇష్టంలేదన్నారు. మహారాష్ట్రలోని కాంగ్రెస్ నేతలతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు అందోళన చేయించారని విమర్శించారు కాళేశ్వరం ప్రాజెక్టుపై గత 6నెలల్లో దుష్ట కాంగ్రెస్ నేతలు 36 కేసులు వేశారని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు లైఫ్‌లైన్..జీవధార అని సమన్ అభివర్ణించారు. పోతిరెడ్డిపాడుద్వారా రాయలసీమకు నీళ్లు తరలించుకుపోతుంటే వైఎస్ వంచన చేరిన ద్రోహులు తెలంగాణ కాంగ్రెస్ నాయకులని ఆయన ఆరోపిం చారు. కాంగ్రెస్ నేతలు అడ్డుకోవడం వల్లనే ఈప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమవుతోందన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాళేశ్వరం నిరి ్మసామని..తెలంగాణను సస్యశ్యామలం చేస్తామని..హైదరాబాద్ మొత్తానికి తాగునీటిని సరఫరా చేస్తామని సమన్ ధీమావ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ భానుప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ నేతలను ఇంకా ఆంధ్రా నేతలే నడిపిస్తున్నారనీ అనుమానం కలుగుతోందన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు ద్రోహం చేసిన నేతలే ఇపుడు ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రదర్శించిన చిత్తశుద్దినే ప్రాజెక్టుల నిర్మాణం సందర్భంగా కేసిఆర్ ప్రదరి ్శస్తున్నారనీ ఆయన పేర్కొన్నారు.

దివ్యశక్తి ప్రదాత గణపతి



గణపతి సృష్టికి ముందు, సృష్టి తర్వాత ప్రళయానంతరం కూడా సత్య స్వరూపుడై ప్రకాశించేవాడు. లక్ష్మీగణపతిగా, విద్యాగణపతిగా, సిద్ధిగణపతిగా, తాండవగణపతిగా, సింధూర గణపతిగా, ఏకదంతునిగా అనేకానేక ప్రకాశములతో భక్తులను అనుగ్రహిస్తాడు. ఆయనను స్మరిస్తే, ధ్యానిస్తే, పూజిస్తే సర్వారిష్టాలు తొలగి సర్వజయాలు కలుగుతాయి. 'ఆదౌ పూజ్యోగణాధిపః' సర్వకార్యములందు తొలిపూజలందువాడు. అట్టి గణపతి సంపూర్ణ వివరణలు అవతార ప్రాశస్త్యం గణేశపురాణమందు నిర్దేశించబడింది. బ్రహ్మాండమునకు ప్రధాన దేవతగా వెలుగొందినవాడే గణపతి. గణానాంపతి 'గణపతి' అని వ్యుత్పత్తి, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల మహదాది తత్త్వాలకు ఆయన అధిపతి కాబట్టి గణపతి అయ్యాడు. సమస్త చేతన, అచేతన వర్గాలకు ఆయనే అధిపతి. ప్రతి కార్యారంభంలోనూ విఘ్నేశ్వరపూజ జరుపుతూనే వున్నా భాద్రపద శుద్ధ చవితినాడు వినాయకుని ప్రత్యేకంగా పూజించడంలో ప్రత్యేకత ఆరోజు వినాయకుడు జన్మించడమేగాక ఆనాడే ఆయనకు విఘ్నరాజత్వం సంప్రాప్తించడం, అందువల్ల వినాయక చవితి విశిష్ట పర్వదినంగా వినుతికెక్కింది. గణపతి ఆరాధనకు సంబంధించిన ఆధ్యాత్మిక వివరాలు అనేకం మన పురాణాలలో వేదవాఙ్మయంలో నిక్షిప్తం చేయబడ్డాయి. వేదాలలో వర్ణితమైన విఘ్ననాయకుని దైవత్వం పురాణాలలో శాఖోపశాఖలుగా విస్తరించి వికాసం పొందింది. పదార్థాన్ని పెంచి పోషించి ప్రసాదించే పురాణాలు ప్రామాణికంగా పరిగణించబడు తున్నాయి. గణపతి జన్మ గురించి అనేక పురాణగాథలు ఉన్నాయి. స్కంధ, వామన, పద్మపురాణాలు, శివరహస్యం, తైత్తిరీయోపనిషత్తు గణపతి గజ ముఖుడుగానే జన్మించినట్లు చెబుతున్నాయి. శివపురాణం, వరాహపురాణం, బ్రహ్మవైవర్తపురాణాల్లో గణపతి జన్మకు సంబంధించి విచిత్రమైన గాథ ఎన్నో ఉన్నాయి. బౌద్ధంలోనూ గణపతి ఆరాధన ఉంది. బుద్ధుడికి వినాయకుడు అనే పేరు ఉంది. గణపతికి ఎలకే కాకుండా నెమలి, సింహం, సర్పం కూడా వాహనాలు అని ముద్గల పురానం పేర్కొన్నది. మాత్సర్యానికి సింహం, అహంకారానికి నెమలి, మమకారానికి సర్పం, లోభి మోహాలకు ఎలుక విధ్వంసకారులు సంకేతిస్తారు. సుందర సుగంధ పుష్పపత్రాలెన్నో ఉండగా వినాయకుడిని దుర్వాంకురాల (గరిక)తో పూజిస్తేనే సంతుష్టుడవుతాడని అంటారు. వినాయకుడి పూజకు మట్టి విగ్రహాన్ని వాడడం శ్రేష్టం. గంగలోని మట్టితో విగ్రహం చేసి వినాయక చతుర్థినాడు పూజించి మర్నాడు మళ్లీ ఆ గంగలోనే కలపాలి. ఆ విధంగా సంవత్సరానికోసారి గంగాదేవిని గౌరవించుకుంటాననీ గణపతి దేవతలతో అన్నాడట. కనుక మట్టితో చేసిన విగ్రహాన్ని పూజిస్తేనే కార్యసిద్ధి. చవితి మర్నాడు శుక్ర లేక మంగళవారం అయితే మాత్రం రెండోరోజు కాకుండా మూడోరోజు స్వామిని నిమజ్జనం చేయాలి. వినాయకుని పూజతో ధ్యనమ్, అవాహనమ్, పంచామృతస్నానమే, క్షీరసమర్పణ, దధి సమర్పణ, ఆజ్యసమర్పణ, శర్కర సమర్పణ, ఫలోదక సమర్పణ, వస్త్ర సమర్పణ, యజ్ఞోపతీత సమర్పణ, గంధసమర్పణ, ఆభరణ సింధూర సమర్పణ, రక్తాక్షి సమర్పణ, ధూపసమర్పణ దీప సమర్పణ, దక్షిణ సమర్పణ, ఫల సమర్పణ, తాంబూల సమర్పణ, దక్షిణ సమర్పణ చేయాలి. తరువాత నీరాజన, మంత్ర పుష్ప సమర్పణానంతరం వాయనం ఇచ్చి అనంతరం ఉద్వాసన చెప్పి, ఆచమనం చేస్తారు. సూర్యుడు నమస్కారప్రియుడు, విష్ణువు అలంకార ప్రియుడు గణపతి తర్పణ ప్రియుడు మహాగణపతికి ప్రియమైన చతురావృత్త తర్పణం అనుష్టించడం వల్ల ఆయుష్షు, బుద్ధి, యశస్సు, కవిత్వం, ఐశ్వర్యం, బలం, భుక్తి, ముక్తి, యుక్తి చేకూరుతాయి. బాహ్య సౌందర్యం కన్నా ఆత్మ సౌందర్యమే మిన్నయని గణేశుని రూపం బోధిస్తుంది. భూప్రదక్షిణం ముందుగా చేసిన వాళ్లకు గజాధిపత్యం ఇస్తానని పరమేశ్వరుడనగా తల్లిదండ్రులకు ప్రదక్షిణం చేసి భూప్రదక్షిణ ఫలాన్ని పొంది గజాధిపతి అయ్యాడు. ఇది ఆయన సూక్ష్మ దృష్టికి తార్కాణం. ఏపండక్కి లేనటువంటి చిన్న బెదిరింపులాంటి విశేషం ఉంది వినాయక చవితికి, వినాయకుడికి పూజ చేసుకొని వ్రతకథ చదివి లేక విని అక్షింతలు తలపై వేసుకోక పోయినట్లయితే రాత్రి చంద్రుడిని చూస్తే నీలాపనిందలు కలుగునని ఆయన నమ్మకం. నిజంగా దైవభక్తి ఉన్నా లేకపోయినా ప్రతి ఆది వినాయక చవితికి ఆబాలగోపాలం పూజ చేస్తారు. వినాయక చవితికి మనం చేసే పూజలో నమ్మకమే కాదు. ఆరోగ్య సూత్రాలు కూడా ఉన్నాయి. మామూలుగా ఏ దేవుడినైనా పువ్వులతోనే పూజిస్తాం. వినాయకుడిని పువ్వులతో పాటు పత్రాలతో పూజిస్తాం. వినాయకుని మండపానికి కట్టి పాలవెల్లికి నేరేడు, మారేడు, సీతాఫల, జామ వంటి కాయలే కాక మొక్కజొన్న వంటివి కూడా వేలాడదీస్తాం. అలాగే, మనం పూజ చేసే ఆకులు, పత్ర మొదలైనవి కూడా ఆరోగ్యప్రదమైనవే. వాటి నుంచి వచ్చే ఒక విధమైన వాసన (సువాసన)తో శ్వాససంబంధమైన వ్యాధులు నయమవుతాయి. విఘ్నేశ్వరుని పూజించడానికి మనం పాటించే నియమనిష్టలు కూడా మనకు ఆరోగ్యాన్ని చేకూర్చేవే. గణపతికి నువ్వులతో కూడిన లడ్డులంటే కూడా ఎంతో ఇష్టమట. ఆంజనేయుడిలాగే, విఘ్నేశ్వరుడికి కూడా సింధూరం అంటే ఇష్టం. దాంతో పూజిస్తే కోరిన కోర్కెలన్నీ నెరవేరతాయని ప్రతీతి.

ప్రథమ దేవుడు. ప్రధాన దేవుడు గణపతి. ఏ కార్యానికైనా అది భౌతికరంగం కావచ్చు, ఆధ్యాత్మిక సాధన కావచ్చు. వాటి అవరోధాలను తొలగించి సిద్ధినీ, బుద్ధి (సమృద్ధి)నీ ప్రసాదించే దివ్యశక్తినే 'గణపతి'గా ఉపాసించడం వేదప్రదాయం. గణపతి తన శక్తులతో యజ్ఞశాలానికి విచ్చేసి, అఖండైశ్వర్యాలను ప్రసాదించే దైవ'మని' గణానాం త్వా...' అనే ప్రధాన వేదమంత్రానికి ఆంతర్యం. యజ్ఞం లోకకళ్యాణ కృత్యం. ఆ యుగాదులలో ఆరాధించే దేవతాగణానికీ, మంత్ర సమూహానికీ, యజ్ఞికుల బృందానికీ ప్రభువై ఫలప్రదాతమై అనుగ్రహించే పరమేశ్వర స్వరూపమే గణపతి, వేదమంత్రాలకు 'ప్రణవం' (ఓంకారం) ఆదిగా ఉన్నప్పుడే ఆమంత్రం శక్తిమంతమవుతుంది. మంత్రాలకు పతివంటిది ఓంకారం. మంత్రాలే గణాలు, ఓంకారమే గణపతి.

నేడు వినాయక చవితి





- వనిత విజయకుమార్ ద్యాప

చీరల అందాల జిలుగులు

వినాయకచవితి, దసరా సంబరాలు ఆరంభమయ్యాయి. ఈ పండుగలు పట్టు, సిల్క్ వంటి చీరలకు వేదిక అంటే ఆశ్చర్యపోనక్కర్లేదేమో. ఎందుకంటే ఈరోజుల్లో మహిళలు దేవాలయాలకు పట్టుచీరలతో వెళ్తుంటారు. అలాంటి మగువల కోసం కొన్ని లేటెస్ట్ పట్టుచీరల డిజైన్లు...







'మట్టి' వినాయకా! ముద్దు గణపయ్యా!

ఓంకారరూపా! వేద విద్యాస్వరూపా!
ఆదిదంపతుల గారాల ముద్దుపట్టి!
భాద్రపద శుద్ధ చవితిని భక్తుల బ్రోవగా
భువికి వేగరావయ్యా! వరసిద్ధి వినాయకా!

పసుపుపీటనే బంగారు పీఠముగా పరిచి,
పాలవెల్లియే పసిడి పందరిగా మలచి,
పత్రపుష్పాలతో గొడుగుపట్టి పూజించు
బాలలకు విద్యాబుద్ధులొసగుమా! విఘ్నరాజా!

మహర్షులు 'ప్రకృతికి మట్టి'యే మూలమనగ
'మట్టి వినాయక' పూజయే శ్రేష్ఠము కాగ,
'పర్యావరణ' పరామార్థాన్ని కూడా భావించి
పూజించు భక్తుల బ్రోవుమో! శ్రీగణాధిపా!

'గరిక పూజ'కే గంపెడు వరాలిచ్చు చల్లనయ్యా
'మూడు గుంజిళ్లు'కే మురిసేటి బొజ్జగణపయ్య
బియ్యపుండ్రాళ్లకే -ఉబ్బిపోయే ఏకదంతయ్య
సిరిసంపదలతో వర్ధిల్ల దీవించుమో 'ఫాలచంద్రా'

'తెలుగుభాషా' జయపతాక రెపరెపలాడగ,
రైతన్నల హృదయాల ఆనందసుధలు చిందగ,
హరిత 'కవితా పత్రపూజ'ను కూర్మితో గ్రహించి,
ప్రజాళినెల్ల చల్లగా దీవించుమా 'ముద్దుగణపయ్యా!'

- కల్యాణశ్రీ
జంధ్యాల వేంకటరామశాస్త్రి

21 పత్రాలతో పూజ

**శుక్లాం బరధరం విష్ణుం
శశివర్ణం చతుర్భుజం।
ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ
విఘ్నోప శాన్తయే॥**



ఏ పూజ ప్రారంభించినా మొదట విఘ్నేశ్వరుడిని ఆరాధించడం ఆనవాయితి. ప్రతి దేవతా పూజకు ముందుగా గణపతిని పూజిస్తాం. ఈ రోజు వినాయక చవితి. వినాయకుడిని ఎన్ని రకాల పుష్పాలతో పూజించినా ఆయన పూజలో 21 పత్రాలు వుండాలి. ఈ రోజు ప్రత్యేకంగా అన్ని 21 పత్రాలతో పూజించడంలో ఎన్నో ఆరోగ్య సూత్రాలున్నాయి.

పత్రి పూజ-ఆరోగ్య రహస్యాలు: శ్రావణం, భాద్రపదంలో వర్షాలు కురవడం వల్ల ప్రకృతి పచ్చగా కళకళలాడుతుంటుంది. ఈ సమయంలో లభించే పత్రాలను తుంచి, గణపతిని పూజించే సమయంలో తొమ్మిది రోజులు వాటిని తాకటం వల్ల, వాటి వాసన వల్ల ఆరోగ్యం చేకూరు తుందని అంటారు. కనుకనే ఇలాంటి విశేష సమయాల్లోనైనా చక్కగా అరటి, మోదుగ మొదలయిన ఆకుల్లో భోజనం చేయడం పరిపాటిగా మారింది. వినాయకుడికి సమర్పించవలసిన 21 పత్రాల గురించి తెలుసుకుందాం.

మాచీ పత్రం: ఇది అన్ని ప్రాంతాల్లో లభిస్తుంది. కుష్టు, బొల్లి వ్యాధులను తగ్గించి, దాహాన్ని తీరు స్తుంది. ఆకులను కొద్దిసేపు కళ్లపై పెట్టుకుంటే కంటి దోషాలు తగ్గుతాయి.

బృహతీపత్రం: దీనిని వాకుడాకు అంటారు. ఇందులో తెలుపు, నీలి రంగు పూలు పూసే ఆకులుంటాయి. కఫాన్ని, వాతాన్ని తగ్గిస్తుంది. దీని రసాన్ని చర్మ వ్యాధులకు ఉపయోగిస్తారు. ఆకలిని పెంచుతుంది.

బిల్వ పత్రం: దీనికి మరో పేరు మారేడు. పరమేశ్వరునికి అత్యంత ప్రీతి పాత్రమైంది. దీని పసరు శరీరానికి రాసుకుని స్నానం చేస్తే దురద, గజ్జి వంటి రోగాలు తగ్గుతాయి.

దూర్వాయుగ్మం: దూర్వాయుగ్మం అంటే గరికి. ఏది వున్నా లేకపోయినా గరిక లేకుండా వినాయకుడి పూజ పూర్తి కాదు. గరిక అంటే ఆయనకు అంత ప్రీతి. వినాయక చవితి రోజే కాకుండా ఎప్పుడైనా వినాయకునికి గరికతో పూజించవచ్చు. దత్తూర అనగా ఉమ్మెత్త మొక్క. ఇది వర్షాకాలంలో మాత్రమే వస్తుంది. ఇందులో నల్ల ఉమ్మెత్త, తెల్ల ఉమ్మెత్త అని రెండు రకాలున్నాయి. ఎలుక కాటు విషాన్ని హరిస్తుంది. దీని ఆకులు, గింజలు, వేళ్ల అన్నిట్లోనూ ఔషధగుణాలున్నాయి.

బదరీ పత్రం: రేగు అనగా రేగు చెట్టు. దీని ఆకులను పుండ్లకు కడితే త్వరగా తగ్గిపోతాయి. రేగు ఆకులను రోజుకు ఒకటి/రెండు చొప్పున 20 రోజులు తింటే వీర్యవృద్ధి కలుగుతుంది. రేగుపళ్లు తింటే జీర్ణశక్తి పెరుగుతుంది. బదరీపత్రం వల్ల గాత్ర శుద్ధి జరుగుతుంది. ఎముకలకు బలం చేకూరుతుంది. తులసి మొక్క లేని హిందువుల ఇల్లు ఉండదు. తులసిని పూజిస్తే సర్వదేవతలను, అన్ని వేదాలను, అన్ని తీర్థాలను సేవించినట్లే. ఇందులో లక్ష్మి, కృష్ణ, రామ అని రకాలున్నాయి. లక్ష్మి, తులసి కలిసి వున్న మొక్కలను రోజూ పూజించడం మంచిది.

మామిడి ఆకు: శుభకార్య సమయాల్లో మామిడి తోరణాలతో పని ప్రారంభిస్తాం. లేత మామిడి ఆకులను, లేతకాడలను నమిలితే నోటి పూతలు, చిగుళ్ల బాధలు తగ్గుతాయి. నోటి దుర్వాసన పోతుంది. మామిడికాయ రక్తదోషాన్ని హరిస్తుంది.

గన్నేరు ఆకు: దీని ఆకులు కుష్టు, దురదను తగ్గిస్తాయి. గన్నేరు ఆకు పసరు తలలోని చుండ్రును నివాస్తుంది. దీని వేరు బెరడు మానిని పుండ్లకు కట్టుగా కడతారు. ఇందులో తెల్లగన్నేరు, ఎర్ర గన్నేరు, బిళ్ల గన్నేరు రకాలున్నాయి. గన్నేరు పూలు సంవత్సరం పొడవునా పూస్తాయి. ❐

వార్తాఫలం

- **మేషం:** కుటుంబ సమస్యలు, ప్రమోషన్స్, విద్యాభంగం, దుస్సంఘటనలకు అవకాశం. ఆరోగ్యపరంగా కొన్ని సమస్యలకు వచ్చినా కుటుంబ సభ్యుల సహకారంతో వీటన్నింటిలో నుంచి బయటపడతారు.
- **వృషభం:** వృత్తియందు ధనవృద్ధి, రుణాలు తీర్చుట. వ్యాపారమందు లాభాలను పొందుతారు. ఉమ్మడి కుటుంబ సభ్యుల మధ్య సమస్యలకు అవకాశం. శ్రమకు తగిన ప్రతిఫలం కనబడుతుంది.
- **మిథునం:** రాజభయాలు, వృత్తియందు ధనవ్యయం. ఆరోగ్యం బాగుంటుంది. గౌరవం పొందుతారు. సమస్యలకు అవకాశం. వృద్ధులను దర్శిస్తారు. సుఖంగా గడుపుతారు. దూరప్రాంతాలకు ప్రయాణం చేస్తారు.
- **కర్కాటకం:** వృత్తి వ్యవహారాలయందు సామాన్య ధనలాభాలను పొందుతారు. సౌఖ్యంగా ఉంటారు. సుఖము, విద్యార్థులకు అధిక శ్రమకు అవకాశం. ఆరోగ్య ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు.
- **సింహం:** ధనప్రాప్తి, వృత్తియందు ధనవ్యయం. అనుకున్నది సాధించలేకపోవటం మిమ్మల్ని బాధిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కరస్పాండెన్స్‌లలో సాంకేతిక లోపాలు ఏర్పడకుండా జాగ్రత్తలు వహించడం మంచిది.
- **కన్య: (ఆగస్టు** వృత్తియందు సామాన్య ధనలాభాలను పొందుతారు. ధనవృద్ధి, యోగ్యతలు వృత్తి వ్యాపారాల్లో సామాన్య ధన లాభాలను పొందుతారు. స్థాన చలనం, వ్యతిరేకతలకు అవకాశం. బంధువుల యోగక్షేమాలను తెలుసుకుంటూ ఉండడం మంచిది.
- **తుల:** సామాన్య ధనాదాయంతో గడుపుతారు. వ్యాపారం తగ్గుట. శత్రువులచే కార్యహానికి అవకాశం. ఆరోగ్య సమస్యలకు అవకాశం. కార్యసాఫల్యత, సమాజంలో మీకు ఉన్న గౌరవం మరింతగా పెరుగుతుంది. శుభ కార్యప్రాప్తి, ధనప్రాప్తి.
- **వృశ్చికం:** బంధు సందర్శనాలు, సౌఖ్యం, ఉద్యోగప్రాప్తి. శారీరక మానసిక శ్రమలకు అవకాశం. మిత్రులతో కలహాలకు అవకాశం. కాబట్టి వారితో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండడం మంచిది. సంతానాభివృద్ధి.
- **ధనుస్సు:** శారీరక బాధ, ఉద్యోగ వృత్తిలో కొన్ని బాధలకు అవకాశం. కీర్తి, ప్రమోషన్స్‌కు అవకాశం. వ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. బంధుమిత్రుల నుండి అందిన ఒక సమాచారం ఉపకరిస్తుంది.
- **మకరం:** కుటుంబ సమస్యలకు అవకా శం. వ్యాపారంలో తగ్గుదలకు అవకాశం. కొద్ది అనారోగ్యాలకు, కుటుంబ సమస్యలకు అవకాశం. వ్యాపారంలో నష్టాలతో పాటు, తగ్గుదలకు అవకాశం.
- **కుంభం:** వ్యాపారంలో కొన్ని ఇబ్బందులకు అవకాశం. ధననష్టాలకు అవకాశం. భార్యాబిడ్డలతో వాదాలకు అవకాశం. ఆందోళనలకు, చర్చలకు అవకాశం. వివాహాది సుఖప్రాప్తి, వినోదాల్లో పాల్గొంటారు.
- **మీనం:** దైవబలంతో సమస్యలను పరిష్కరించుకుంటారు. ఏజెన్సీలు, కాంట్రాక్టులకు సంబంధించిన విషయాలలో జాగ్రత్త వహించండి. నిరుద్యోగులు ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.


- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

26-8-2017 శనివారం

వార్తాఫలం

- **మేషం:** ఉద్యోగ సౌఖ్యం, వృత్తియందు ధనలాభాలను పొందుతారు. దేశాంతర వాసుల గోష్ఠి. బంధువులతో చర్చించి కీలక నిర్ణయాలను తీసుకుంటారు. నూతన పరిచయాల వల్ల తెలియని విషయాలను తెలుసుకుంటారు.
- **వృషభం:** హృదయానందం, వ్యాపారమందు ధనలాభాలు. శత్రువుపై విజయాలను పొందుతారు. వాహనాన్ని జాగ్రత్తగా నడపడం మంచిది. మానసిక ఆందోళనలకు అవకాశం. రుణాలు చేస్తారు. శుభవార్తలను వింటారు.
- **మిథునం:** చంచలత్వం, చికాకు, జాయింటు తగాదాలు. సమావేశాలకుగాను ఆహ్వానాలు అందివస్తాయి. యోగా మెడిటేషన్ వంటివి అమితంగా ఆకర్షిస్తాయి. ఆరోగ్యపరంగా స్వల్పమైన ఒడిదుడుకులను ఎదుర్కొనే సూచన.
- **కర్కాటకం:** రుణాల బాధ, సామాజిక సంఘర్షణలకు అవకాశం. సౌఖ్యం, ఉద్యోగప్రాప్తి. మీ ఆలోచనలలో స్వల్పమైన మార్పులు చోటు చేసుకుంటాయి. కొత్త వ్యక్తులు పరిచయమవుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.
- **సింహం:** వృధాధనవ్యయంతో ఇబ్బందులు, వృధాగా సంచరిస్తారు. బంధుమిత్ర కలహాలకు అవకాశం. వాస్తవాలను పరిశీలించి వాటి ప్రాతిపదికగా నిర్ణయాలు తీసుకుంటారు. కొంగ్రొత్త కార్యక్రమాలకు శ్రీకారం.
- **కన్య:** వృత్తి వ్యవహారములందు సామాన్య ధనలాభాలను పొందుతారు. ఉన్నత పదవులకు అవకాశం. కీర్తి, ప్రమోషన్స్ పొందుతారు. విపరీతమైన కోపం, శపథాలు జరిగిపోయిన వాటిని గుర్తు చేసుకుంటారు.
- **తుల:** ధన లాభాలు, విద్యా విజయాలు పొందగలరు. రుణ సంబంధమైన విషయాల నుండి ఊపిరి పీల్చుకోగలుగుతారు. ప్రతిష్ట పెరుగుతుంది. అనూహ్యంగా ఒక సందర్భంలో అవమానాన్ని ఎదుర్కొంటారు.
- **వృశ్చికం:** వృధా సంచారం, డబ్బు కోసం అన్వేషణ. శుభకార్యానుకూలం. అధిక శ్రమలకు అవకాశం. జీవిత భాగస్వామితో సంప్రదింపులు జరిపి ఒక కీలక నిర్ణయాన్ని తీసుకుంటారు.
- **ధనుస్సు:** రుణ బాధలు, కొద్ది అనారోగ్యాలకు అవకాశం. కొన్నిచోట్ల ధనహానికి, ప్రమాదాలకు అవకాశం. మానసిక చంచలత్వం. దీర్ఘకాలిక ఆలోచనల కన్నా వెనువెంటనే తీసుకునే నిర్ణయాల వలన లాభపడతారు. కుటుంబ సభ్యులతో వాగ్వివాదాలకు అవకాశం.
- **మకరం:** స్థాన మార్పులు, బుద్ధి మాంద్యంతో సతమతమవుతారు. ధననష్టాలను అనుభవిస్తారు. వ్యాపారంలో మీ ప్రతిభాపాటవాలను కనబరుస్తారు. వృత్తిలో వృద్ధి ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు చికాకు కలిగిస్తాయి.
- **కుంభం:** ధార్మిక చింతనలు, వృధా వాదోపవాదాలకు అవకాశం. విలాసములు, రుణాలు తీరుస్తారు. టెండర్స్, కాంట్రాక్టర్స్, వర్క్ ఆర్డర్స్ లాభదాయకంగా ఉంటాయి. వ్యసనాలకు దూరంగా ఉండటం చెప్పదగినది.
- **మీనం:** సామాన్యయాత్రలు, సౌఖ్యములు, మనోధైర్యంతో ఉంటారు. వ్యాపారంలో లాభాలు కనబడతాయి. ముఖ్యంగా బ్యాంకింగ్ వ్యవహారాలు ప్రాధాన్యతను సంతరించుకుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్




సెప్టెంబర్ 1న గ్రాండ్ రిలీజ్

'తమ్ముడూ.. నేను జంగిల్ బుక్ సినిమా చూడల. కానీ అందులో పులి నాలాగే ఉంటుందని చాలా మంది చెప్పారు..అది నిజమో కాదో మీరే చెప్పాలి'.. 'మందేసిన మదపుటేనుగునిరా.. క్రష్ ఎవ్రీవన్...' అంటూ డైలాగులతో , 'మావా.. ఏక్ పెగ్గులా.. ' పాటతో నందమూరి బాలకృష్ణ అభిమానులను ఖుషీ చేశారు.. టీజర్,స్టంపర్తఓ 'పైసా వసూల్'పై భారీ అంచనాలు నెలకొనేలా చేశారు దర్శకుడు పూరి జగన్నాధ్.. నిర్మాత వి.ఆనందప్రసాద్ రాజీపడకుండా నిర్మించారని, టీజర్ ,స్టంపర్ చూపించాయి.. భవ్య క్రియేషన్స్ పతాకంపై ఆయన నిర్మించిన చిత్రం సెన్సార్ పూర్తిచేసుకుంది.. సెప్టెంబర్ 1న గ్రాండ్ రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వి.ఆనందప్రసాద్ మాట్లాడారు.. సెన్సార్ బోర్డు యుబై ఎ సర్టిఫికెట్ ఇచ్చిందని అన్నారు.. బాలయ్యగారి అభిమానులుకోరుకునే అంశాలన్నీ పుష్కలంగా ఉన్నాయన్నారు.. ఫుల్ఎనర్జిటిక్ క్యారెక్టర్‌ని బాలయ్యఅద్భుతంగాపోషించారన్నారు.. డూప్‌లేకుండా ఆయన చేసిన యాక్షన్ సీక్వెన్స్ ప్రేక్షకులను థ్రిల్‌కు గురిచేస్తాయన్నారు.. అభిమానులను ఖుషీ చేస్తాయన్నారు.. పూరి జగన్నాధ్‌గారు ఓ కొత్త బాలయ్యను చూపించారన్నారు. అనూప్ రూబెన్స్ ఇచ్చిన పాటలకు మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. .శ్రియ, ముస్కాన్, కైరాదత్ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రంలో నటుడు కబీర్‌బేడీ ప్రత్యేకపాత్రలో కన్పించనున్నారు.



బర్త్‌డేకు ఫస్ట్‌లుక్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న అంశాల్లో ఆయన తర్వాతి చిత్రం ఫస్ట్‌లుక్ ఎపుడు, టైటిల్ ఏంటిరుు అనేవి కూడ ఉన్నాయి.. ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి ఎదురుచూస్తున్న అభిమానుల్ని ఇకపై వెయిట్ చేయించటం ఇష్టంలేని టీం ఫస్ట్‌లుక్ విడుదల తేదీని ప్రకటించేసింది.. సెప్టెంబర్ 2న పవన్ పుట్టినరోజు సందర్భంగాఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేయనున్నారు.. దీంతో ఇప్పటి నుంచి సోషల్ మీడియాలో అభిమానుల కోలాహలం మొదలైంది.. పవన్‌కు బాగా కలిసొచ్చిన దర్శకుడు త్రివిక్రమ్ దర్శకత్వం చేస్తుండటం వలన ఈసినిమా పై భారీ అంచనాలున్నాయి.. ఈచిత్రంతో పవన్ పాత రికార్డులను బద్దలు కొడతారని ఫ్యాన్స్, విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.. హారికా హాసిని క్రియేషన్స్ బ్యానర్ నిర్మిస్తున్న ఈచిత్రం లో కీర్తిసురేష్, అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.



శర్వానంద్. మహానుభావుడు

శర్వానంద్ హీరోగా, మెహరిన్ హీరోయిన్‌గా, దర్శకుడు మారుతి దర్శకత్వంలో యువి క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ, ప్రమోద్‌లు సంయుక్తంగా తెరకెక్కిస్తున్న చిత్రం మహానుభావుడు. ఒక్క సాంగ్ మినహా షూటింగ్ పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం టీజర్‌ని విడుదల చేశారు. హీరోశర్వానంద్ చాలా డిఫరెంట్ కేరెక్టర్‌లో కన్పిస్తున్నారు.. ఇటలీ ఆస్ట్రేలియా, క్రోయోషియా లాంటి విదేశాల్లో , పొలాచ్చి, రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్‌లోని అందమైన లొకేషన్స్‌లో షూటింగ్ జరుపుకుంది.. పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం తెరకెక్కింది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి విజయదశమి సందర్భంగా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లా డారు.. శర్వానంద్ హీరోగా మూడవ చిత్రం మహానుభావుడు అన్నారు.. గురువారం నుంచి డబ్బింగ్ జరుపుకుంటున్నామని తెలిపారు. శర్వానంద్‌కు మంచి చిత్రంగా ఇది నిలుస్తుందని అన్నారు.. ఇవాళ విడుదలైన టీజర్ అందర్నీ ఆకట్టుకుందని అన్నారు. శర్వానంద్ చాలా బాగా చేశాడని, ఫుల్ కామెడీ ఉంటుందన్నారు..



మళ్లీ అగ్రపీఠంవైపు చందమామ

టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ మళ్లీ ఫుల్లు బూమ్‌లోకి వచ్చేసింది.. ఎన్టీఆర్‌తో చేసిన టెంపర్ సక్సెస్‌సాధించినా.. ఒకపుడు టాప్ హీరోయిన్‌గా వెలగిపోయిన కాజల్‌కు మాత్రం కాలం కలిసి రాలేదు.. తర్వాత చిరు 150 చిత్రంతో టాప్ గేర్‌లోకి చేరుకుంది. అక్కడి నుంచి సినిమాల కౌంట్ విషయంలో స్పీడ్ చూపించల్లేదు కానీ, సెలక్షన్ విషయంలో మాత్రం ఆచితూచి వ్యవహరిస్తోంది.. ఇపుడు సౌత్‌అంతా తెగ డిస్కస్ చేసుకుంటున్న మూవీ వివేకం.. ఈసినిమాలో హీరోయిన్ కాజల్ గురించి తెగ మాట్లాడేసుకుంటున్నారు. మళ్లీ రెట్టించిన వేగంతో కాజల్ రేసులోకి వచ్చేసిందని అంటున్నారు.. రీసెంట్‌గా రానాతో నేనే రాజు నేనేమంత్రి చిత్రంలో కూడ కాజల్ బాగా ప్లస్ పాయింట్ అయ్యింది..కాగా కల్యాణ్‌రామ్‌తో ఎమ్మెల్యే చిత్రంలో చేస్తోంది.. నాగార్జున మూవీ రాజుగారి గదిలో కూడ ఓ కీలక పాత్రలో నటించేసింది.. ఈసినిమాల రాసి వాసి చూస్తే కాజల్ మళ్లీ తన అగ్రపీఠాన్ని తిరిగి దక్కించుకుంటుందని అంటున్నారు.

కొత్త కాన్సెప్ట్‌తో 'ప్రాజెక్టు జెడ్'



ఎస్‌కె అబ్దుల్లా సమర్పణలో ఎస్‌బికె ఫిల్మ్ కార్పొరేషన్ నిర్మిస్తున్నచిత్రం ప్రాజెక్ట్ జెడ్.. ఈచిత్రంలో సందీప్ కిషన్, లావణ్యత్రిపాఠి, జాకీష్రాఫ్ తదితరులు నటిస్తున్నారు.. ఈచిత్రానికి దర్శకుడు సివి కుమార్. నిర్మాతలు ఎస్‌కె బషీద్, ఎస్‌కె కరిమున్నీసా. ఈచిత్రం సెప్టెంబర్ రెండో వార ంలో ప్రేక్షకుల ముందుకు రానుంది.. నిర్మాతల్లో ఒకరైన బషీద్ మాట్లాడారు.. ఈచిత్రం సెన్సార్ పూర్తిచేసుకుందని, , సందీప్ డిఫరెంట్ రోల్‌లో నటించాడని అన్నారు. అతని కెరీర్‌లో ఈచిత్రం పెద్దహిట్ అవుతుందని నమ్మకం ఉందన్నారు. చిత్రం కాన్సెప్ట్ కూడ కొత్తగా ఉంటుందన్నారు. మంచి మ్యూజిక్‌కూడ ప్లస్ పాయింట్ అన్నారు. ప్రేక్షకులు డిజప్పా యింట్ అయ్యే మూవీ మాత్రం కాదని, పక్కాగా చెబుతు న్నానని, రాబోయే పది సంవత్స రాల్లో పరిస్థితులు ఎలా ఉంటాయనేది ఈచిత్రం కథ అన్నారు.. త్వరలో ఆడియో వేడుక జరిపి, సెపె ్టంబర్ రెండోవారంలో చిత్రాన్ని విడుదల చేయనున్నామని అన్నారు.

ప్రేమించిన అమ్మాయి మోసం చేస్తే..



రామా రీల్స్ పతాకంపై జాన్ సుధీర్ పూదోట నిర్మాతగా 'ప్రేమిస్తే' భరత్, రుహానిశర్మ , అంతనా రాయ్ హీరో హీరోయిన్లుగా నిర్మిస్తున్న చిత్రం 'మళ్లీ ప్రేమిస్తే'.. సెన్సార్ పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. సెప్టెంబర్ నెలలలో విడుదల చేయటానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.. ప్రేమిస్తే చిత్రం తర్వాత భరత్ చేస్తున్న ప్రేమ కథా చిత్రం . భరత్ తనను ప్రేమించిన అమ్మాయి మోసం చేస్తే తను పడ్డ స్ట్రగుల్‌ని ఎంతో అద్భుతంగా చిత్రీకరించారు దర్శకుడు విజయ్ కురకాల సంగీత దర్శకత్వంలో 5 పాటలనుఎంతో చక్కగా రూపుదిద్దారు.. ప్రేమిస్తే. చిత్రం తర్వాత ఈమళ్లీ ప్రేమిస్తే చిత్రం అంతే ఘన విజయం సాధిస్తుందని చిత్ర నిర్మాత, దర్శకులు ఎంతో నమ్మకంగా ఉన్నామని తెలిపారు.

న్యూఫొటోలుక్: కైరాదత్



'ప్రేమిక' పాటలు విడుదల

ఎస్‌విఎన్‌రావు సమర్పణలో దేశాల ఆర్ట్ మూవీస్ పతాకంపై స్టార్‌లైన్ మూవీస్ నిర్మాణంలో తనీష్, శృతియుగల్ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ప్రేమిక'.నూతన నిర్మాత దేశాల లక్ష్మయ్య నిర్మిస్తుండా, మహేంద్ర దర్శకత్వం వహించారు.. చిత్రం ఆడియో ఇటీవల రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో పలువురు రాజకీయ , సినీ ప్రముఖుల సమక్షంలో జరిగింది. ముఖ్య అతిథులుగా ఎం ఎల్ ఎ రసమయి బాలకృష్ణ, నేను లోకల్ దర్శకుడు త్రినాధ్‌రావు, డ్యాన్స్ మాస్టర్ గణేష్, మన్నెం గోవర్ధన్‌రెడ్డి, కోన లక్ష్మి , పురాణం సతీష్, బుక్కా గోపాల్ , చిన్మయ, ఉమ, వెంకటకృష్ణ , జలగం జగన్ తదితరులు పాల్గొన్నారు. తెలుగు కబాలి ప్రొడ్యూసర్ , గణేష్‌మాస్టర్, త్రినాధ్‌రావులు బిగ్‌సిడిని విడుదల చేశారు.. ఆడియో సిడిలను త్రినాధ్‌రావు చేతులమీదుగా చిత్రం యూనిట్‌కు అందజేశారు.. చిత్ర సమర్పకుడు ఎస్‌విఎన్ రావు మాట్లాడుతూ, లవ్‌అండ్ సెంటిమెంట్‌తో నాచురాలిటీకి అతిదగ్గరలో పల్లెటూరి బ్యాగ్రౌండ్‌లో నడిచే కథలో కొంతమంది అల్లరి చిల్లరగా అమ్మాయిల వెనుకతిరిగే యువకులకు, అమ్మాయిల్ని పెళ్లి చేసుకోవాలంటే ప్రేమిస్తే సరిపోద్ది, అదే అమ్మాయిని పోషించాలంటే సంపాదించాలి అన్ని నిజం తెలుసుకున్న మరుక్షణం వాళ్ల జీవితంలోకి ఎలాంటి సమస్యలు ఎదురయ్యాయి. వాళ్ల ప్రేమలోను , జీవితంలోనూ గెలిచారా? ఓడారా? అన్నది ఈచిత్రంలోని ముఖ్యాం శమన్నారు.హీరో తనీష్ మాటా్లడుతూ, మహేందర్ తనకు కథ చెప్పినపుడు నేను చేయగలనా? అనే సందేహం కల్గిందన్నారు. నా కెరీర్‌కి ఇంత మంచి కథ ఇచ్చినందుకు దర్శకుడు మహేందర్‌రి ,నిర్మాత లక్ష్మయ్యకు ధన్యవాదాలు అన్నారు.



రెగ్యులర్ చిత్రీకరణలో

దిలీప్, శ్రావణి, రాజ్‌బాల, అపర్ణ, బేబీ అక్షర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం తొంగి తొంగి చూడమాకు చందమామ' . హరి వల్లభ ఆర్ట్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. ఎంఎం రెడ్డి నిర్మాత, గురు రాఘవేంద్ర చారిటబుల్‌ట్రస్టు సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.. ఓ వినూత్న ప్రేమకథతో దర్శకుడు ఆనంద్ కానుమోలు ఈచిత్రాన్నిరూపొందిస్తున్నారు.. బస్‌స్టాప్ సాయి, జబర్దస్త్ మహేష్, అప్పారావు, జెమిని సురేష్ ఇతరపాత్రలు పోషిస్తున్నారు.. ప్రేమను వ్యక్తీకరించటంతో అన్ని చిత్రాలు ప్రారంభమవుతాయి.. అయితే ఈసినిమాలో లవ్ ప్రపోజల్ చివరి అంశం.. హీరోహీరోయిన్లు తమ ప్రేమ వ్యక్తీకరించుకోవటమే చిత్రం క్లైమాక్స్.. తొలి షెడ్యూల్ పూర్తయిందని, ప్రసు_తం హైదరాబాద్‌లో రెండో షెడ్యూల్ చిత్రీకరణ జరుపుకుంటున్నట్టు యూనిట్ తెలిపింది. దర్శకుడు ఆనంద్ మాట్లాడారు.. ఒక కాలనీలో జరిగే ప్రేమ కథ ఇది అన్నారు.. ప్రేమకథాచిత్రాల్లో ఓవినూత్నత ప్రయత్నం చేస్తున్నామన్నారు.. తమ మధ్య ఉన్నది ప్రేమ అనే విషయం చివల్లో తెలుసుకుంటారని అన్నారు.. సెప్టెంబర్ తొలివారం నుంచి హైదరాబాద్‌లో రెండోషెడ్యూల్ ప్రారంభిస్తామని , అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి డిసెంబర్‌లో సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.



నీలేకని రాకతో మరికొందరు రాజీనామా చేస్తారా?

ఇన్ఫోసిస్‌లో తాజా పరిణామాలు

ముంబయి, ఆగస్టు 24: ఆధార్‌కార్డుల రూపశిల్పి నందన్ నీలకేని ఇన్ఫోసిస్‌లోకి పునరాగమనం చేస్తున్నట్లు వస్తున్న వార్తలతో మరోసారి ఇన్ఫోసిస్ బోర్డులో తీవ్రస్థాయి చర్చలు జరిగాయి. ఆయన రాకతో ఇన్ఫోసిస్ సమస్యలన్నీ సద్దుమణుగుతాయా అన్నదేప్రస్తుతం తీవ్రచర్చనీయాంశంగా మారింది. అయితే ఆయన రాక మరింత వివాదానికి దారితీసే అవకాశాలున్నట్లు అంచనా. ప్రస్తుతం టెక్ రంగంలో ఇదే చర్చనీయాంశంగా మారింది. నందన్ నీలేకని రీఎంట్రీ నిర్ణయం జరిగిందని ఇప్పటికే పలువురు పేర్కొంటున్నారు. నాన్‌ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అయిన ఆయన కొన్నిరోజుల్లో పదవిని స్వీకరిస్తారని, 2009లో కూడా ఆయన కంపెనీ సిఇఒగా వ్యవహరించి పక్కకు తప్పుకున్నప్పటి నుంచి ఆయన ఎలాంటి అధికారిక స్థానాలను కంపెనీలో కోరుకోలేదు. 12 దేశీయ మ్యూచువల్‌ఫండ్స్ బీమా కంపెనీలు నందన్‌నీలేకని పునరాగమనం చేయాలంటూ బోర్డుకు లేఖ కూడా రాసారు. ప్రస్తుతం పరిస్థితులు చక్కబెట్టేందుకు నీలేకనియే కరెక్ట్ అని చెపుతున్నారు. కొందరు బోర్డు డైరెక్టర్లు ఆయన వస్తే రాజీనామా చేద్దామని సిద్ధంగా ఉన్నట్లు చెపుతున్నారు. ఛైర్మన్ ఆర్.శేషసాయి, డైరెక్టర్లు రూపా కుద్రా, జెఫ్ లెహ్మన్, కో-ఛైర్మన్ రవివెంకటేశన్ కూడా రాజీనామాకు సిద్ధమైనట్లు సంబంధిత వర్గాలు చెప్పాయి. ప్రస్తుతం బోర్డులో ఉండే వారిలో



నారాయణమూర్తి దూరపు బంధువు డిఎన్ ప్రహ్లాద్ ఇటీవలే ఇన్ఫోసిస్ బోర్డులోకి చేరిన డి.సుందరమ్, పునీతా కుమార్ షిన్హాలు మాత్రమే సేఫ్‌జోన్‌లో ఉన్నట్లు తేలింది. నారాయణమూర్తికి నీలేకని సన్నిహితంగా ఉండే బయోకాన్ ఛైర్మన్ కిరణ్ మజుందార్‌షా కూడాబోర్డులోసభ్యురాలిగా ఉంటారో లేదో స్పష్టతలేదు. బుధవారం నీలేకని మూర్తి కూడా సమావేశంఅయ్యారని, ఇన్ఫోసిస్‌లోకి రావడానికి కొంత భరోసాను నీలేకని కోరుతున్నట్లు సంబంధిత వర్గాలు చెప్పాయి. నీలేకని ఛైర్మన్‌షిప్‌లో మూర్తి బోర్డులో చేరే పరిణామాలు జరిగినా ఆశ్చర్యపోనవసరంలేదని కంపెనీ వర్గాలే చెపుతున్నాయి.

రూ.200 నోట్ల విడుదల నేడే!

న్యూఢిల్లీ, ఆగస్టు 24: చిల్లర కష్టాల నుంచి ప్రజలను విముక్తుల్ని చేసేందుకు వీలుగా ఆర్‌బిఐ రూ.100 రూ.500 మధ్యలో రూ.200 నోట్లను విడుదల చేస్తోంది. నకిలీకరెన్సీ నోట్లకు అడ్డుకట్ట వేయడానికి కొత్త రూ.200 నోటు రేపే మార్కెట్‌లోకి వస్తోంది. మహాత్మాగాంధీ కొత్త సిరీస్‌లో వీటిని శుక్రవారం మార్కెట్లలోకి విడుదలచేస్తున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. కరెన్సీ నోటుమార్కెట్‌లో ద్రవ్య సమస్యను రూ.100 నోటుపై పడుతున్న భారాన్ని తగ్గించనుందని ఆర్‌బిఐ తెలిపింది. ఆర్‌బిఐ ఆగస్టు 25న రూ.200 డినామినేషన్ బ్యాంకునోట్లను మహాత్మాగాంధీ కొత్త సిరీస్‌లో మార్కెట్‌కు విడుదలచేస్తుంది. రిజర్వుబ్యాంకు గవర్నర్ ఉర్జిత్‌పటేల్ సంతకం ఉంటుందని ఆర్‌బిఐ వెల్లడించింది. దేశ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలానే ఈ నోట్లను ఆర్‌బిఐ తీసుకొస్తోంది. ఈ నోట్ల ప్రాథమిక రంగు ప్రకాశించే పసుపురంగులో ఉంటుంది చరిత్రలో మొదటిసారి 200నోట్లు మార్కెట్‌కు వస్తున్నాయి. ఆగస్టు చివరిరోజుల్లోను లేదా సెప్టెంబరు మొదటివారంలో ఈకొత్తనోట్లు పూర్తిస్థాయి చెలామణి రానున్నట్లు నివేదికలు అందాయి. నివేదికలకంటే కాస్త ముందస్తుగానే ఆర్‌బిఐ వీటిని మార్కెట్‌లోనికి ప్రవేశపెడుతోంది. అత్యంత కట్టుదిట్టమైన భద్రతాపరమైన ఫీచర్లతో ఈ కొత్తరూ.200 నోటు వస్తోంది. రూ.100, రూ.500 మధ్య మరో కరెన్సీనోటు ఇప్పటివరకూ లేదు. దీనితో రూ.200 నోటు మంచి ఆదరణ పొందుతుందని ఆర్‌బిఐ అంచనావేసింది. అంతేకాక రూ.200నోట్లుఅందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు ఆర్‌బిఐ అన్ని చర్యలు తీసుకుంటున్నది. 200 రూపాయల బ్యాంకు నోట్ల విడుదలకు ఇటు కేంద్రం కూడా బుధవారమే సంకేతాలిచ్చింది. రూ.200 నోట్లను ఆర్‌బిఐ జారీచేస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఆర్థిక శాఖ ఈనోట్ల విడుదలకు ఆమోదం తెలిపిన రెండురోజుల్లోనేవీటిని మార్కెట్‌కు ఆర్‌బిఐ తెస్తోంది. కొత్తనోట్లపై సాంచి స్థూపం, నోట్ల వెనుకవైపు ఉంటుంది. ఇతర నోట్ల తరహాలోనే మహాత్మాగాంధీ చిత్రం, అశోక స్తంభం ఉంటుంది.



మార్కెట్లకు ఫార్మా, ఐటి రంగాల దన్ను

నామమాత్రపు లాభాలతో స్టాక్ మార్కెట్లు

ముంబయి,ఆగస్టు 24: సెన్సెక్స్ అండ్ నిఫ్టీ గురువారం స్వల్పలాభాలతో ముగిసాయి. ఐటి, ఫార్మారంగ స్టాక్స్ మద్దతిస్తే రియాల్టీ, ఎఫ్‌ఎంసిజి రంగాల్లో కొంతమేర అమ్మకాలు పెరగడం, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కాలపరిమితి గురువారం ముగుస్తుండటం ఇందుకు ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించేందుకు దోహదంచేసింది. బెంచ్‌మార్క్ బిఎస్‌ఇ సెన్సెక్స్ 28.05 పాయింట్లు క్షీణించి 31,596.06 పాయింట్లు నమోదయింది. వారంలో లాభాల్లోనే ముగిసింది. ఎన్‌ఎస్‌ఇ సూచి 4.55పాయింట్లు పెరిగి 9857.05 పాయింట్లవద్ద ముగిసింది. రెండు సూచీలు కూడా వరుసగా ఏడో వారం లాభంగా ముగిసింది. శుక్రవారం గణేశ చతుర్థి కారణంగా మార్కెట్లకు శెలవు ప్రకటించారు. బిఎస్‌ఇ విభాగసూచీలపరంగా హెల్త్‌కేర్ సూచీ 2.53శాతం పెరిగింది. ఐటి 0.69 శాతంపెరిగింది. టెక్ సూచి 0.54శాతం, కేపిటల్ గూడ్స్ 0.53శాతం పెరిగాయి. ఇతరత్రా రియాల్టీ సూచి 0.83శాతం దిగజారింది. ఎఫ్‌ఎంసిజి కూడా 0.24శాతం క్షీణించింది. ఆయిల్ అండ్ గ్యాస్ సూచి కూడా 0.12శాతం క్షీణించింది.సెన్సెక్స్‌లో టాప్ ఐదు లాభాలు పొందిన సంస్థల్లో లూపిన్ 3.87శాతం, సన్ ఫార్మా 3.1శాతం, డా.రెడ్డీస్ 2.88శాతం, సిప్లా 2.47శాతం, ఇన్ఫోసిస్ 2.01శాతం లాభపడ్డాయి. సెన్సెక్స్‌లోనష్టాలు సాధించిన సంస్థల్లో అదానిపోర్టులు 1.32శాతం, బజాజ్ ఆటో 1.04శాతం, రిలయన్స్ 0.88శాతం, హెచ్‌డిఎఫ్‌సి 0.73శాతం, హిందూస్థాన్ యూనిలీవర్ 0.72 శాతం చొప్పున నష్టపోయాయి. ఐటిరంగ కంపెనీలు ఇన్ఫోసిస్‌పరంగా లాభాల్లో ముగిసాయి. 2.4శాతం పెరిగింది. సంస్థాగత ఇన్వెస్టర్ల గ్రూప్ ఒకటి ఇన్ఫోసిస్ సిఇఒ నందన్ నీలేకనిని తిరిగి బోర్డులోకి తీసుకురావాలన్న అభిమతం వ్యక్తం చేసింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో మరికొన్నింటిని విలీనంచేసి పెద్దబ్యాంకులుగా మార్చాలన్న కేబినెట్ నిర్ణయంతో ప్రభుత్వరంగ బ్యాంకుల్లో తొలిరోజు పెరిగినా గురువారం ఇన్వెస్టర్లు లాభాలు స్వీకరణకే మొగ్గుచూపించారు. ప్రభుత్వరంగంలోని పంజాబ్‌నేషనల్ బ్యాంకు, అలహాబాద్ బ్యాంకులు 1.5శాతం, 1.8 శాతం చొప్పున దిగజారాయి. అంతకుముందు రోజు వరుసగా 3.4శాతం, 4.7 శాతం చొప్పున పెరిగాయి. ఫార్మారంగంలో సన్ ఫార్మా, లూపిన్ 3.5శాతం చొప్పున పెరిగాయి. బ్రూవరీకంపెనీల షేర్లు కొంతమేర పెరిగాయి. లైసెన్సులు పొందిన సంస్థలకు హైవేపై లిక్కర్‌నిషేధం ఉత్తర్వులు వర్తించవన్న వివరణ రావడంతో యునైటెడ్ స్పిరిట్స్, గ్లోబస్ స్పిరిట్స్ వంటివి ఐదు శాతం 13శాతం చొప్పున పెరిగాయి. సంస్థాగత ఇన్వెస్టర్లు కొనుగోళ్లు ఎక్కువ పెంచారు. 929.84 కోట్లు విలువైన షేర్లను కొనుగోళ్లుచేసినట్లు డిపాజిటరీ గణాంకాలు చెపుతున్నాయి. మార్కెట్లు అక్కడక్కడే తచ్చాడినప్పటికీ చిన్నషేర్లకు డిమాండ్ కనిపించింది. బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్ సూచి 0.8శాతం పుంజుకోగా, స్మాల్‌క్యాప్‌సైతం 0.4శాతం బలపడింది. ట్రేడ్ అయిన మొత్తం షేర్లలో 1432 లాభపడితే 1126 నష్టపోయాయి. మిడ్‌క్యాప్స్‌లో అత్యధిక ఫార్మాషేర్లే లాభపడ్డాయి. వొకార్డ్, దివీస్, బజాజ్ హోల్డింగ్స్, అజంతా, బెర్జర్‌పెయింట్స్, బజాజ్ ఫిన్‌సెర్వ్, గ్లెన్‌మార్క్, 3ఎం ఇండియా, బిఇఎల్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, బయోకాన్, హ్యావెల్స్ తదితర సంస్థలు 2.5 నుంచి 9శాతం వరకూ పెరిగాయి. ఈ వారాంతంలో జాక్సన్‌హోల్‌వద్ద ప్రపంచ కేంద్రబ్యాంకుల ఛీఫ్‌ల వార్షిక సమావేశం జరుగుతున్న నేపథ్యంలో యూరప్ మార్కెట్లు లాభాలతో మొదలయ్యాయి. యుకె, ఫ్రాన్స్,0.3శాతం లాభపడగా జర్మనీ 0.15శాతం బలపడి కదులుతోంది. మెక్సికో బోర్డర్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులు సమకూర్చుకోవడంలో సమస్యలు ఎదురైతే ప్రభుత్వం షట్‌డౌన్ చేపడతామని ప్రెసిడెంట్ ట్రంప్ చేసిన హెచ్చరికల నుంచి ఇన్వెస్టర్లు కేంద్ర బ్యాంకుల సమావేశం వైపు దృష్టి మరల్చినట్లు విశ్లేషకులు చెపుతున్నారు. అమెరికా ఫెడ్ ఛైర్ పర్సన్‌జానెట్ ఎల్లెన్‌ప్రసంగంతో ప్రపంచ వడ్డీరేట్లపై ఒక అవగాహన ఏర్పడే వీలున్నట్లు నిపుణులు చెపుతున్నారు. ప్రపంచ ప్రధాన కరెన్సీల్లోడాలర్ సూచి 0.4శాతం నీరసించి 93.14 పాయింట్లను తాకింది. అమెరికా ట్రెజరీ రాబడులు 2.17శాతం దిగువకు చేరాయి. డాలరు మారకంలో జపాన్ కరెన్సీ యెన్ 108.98కి పెరిగింది. ఈనేపథ్యంలో ప్రస్తుతం ఆసియా స్టాక్ మార్కెట్లలో మిశ్రమ ధోరణులు కనిపిస్తున్నాయి. చైనాజపాన్ ఇండోనేసియా 0.5 శాతంస్థాయిలో బలహీనపడితే తైవాన్, హాంకాంగ్, కొరియా,సింగపూర్ 00.35నుంచి 0.8శాతం వరకూ పెరిగాయి.థాయిలాండ్‌నామమాత్రంగా నష్టపోయింది.



లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
ఆంధ్రాబ్యాంకు	52.30	1.75
లూపిన్	991.75	3.87
జిందాల్‌స్టీల్	135.20	1.62
సన్‌ఫార్మా	483.30	3.10
గ్లెన్‌మార్క్	617.65	2.70
హావెల్స్	488.00	2.41
కోరమండల్	427.20	1.08
రిల్‌ఇన్‌ఫ్రా	480.00	1.07
గ్రాసిమ్	1130.55	1.00
ఇన్ఫోసిస్	912.50	2.01
జెఅండ్‌కెబ్యాంకు	81.20	0.87

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

బాటాఇండియా	666.55	-1.84
మదర్‌సన్‌సుమి	310.20	-1.49
అపోలోటైర్స్	256.60	-1.38
క్రిసిల్	1842.75	-1.32
బ్రిటానియా	4195.50	-1.30
ఇక్రా	3807.00	-1.26
టెక్‌మహీంద్ర	427.25	-0.58
ఎసిసి	1780.45	-1.23
హెచ్‌సిఎల్	867.35	-1.22
ఐడియా	90.05	-0.55
బజాజ్‌ఆటో	2731.85	-1.04

లాంబోర్గిని నుంచి అల్ఫావన్ ఫోన్



న్యూఢిల్లీ, ఆగస్టు 24: ఇటాలియన్ లగ్జరీ కారు తయారీదారు లాంబోర్గిని ప్రపంచ వ్యాప్తంగా మొబైల్ మార్కెట్‌లో తన ఆధిపత్యం కొనసాగించేందుకు వచ్చింది. ఓ కొత్త సూపర్ లగ్జరీ స్మార్ట్‌ఫోన్ లాంబోర్గిని విడుదలచేసింది. అల్ఫావన్ పేరుతో ఈ స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌కు తెచ్చింది. ఈ ఫోన్ ధర సుమారు 1.57 లక్షలరూపాయలు. ఈధరల్లోనే వాట్ ఛార్జీలు కూడా కలిసి ఉన్నాయి. అదనపు కస్టమ్స్ పన్నులను ఇక కొనుగోలుదారులే భరించాలి. లాంబోర్గిని తన సూపర్‌కార్లలో వాడే డెంట్‌రెసిస్టెంట్ లిక్విడ్ అల్లాయ్‌తో అల్ఫావన్‌ను రూపొందించింది. టైటానియం కంటే అల్లాయ్ ఎక్కువ మన్నికైందని కంపెనీ చెపుతున్నది. క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 820 ప్రాసెసర్, 4జబిరామ్, 55 అంగుళాల 2కె అమోలెడ్ డిస్‌ప్లే, 2560వర్సెస్1440 పిక్సెల్‌రిజొల్యూషన్, 20మెగాపిక్సెల్ వెనుక కెమేరా, 8మెగాపిక్సెల్ ముందుకెమేరా, ఫింగర్‌ప్రింట్ సెన్సార్‌వంటివిఉన్నాయి. ఇప్పటికే ఈస్మార్ట్‌ఫోన్ యుకె, యుఎఇలలో కొనుగోలుకు అందుబాటులోకి వచ్చినట్లు అంతర్గత రిపోర్టులు చెపుతున్నాయి. ఈ ఫోన్‌ను ఆన్‌లైన్‌లో విక్రయిస్తారు. దుబాయ్, లండన్ మాల్స్‌లో లగ్జరీ బొటిక్స్ బ్రాండ్ వద్ద కూడా ఇది లభిస్తుంది. ఈఫోన్‌తోపాటు ఇటాలియన్ లెదర్ స్లీవ్‌ఫోన్‌కేసు కూడా కొనుగోలుదారులకు లభిస్తుంది.

శాంసంగ్ నుంచి గెలాక్సీనోట్8



న్యూఢిల్లీ, ఆగస్టు 24: గెలాక్సీనోట్7 విఫలంకావడంతో శాంసంగ్ గెలాక్సీ నోట్8ను బుధవారం రాత్రి విడుదలచేసింది. న్యూయార్క్ వేదికగా స్పెషల్ ఈవెంట్‌లో ఈఫోన్‌ను కంపెనీవిడుదలచేసింది. ఈఫోన్‌ని అన్ని అంశాలకంటే ఎక్కువ శక్తిమంతంగా మెరుగ్గా కంపెనీ తీర్చిదిద్దింది. ఈ గెలాక్సీ నోట్8 ధర రూ.61,500గా తెలుస్తోంది. సెప్టెంబరు, లేదా అక్టోబరులో మార్కెట్‌కువస్తుంది. శాంసంగ్‌కు భారత్ అతిపెద్ద మార్కెట్లలో ఒకటి అని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. గెలాక్సీఎస్8, ఎస్8 ప్లస్ ఫోన్ల తరహాలోనే ఈఫోన్ వెనుకవైపు మెటల్ గ్లాస్‌తో రూపొందుతుంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్‌ఐ బ్యాక్ ప్యానెల్, 6.3 అంగుళాల క్యూహెచ్‌డి సూపర్ అమోల్డ్ డిస్‌ప్లే, క్వాల్‌కామ్ స్నాప్ డ్రాగన్ 835 ప్రాసెసర్, ఆండ్రాయిడ్ ఎన్, 12మెగాపిక్సెల్‌సెన్సార్లతో డ్యూయల్ వెనుక కెమేరా, 8మెగాపిక్సెల్ ముందు కెమేరా, 6జిబిరామ్, 64జిబి ఇన్‌బిల్ట్ స్టోరేజి, 3300 ఎంఎహెచ్ బ్యాటరీతో వస్తున్నది.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	82
డ్రెస్డ్	(Dressed)	97
విత్ స్కిన్	(with skin)	136
స్కిన్‌లెస్	(Skinless)	160

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (25 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	355	Hyderabad
(రిటైల్ ధర రూ.4.15	(Retail Price Rs.4.15)	
విజయవాడ	359	Vijayawada
గోదావరి	359	Godavari
విశాఖపట్నం	362	Visakha
వరంగల్	357	Warangal
చిత్తూరు	390	Chittoor
చెన్నై	397	Chennai
ముంబయి	400	Mumbai
న్యూఢిల్లీ	360	New Delhi
కోల్‌కతా	394	Kolkata
బెంగళూరు	382	Bangalore
నమక్కల్	387	Namakkal

బులియన్ ధరలు

	24 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29570	29450
22 క్యారెట్లు (10గ్రా)99.5	27690	27570
వెండి .999 (కేజి)	42038	41915
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29560	28440
22 క్యారెట్లు (10గ్రా)99.5	27680	27560
వెండి .999 (కేజి)	42012	41905
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29580	29460
22 క్యారెట్లు	27700	27580
వెండి బార్ (కేజి)	42044	41933
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29620	29490
22 క్యారెట్లు (10గ్రా)	27740	27610
వెండి (కేజి)	42045	41952
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29580	29460
22 క్యారెట్లు (10గ్రా)99.5	27700	27580
వెండి .999 (కేజి)	42038	41915
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29580	29460
22 క్యారెట్లు	27700	27580
వెండి బార్ (కేజి)	42038	41915

20లక్షల బిజినెస్ సంస్థలు జిఎస్‌టి చెల్లింపు!

న్యూఢిల్లీ, ఆగస్టు 24: జిఎస్‌టి చట్టం అమలయిన తర్వాత దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ 20 లక్షలకుపైగా బిజినెస్ సంస్థలు పన్నులు ఆన్‌లైన్‌లో చెల్లించినట్లు తేలింది. మరో 30ల్లకు పైగా సంస్థలు శుక్రవారం నాటి గడువులోపు చెల్లించే అవకాశం ఉందని జిఎస్‌టిఎన్ ఉన్నత అధికారి ఒకరు వెల్లడించారు. జిఎస్‌టి నెట్‌వర్క్ కంపెనీ ట్యాక్స్ రిటర్నుల దాఖలు వ్యవస్థను పర్యవేక్షిస్తోంది ఐటి నెట్‌వర్క్‌ను రద్దీకి అనుగుణంగా మారుస్తున్నట్లు ఛైర్మన్‌నవీన్‌కుమార్ వెల్లడించారు. చివరినిమిషంలో రద్దీవల్ల జిఎస్‌టిఎన్ పోర్టల్ క్రాష్ అయింది. దీనివల్ల పన్ను రిటర్నులు దాఖలుకు గడువును మరో ఐదురోజులు పొడిగించింది. మొత్తం 48 లక్షల పన్ను చెల్లింపుదారులు పోర్టల్‌లో విక్రయాల గణాంకాలను నిక్షిప్తంచేసారు. వీరిలో 20లక్షమందికిపైగా రిటర్నులు దాఖలుచేసి పనునలు చెల్లించినట్లు కుమార్ వెల్లడించారు. ఈనెల 21వ తేదీవరకూ 42వేల కోట్ల రూపాయల వరకూ పన్నులరూపంలో పదిలక్షల బిజినెస్ సంస్థలనుంచి వచ్చింది. సెంట్రల్ జిఎస్‌టి, స్టేట్ జిఎస్‌టి, ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టి విలాసవంతమైన, ఉత్ప్రేరక వస్తువులపై సుంకం వంటివి ఈ జమ అయిన వాటిలో ఉన్నాయి. ఇప్పటివరకూ రోజుకు 20లక్షల మందివరకూ పన్నులు, రిటర్నులు దాఖలుచేస్తున్నట్లు తేలింది. వచ్చే రెండురోజుల్లో రిజిస్టరు అయిన 28 లక్షల మంది పన్నుచెల్లింపుదారులు తమతమ రిటర్నులు దాఖలుచేసి పన్నులు చెల్లిస్తారని చెపుతున్నారు. జిఎస్‌టిఆర్ 3బి విధానంలో డేటాను అప్‌లోడ్‌చేసి పన్నులు చెల్లించాలి. అలాగే నగదుచిట్టాను రూపొందించాలి. 28లక్షలకుపైగా ఇప్పటికే డేటాను అప్‌లోడ్ చేసినట్లు వివరించారు. ప్రభుత్వం ఈనెల 19వ తేదీ గడువును పొడిగించి 25వరకూ చేర్చింది. జిఎస్‌టి పోర్టల్‌లో ఎదురయిన సాంకేతిక లోపాలే ఇందుకుకారణం అయింది. అయినప్పటికీ ప్రతిరోజూ ఒక చిన్నచిన్న సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. ఇదంతా కేవలం జిఎస్‌టిఎన్‌కు ఎదురవుతున్న రద్దీయేనని తెలుస్తోంది. 19వ తేదీనాటికి 2.7 లక్షల రిటర్నులు దాఖలయ్యాయి. పరోక్షపన్నుల్లో 72 లక్షల మదింపుదారులున్న వ్యవస్థలో జిఎస్‌టి నెట్‌వర్క్‌కు 50 లక్షల మంది వరకూ బదిలీ అయ్యారని జిఎస్‌టిఎన్ ఛైర్మన్ కుమార్ వెల్లడించారు. మొత్తం 15 లక్షల కొత్త రిజిస్ట్రేషన్లలో పదిలక్షలు వరకూ ఉన్నవి జూలై రిటర్నులు దాఖలు చేసినట్లు తేలింది. మొత్తం 60 లక్షల బిజినెస్‌లు దాఖలుచేసి జూలై నెల పన్నులు చెల్లించాయి.



వచ్చే ఏడాది బంధన్ బ్యాంకు ఐపిఒ

కోల్‌కత్తా, ఆగస్టు 24: మైక్రోఫైనాన్స్ సంస్థ నుంచి బ్యాంకుగా మారిన బంధన్ బ్యాంకు దేశవ్యాప్త కార్యకలాపాలకోసం విస్తరించేందుకు నిధులను సమీకరిస్తోంది ఇందుకోసం ఐపిఒకు రావాలని నిర్ణయించింది. ఇప్పటికే బ్యాంకు ఐపిఒ విధానాన్ని షురూచేసింది. ఆర్‌బిఐనుంచి సూత్రప్రాయంగా ఆమోదం పొందగానే 2018 నుంచి ఐపిఒకు వస్తామని బ్యాంకు సిఇఒ చంద్రశేఖర్ ఘోష్ వెల్లడించారు. బ్యాంకు రెండో వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పూర్తి ఆర్థిక సంవత్సరాలు పూర్తయ్యాయని, త్వరలోనే ఐపిఒ విధానంతో ముందుకువస్తామని, ఇప్పటికే ప్రారంభించినట్లు ఘోష్ వివరించారు. ప్రైవేటురంగంలోని ఈ బ్యాంకు ప్రస్తుతం ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు, ఇతర న్యాయసలహా సంస్థలను అన్వేషించే పనిలో ఉంది. మొత్తం పూర్తిస్థాయిలో 2018లో ఐపిఒజారీచేసి నిధులు సమీకరిస్తామని సిఇఒ చెప్పారు. అందరు వాటాదారులతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఐపిఒ తేదీలు, నిధుల సమీకరణ మొత్తం వివరాలు వెల్లడిస్తామని అన్నారు. బ్యాంకు నికరలాభం మొదటిత్రైమాసికంలో రూ.327 కోట్లుగా ఉంది. మొదటి రెండేళ్లలో బ్యాంకు 23,500 కోట్లు డిపాజిట్లు సమీకరించింది. 21వేల కోట్ల రూపాయలకుపైబడి రుణాలిచ్చింది. ఇప్పటివరకూ 840 శాఖలు, 383 ఎటిఎంలను ఏర్పాటుచేసింది. బంధన్‌బ్యాంకు ఆర్థికసేవలతోపాటు బీమా, మ్యూచువల్‌ఫండ్ ఉత్పత్తుల సేవలను కూడా ప్రారంభిస్తుందని ఎండి ఘోష్ వెల్లడించారు. రఘురామ్‌రాజన్ ఆర్‌బిఐ గవర్నర్‌గా ఉన్నకాలంలో అప్పట్లో దరఖాస్తులుచేసిన సంస్థలన్నింటిలోను చూస్తే సూక్ష్మరుణ సంస్థలపరంగా ఒక్క బంధన్ ఫైనాన్స్‌కే రిజర్వుబ్యాంకు లైసెన్సు మంజూరుచేసిన సంగతి తెలిసిందే.



టాటాసన్స్ ముఖ్య ఆర్థికవేత్తగా రూపా పురుషోత్తమన్



ముంబయి, ఆగస్టు 24: గోల్డ్‌మాన్ శాక్స్ అంతర్జాతీయ ఉపాధ్యక్షురాలుగా పనిచేసిన ఆర్థికవేత్త రూపా పురుషోత్తమన్ టాటాసన్స్‌కు ముఖ్య ఆర్థికవేత్తగా నియమించింది. టాటాసన్స్ అమలుచేసే విధివిధానాలకు సైతం హెడ్‌గా నియమించింది. టాటాగ్రూప్‌కు అవసరమైన విదివిధానాలు, కార్యాచరణ వంటివాటిని పర్యవేక్షిస్తారు. సెప్టెంబరు ఒకటవ తేదీ నుంచి ఆమె బాధ్యతలు స్వీకరిస్తారు. ఎవర్‌స్టోన్ కేపిటల్ నుంచి రూపా టాటాసన్స్‌లోచేరుతున్నారు. పరిశోధనాత్మక విధుల్లో రూపా అందెవేసిన చేయి. దీర్ఘకాలంపాటు ఆమె ఇదే కెరీర్‌గా ఎంచుకున్నారు. బ్రిక్‌దేశాల ఆర్థికవృద్ధి, తులనాత్మక పరిశీలన నివేదికను కూడా వెలువరించారు. టాటాసన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ మాట్లాడుతూ టాటాసన్స్ టీమ్‌లో రూపా ఒక భాగం అవుతున్నందుకు హర్షం వ్యక్తం చేసారు.

ఉడాన్ రెండోవిడత బిడ్డింగ్‌పై కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 24: ప్రాంతీయ ఎయిర్‌కనెక్టివిటీని పెంపొందించేందుకువీలుగా గురువారం కేంద్ర ప్రభుత్వం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను హెలికాప్టర్ ఆపరేటర్లకు సైతం వర్తింపచేస్తోంది. చిన్నచిన్న విమానాలను అనుమతిస్తూ ఇతర రాయితీలను ఉడాన్ స్కీం కింద అందించేందుకు నిర్ణయించింది. ఉడాన్ స్కీం కింద ఇప్పటివరకూ విమానాలు రాని ఎయిర్‌పోర్టులు, చిన్న విమానాశ్రయాలకు సైతం వెళ్లేందుకు వీలుగా ఉడాన్‌ను అమలుచేస్తోంది. గంటకు రూ.2500 ఛార్జీగా నిర్ణయించిన సంగతి తెలిసిందే. పౌర విమానయాన మంత్రి అశోక్ గజపతిరాజుమాట ఆలడుతూ ఈ స్కీంను మరింత సరళీకృతంచేసి ప్రాధాన్యతకలిగిన ప్రాంతాలకు సైతం విస్తరించేందుకు కృషిచేస్తున్నట్లు వివరించారు. చిన్న విమానాలు ప్రాంతీయ కనెక్టివిటీ స్కీంకు అనుమతిస్తున్నారు. ఈశాన్యరాష్ట్రాలు, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో కూడా ఉడాన్‌ను అమలుచేస్తున్నారు. హెలికాప్టర్ ఆపరేటర్లకుసైతం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌ను అమలుచేస్తే ఈస్కీం మరింత గిట్టుబాటవుతుందని అంచనా. నవంబరు చివరినాటికి రెండో విడత ఉడాన్ విజేతలను కేంద్రంప్రకటిస్తుంది. పౌరవిమానయాన శాఖ కార్యదర్శి ఆర్‌ఎన్‌చౌబే మాట్లాడుతూ భద్రత, విమానాల సెక్యూరిటీపరంగా ఎలాంటి రాజీ లేదన్నారు. మొదటి విడత బిడ్డింగ్‌లో 128రూట్లు 70వరకూ ఇప్పటివరకూ వెళ్లనిఎయిర్‌పోర్టులకు అనుమతులు ప్రకటించింది. దేశంలో 350వరకూ ఉన్న ఎయిర్‌పోర్టులు ల్యాండింగ్‌స్ట్రిప్స్ ప్రాంతీయ ఉడాన్ విమానసర్వీసులునడిపేందుకు రెండో విడత బిడ్డింగ్‌కోసం సిద్ధం అవుతున్నాయి. వీటిలో హెలికాప్టర్లను, ఆయా హెలికాప్టర్ ఆపరేటింగ్ సంస్థలను కూడా విజిఎఫ్ వర్తింపచేయడం ద్వారా అనుమతించాలని చూస్తోంది. ఇప్పటివరకూ విమానసర్వీసులు లేని ఎయిర్‌పోర్టులు గంటకు రూ.2500 ఛార్జి చొప్పునవిధించేందుకు అవకాశంఉంది. 476-500కిలోమీటర్ల దూరం నిడివితో ఉడాన్‌స్కీం అమలవుతుంది.



ఇన్ఫోసిస్ షేర్లలో జోష్!



ముంబయి,ఆగస్టు 24: ఇన్ఫోసిస్ మార్కెట్లు 2.7శాతం పెరిగి రూ.919కిచేరాయి. బుధవారం బిఎస్‌ఇలో రెండుశాతం పెరిగాయి. గురువారం మార్కెట్ల వాతావరణానికి అనుగుణంగా ఇన్ఫీషేర్లు పెరిగాయి. మాజీ సిఇఒ నందన్‌నీలేకని ఐటి మేజర్ కంపెనీకి వస్తారన్న వార్తలే ఇందుకు మద్దతునిచ్చాయి. ఐదుశాతం గడచిన రెండు ట్రేడింగ్‌లలో ఇన్ఫోసిస్ కంపెనీ టాప్ పది కంపెనీల్లో ఒకటిగా చేరింది. అంతకుముందే రెండురోజుల్లోను 35వేల కోట్ల సంపద కరిగిపోవడంతో టాప్ పది సంస్థల జాబితానుంచి తొలగిపోయింది. తిరిగి నీలేకని వార్తలతో షేర్లుపుంజుకోవడంతో బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇల్లో కూడా కంపెనీ షేర్లు పెరిగాయి. 2,10,379 కోట్లతో ఇన్ఫోసిస్ ప్రస్తుతం తొమ్మిదవ ర్యాంకులో నిలిచింది. ఇండియన్‌ఆయిల్‌కార్పొరేషన్ 2,08,318 కోట్లు మార్కెట్ విలువలతో నిలిచింది. ఇన్ఫోసిస్ అంతకుముందు 34వేల కోట్లు తగ్గి 14.5శాతం క్షీణించింది. కంపెనీ సిఇఒ విశాల్ సిక్కా రాజీనామా చేస్తున్నట్లుప్రకటించడమే ఇందుకు కీలకం అయింది. వార్తాసంస్థల విశ్లేషణలను అనుసరించి చూస్తే కొంతమంది దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు ఇన్ఫోసిస్‌కు సహ వ్యవస్థాపకులు నందన్ నీలేకని రావాలని కోరుతూ యాజమాన్యానికి లేఖలు రాసారు. 2009లో ఇన్ఫోసిస్‌ను వీడిన నీలేకని తదనంతరం ఆధార్‌ప్రాజెక్టుకు అధిపతిగా పనిచేసారు.

ఎస్సో ఇన్‌కాయిస్‌కు క్లీన్‌మాక్స్ సోలార్ ప్రాజెక్టు

హైదరాబాద్, ఆగస్టు 24: క్లీన్‌మాక్స్ సోలార్‌తో పచ్చదనంవైపుగా భూశాస్త్రాల మంత్రిత్వశాఖ చురుకుగా పనిచేస్తోంది. ఎస్సో ఇన్‌కాయిస్ పరంగా సాలీనా 507 టన్నుల కార్బన్‌డైఆక్సైడ్ తగ్గించడంతోపాటు రూ.14.72 లక్షల ఆదాకు దారి తీస్తోందని అన్నారు. మహాసముద్ర సమాచార సేవా కేంద్రంగా పిలుస్తున్నఎస్సో ఇన్‌కోయిస్ సౌరశక్తిపై తన నిబద్ధతను పటిష్టంచేసేందుకు పైకప్పు సౌరశక్తి ప్లాంట్‌ను ప్రారంభించారు. భూశాస్త్ర మంత్రిత్వశాఖ కార్యదర్శి ఎస్సో ఇన్‌కాయిస్ ఛైర్మన్ జిసి అయిన డా.ఎంరాజీవన్ క్లీన్‌మాక్స్ సోలార్ అమర్చిన 396.8 కిలో వాట్ గరిష్టసామర్థ్యం కలిగిన రూఫ్‌టాప్ సౌరవిద్యుత్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఎస్సో ఇన్‌కాయిస్ హైదరాబాద్‌ప్రాంగణానికి శౌరశక్తి విద్యుత్‌ను సరఫరాచేస్తుందని వెల్లడించారు. మొత్తం 396.8 కిలోవాట్ పీక్ సామర్థ్యంతోపాటు ఈ ప్లాంట్ వార్షికంగా దాదాపు 507 టన్నుల కార్బన్‌డైఆక్సైడ్ ఉత్పత్తిని తగ్గిస్తుందని, విద్యుత్‌లో ప్రస్తుతం ఉన్నగ్రిడ్ ట్యారిఫ్‌లకంటే సౌరవిద్యుత్ ట్యారిప్ 33.5శాతం చౌకగా ఉంటుందన్నారు. సాలీనా రూ.14.72 లక్షలు ఆదాచేస్తుందని కంపెనీచెపుతోంది. క్లీన్‌మాక్స్ సోలార్ సంస్థ వ్యవస్థాపకులు ఆండ్రె హైన్స్‌మాట్లాడుతూ ప్రపంచస్థాయిలో పేరున్న ఎస్సోఇన్‌కాయిస్‌కి భాగస్వాములుగా చేరడం గర్వకారణమన్నారు. పునరుత్పాదక శక్తి వినియోగానికి భారత ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రోత్సాహంతో అన్ని కోణాలనుంచి సౌరశక్తి ఎంపికలను అన్వేషించడంలో బలమైన ఆసక్తిని వీక్షించినట్లు వివరించారు. క్లీన్‌మాక్స్ సోలార్ దేశంలో అతిపెద్ద సౌరశక్తి ఉత్పత్తి సరఫరాసంస్థగా నిలిచింది. ఇప్పటివరకూ 100 మెగావాట్ల కంటే ఎక్కువ ఆన్‌లైన్ సామర్థ్యంతో క్లీన్‌మాక్స్ సోలార్ విజయవంతంగా 50కిపైగా కార్పొరేట్లకు 200 ప్రాజెక్టుల కంటే ఎక్కువ అమర్చిందని అన్నారు.

గోల్డ్ డ్రాప్‌కు ఆరోసారి సిఐటిడి అవార్డు

హైదరాబాద్, ఆగస్టు 24: వంటనూనెల బ్రాండ్‌లో అత్యుత్తమనాణ్యతాప్రమాణాలు పాటిస్తున్నందుకుగాను గోల్డ్‌డ్రాప్ ఆయిల్‌కు సిఐటిడి అవార్డు లభించింది. లోహియా గ్రూప్‌కు చెందిన గోల్డ్రాప్ బ్రాండ్‌కు వరుసగా ఇది ఆరోసారి ఈ అవార్డును సాధించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో వంటనూనెల బ్రాండ్‌లో మార్కెట్ లీడర్‌గా ఉన్న గోల్డ్‌డ్రాప్ రెండు రాష్ట్రాల్లో భారీ మార్కెట్ వాటాతో నడుస్తున్నట్లు కన్హయ్యలాల్ లోహియా వెల్లడించారు. నాణ్యతాప్రమాణాల్లో రాజీలేని విదానం అనుసరించడం వల్లనే తాము వరుసగా



ఆరోసారి సిఐటిడి అవార్డుసాధించినట్లు వివరించారు. ఎఫ్‌ఎఫ్‌ఎపరీక్షలతో గోల్డ్ డ్రాప్ ఆయిల్ ఫ్యాటీ అసిడ్స్‌ను తగ్గిస్తుంది. కలర్ పరీక్ష కారణంగా వంటనూనె సురక్షితమైనదని తెలియజేస్తున్నదన్నారు. పివి టెస్ట్‌పరంగా పరిమిత స్థాయిలోనే ఆక్సిడేషన్ స్థాయిని ఉంచుతామని ఆయన అన్నారు. ప్యాకింగ్ చేసిన తర్వాత అత్యధిక జీవితకాల మన్నిక ఉంటుందనే రాన్సిడిటీ పరీక్ష ఉంటుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో గడచిన 27ఏళ్లుగా ఆధిపత్యస్థానంలో ఉన్న తాము ఎల్లవేళలా కస్టమర్లకు నాణ్యతాపరంగా అత్యుత్తమ వంటనూనెలనే అందించామని వెల్లడించారు.

సుష్మాజీ! మీరెక్కడ?

ఎంపి కనిపించడం లేదంటూ విదిశాలో పోస్టర్లు

రెండేళ్లుగా నియోజవర్గానికి రాలేదన్న కాంగ్రెస్

భోపాల్, ఆగస్టు 24 : దేశ విదేశాలలో ఉన్న భారతీయులు సమస్యలు తన దృష్టికి రాగానే స్పందించే నేతగా పేరున్న కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ సొంత నియోజకవర్గాన్ని మాత్రం పట్టించుకోవటం లేదంటూ ఆరోపణలు వినిపిస్తు న్నాయి. సుష్మా లోక్‌సభకు ఎన్నికైన మధ్య ప్రదేశ్ లోని విదిశ నియోజక వర్గానికి ఆమె రావ టం లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు అసలు ఆమె కనిపించడంలేదంటూ పట్టణంలో పలు చోట్ల పోస్టర్లు అంటించారు. తప్పిపోయిన మా ఎంపీ ఎవరికైనా కనిపిస్తే నియోజకవర్గ వాసుల అసహాన్ని తెలియజేయమని కాంగ్రెస్‌నేత ఆనంద్ ప్రతాప్ సింగ్ పేరు తో ఈ పోస్టర్లు దర్శనమిచ్చాయి. విదిశలో రైతు లు చనిపోతున్నా, వ్యాపార వేత్తలు అనేక ఇబ్బం దులు పడుతున్నా, యువత నిరుద్యోగులుగా రోడ్లపై తిరుగుతున్నా, పేదలు, కార్మికులు సైతం తగిన ఉపాధి అవకాశాలు దొరక్కకష్టాలు అనుభవిస్తున్నా తమ నియోజకవం ఎంపిగా ఎన్నికై కేంద్రమంత్రి పదవి నిర్వహిసున్న సుష్మా స్వరాజ్ తమ వైపు కన్నెతి చూడటం లేదని తీవ్రంగా మండి పడు తూ, సుష్మా కనిపస్తే తన చిరునామాకు తెలియ జేయాలని సూచించారు. ఈ పోస్టర్లపై వివరాలు అందించిన ఆనంద్ ప్రతాప్ మీడియా తో మాట్లాడుతూ, గత రెండేళ్లుగా సుష్మా విదిశను సందర్శించలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇటీవల భోపాల్ వచ్చిన ఆమె విదిశ రావటానికి కూడా సమయం ఉండట్లేదని మండిపడ్డారాయన. ప్రజలు సుష్మా చేస్తున్న మోసాన్ని తెలియజేసేందుకే తను మిస్సింగ్ పోస్టర్‌ను వేసినట్లు చెప్పారాయన.

కాంగ్రెస్ డ్రామాలు : బిజెపి

అయితే ఇదంతా కాంగ్రెస్ పార్టీ నేతల ఉద్దేశ పూర్వకంగా ఆడిస్తున్న డ్రామాగా బిజెపి ఆరోపించింది. ఆ పార్టీ నేత దినేష్ సోని మీడియాతో మాట్లాడుతూ గతంలో ఆ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీలు నియోజక వర్గాలను పట్టించుకోక



పోవటంతో మిస్సింగ్ పోస్టర్లు వెలిసాయని, ఇందుకు ప్రతీకారంగానే సుష్మాపై దాడి చేస్తున్నట్లుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. గత కొద్ది రోజులుగా ఆమె కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడుతుండటంతో శస్త్ర చికిత్స నిర్వహించారని, వైద్యుల సూచలన మేరకే ఆమె దూర ప్రయాణాన్ని మానుకున్నారు మినహా నియోజక వర్గాన్ని పట్టించుకోవటం లేదన్న కథనాలు వాస్తవం కాదని చెప్పారు. నియోజక వర్గ అభివృద్ధి పనుల విషయమై ఎప్పటికప్పుడు ఆమె సమీక్షిస్తునే ఉన్నారని స్పష్టం చేసారాయన. ప్రతి అంశంపైనా స్పందించే వ్యక్తి సుష్మాపై బురద జల్లేందుకే విపక్షాలకు చెందిన వారే ఈ పోస్టర్లు అతికించి ఉంటారన్నారు దినేష్ సోని. ప్రస్తుతం ఈ పోస్టర్లు సామాజికి మీడియాలో హల్ చల్ చేస్తుండగా, నెటిజన్లలో అనేక మంది సుష్మాకు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తుండటం విశేషం.

దినకరన్ వెంటనడిచిన వారిపై వేటు?

19 మంది సభ్యులపై చర్యల కోసం గవర్నర్‌కు వినతి

పళని ప్రభుత్వాన్ని కూల్చేస్తామన్న దినకరన్

స్పీకర్ ధనపాల్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రకటన

చెన్నై, అగస్టు 24 : పళనిసామి ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నట్లు గవర్నర్‌కు లేఖలందించిన దినకరన్ వర్గంలోని 19 మంది సభ్యులపై వేటు వేయాలని అన్నా డిఎంకె పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్ప టికే అక్రమాస్తుల కేసులో సుప్రీంఆదేశాలతో బెంగళూరు జైల్లో శిక్ష అనుభవిస్తున్న తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శశికళ, ఎన్నికల కమిషన్‌కు లంచం ఇచ్చేందుకు యత్నించిన కేసులో పార్టీ ఉప ప్రధానకార్యదర్శి దినకరన్‌లను తొలగించిన అనంతరం పళని సామి, పన్నీరు వర్గాలు చేతులు కలపడం, సెల్వం ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా పదవు లందుకోవటం రుచించని దినకరన్ తన వర్గసభ్యులతో తిరుగుబావుటా ఎగరు వేయించిన విషయం విదితమే. ప్రస్తుతం పాండిచ్చేరిలోని హోటళ్లలో క్యాంపురాజకీయాలకు దినకరన్ తెరలేపి, తన వర్గాన్ని తరలించారు. ఈ నేపథ్యంలో శశికళను పూర్తిగా పార్టీ నుంచి తొలగించేందుకు సిద్ధమవుతున్న అన్నాడిఎంకె, ఈ మేరకు ప్రత్యేక సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే శాసనసభ్యుల నియమావళి 1986లోని నిబంధన 6ను అనుసరించి పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న 19 ప్రకారం అనర్హత వేటు వేయాలని, ఈ తరహా ఎమ్మెల్యేలపై చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలని గవర్నర్ విద్యా సాగరరావుని కోరినట్లు చెప్పారాయన.

ప్రభుత్వాన్ని కూల్చేస్తాం...

ముఖ్యమంత్రి పళనిస్వామి నేతృత్వంలో ప్రభు త్వం తమ మద్దతు ఉపసంహరణతో మైనార్టీలో పడిందని, తక్షణం ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్‌చేసారు. గురువారం కుంభ కోణంలోదినకరన్ మీడియాతో మాట్లాడుతూ, పళనిసామికి వ్యతిరేకంగా 40 మంది శాసనసభ్యులు, పళని మంత్రులు తమతో జతకడుతున్నారని పేర్కొన్నారు. పన్నీరు సెల్వంను ఉపముఖ్యమంత్రిగా గవర్నర్ ఎలా ఆమోదించి, ప్రమాణస్వీకారం చేయించారని నిల దీస్తూ ప్రస్తుతం తమిళనాడులో ప్రభుత్వం పూర్తి అస్థిర పాలన సాగిస్తోందన్నారు. తనకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాలన్న యోచనల లేదని, అయితే అసెంబ్లీ స్పీకర్ పి ధన్‌పాల్ తమ వర్గంలోనే ఉన్నారని, ఆయన నేతృత్వం లోనే సరికొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు తమకు వీలుందని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారాయన. అసెంబ్లీని తక్షణం సమావేశ పరిస్తే పళనిసామి మెజారిటీ ఏపాటిదో తెలుస్తుందని, ఈ ప్రభుత్వంకు వ్యతిరేకంగా సగం మంది అన్నాడిఎంకె సభ్యులు ఓటు వేస్తారని, దీంతో ఇది కుప్పకూలటం ఖాయమని జోస్యం చెప్పారాయన. మరోవైపు అన్నాడిఎంకె తాత్కా లిక ప్రధాన కార్యదర్శి బెంగళూరు జైలు నుంచి బైటకువెళ్లినట్లు మీడియాలో సంచలనం సృష్టిస్తున్న వీడియోలపై స్పందించిన దినకరన్ ఇవన్నీ నకిలీ వీడియోలని, కావాలని తమపై బురదజల్లేం దుకు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఐపిఎస్ అధికారిణి రూపా ఆరోపణలపై స్పందించేందుకు నిరాకరిస్తునే, ఆమె జైళ్ల శాఖ ను వీడి చాలా కాలమైందని, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించుకోలేని ఆమె ఇతర శాఖల్లో వేలుపెట్టడమేంటని ఆగ్రహం వ్యక్తం చేసారు దినకరన్.



గురువారం పాండిచ్చేరిలో వాలీబాల్ ఆడుతూ కనిపించిన దినకరన్ వర్గ శాసనసభ్యులు

ఉర్దూ వర్సిటీని సందర్శించిన యుఎస్ కౌన్సిల్ జనరల్

పలు కోర్సులపై చర్చ-విద్యార్థుల అభ్యున్నతికి చర్యలు తీసుకోవాలని వినతి

గచ్చిబౌలి, ఆగస్టు 24 ప్రభాతవార్త: గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీని గురువారం యుఎస్ కౌన్సిల్ జనరల్ క్యాథరీన్ హడ్డా సందర్శించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థులతో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ అస్లాం పర్వేజ్ ఆమెతో సమావేశమ య్యారు. ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థుల అభ్యున్నతి కోసం యుఎస్ కౌన్సిల్ చర్యలు తీసుకోవాలని సూచించారు. యూనివర్సిటీలో ఉన్న కోర్సుల వివరాలను అందించడంతో పాటు వర్సిటీ ఎదుర్కొంటున్న సవాళ్లను తెలిపారు. మదర్సాల నుంచి వచ్చే గ్రాడ్యుయేట్ల కోసం ఏర్పాటు చేసిన బ్రిడ్జీ కోర్సు వివరాలను ఆయన వివరించారు. బ్రిడ్జీ కోర్సులో ఇంగ్లీష్ మాధ్యమంలోనూ విద్యార్థులు కోర్సులు అభ్యసిస్తున్నారని ఆయన తెలిపారు.



గురువారం ఉర్దూ విశ్వ విద్యాలయాన్ని సందర్శించిన యుఎస్ కౌన్సిల్ జనరల్ క్యాథరీన్ హడ్డాతో మాట్లాడుతున్న విసి అస్లాం పర్వేజ్

అభివృద్ధి సుపరిపాలనలతో ముందుకు

అదనపు, సంయుక్త కార్యదర్శులతో ప్రధానిమోడీ

న్యూఢిల్లీ, ఆగస్టు 24 : అభివృద్ధి, సుపరిపాలనలతో 2022 నాటికి నవభారత నిర్మాణం జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు ప్రధాని మోడీ. ఈ మేరకు అదనపు కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశమైన ప్రధాని అన్ని ప్రభుత్వ శాఖల నడుమ సామరస్యవాతావరణాన్ని సృష్టించుకోవటం ద్వారా మేలైన ఫలితాలను అందుకునేందుకు వీలవుతుందని చెప్పారు. ప్రభుత్వ అధికారులు ఏ నిర్ణయం తీసుకున్నా జన సామాన్యంని, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని జరగాలని సూచించారు ప్రధాని. యువతరంలోని నైపుణ్యాలను అభివృద్ధి పరిచేలా వారికి మెరుగైన ప్రోతాహకాలను అధికారులు అందించడం ద్వారా సమాజంలోని యువతకు అత్యున్నతస్థానాన్ని అందుకుంటుందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే పరిమిత వనరులతోనే యువత తమదైన తీరులో పోటీ పరీక్షలలో, క్రీడలలో అత్యున్నత సామర్థ్యాన్ని చూపిస్తున్నారని, వారికి మరిన్ని వసలు కల్పిస్తే మరింత మెరుగైన ఫలితాలను సాధించగలరని అన్నారు. దేశంలో వెనుక బడిన 100 జిల్లాలను గుర్తించామని, వీటి అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు ప్రధాని. అభివృద్ధి పరంగా ఈ అత్యంత వెనుక బడిన జిల్లాలలో జాతీయ సగటుకు తీసుకు వచ్చేలా నీతి, నిజాయితీలతో పనిచేసే ప్రతి అధికారిని ప్రభుత్వం గుర్తు పెట్టుకుని మరీ ప్రోత్సాహాన్ని అందిస్తుందని, స్పష్టం చేసారు ప్రధాని మోడీ. ఈ సందర్భంగా డిజిటల్, స్మార్ట్ గవర్నెన్స్, పాలా విధానం, జవాబుదారీ తనం, పారదర్శకత, వ్యసాయదారుల ఆదాయాన్ని రెట్టింపు చేయటం, నైపుణాలను మరింత పదును పెట్టడం, వినియోగదారుల హక్కులు, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ భారత్ తదితర అంశాలపై ప్రధాని అధికారులతో చర్చించి, తన అభిప్రాయాలను పంచుకున్నారు.

నేరెళ్ల సంఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో

న్యాయవిచారణకు డిమాండ్

హైదరాబాద్ (చిక్కడపలి) ఆగస్టు 24 ప్రభాతవార్త: నేరెళ్ళ బాధితులను కులం పేరుతో దూషించి, థర్డ్ డిగ్రీ హింసలు ప్రయోగించిన సిరిసిల్ల ఎస్పీ విశ్వజిత్‌పై ఎస్సీ,ఎస్టీ చట్టం, హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని కుల నిర్మూలనా పోరాట సమితి(కెఎన్‌పిఎస్) ఆధ్వర్యంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసింది. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన సమావేశంలో పలు తీర్మాణాలను ఆమోదించారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తూ సుమారు 42 మంది ప్రమాదానికి కారణమైన మాదానపురం భూమ య్యలాంటి అనేక మంది వ్యక్తుల మరణానికి కారణమైన కొదురుపాక సంతోష్‌రావు, తాళ్ళ రావీందర్‌రావు తదితర ఇసుక లారీల యజమానులపై హత్యానేరం నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. నెరెళ్ళ సంఘటనపై ప్రస్తుతం హైకోర్టు సిట్టింగ్ జడ్జ్ చేత న్యాయవిచారణ జరిపి ఇసుక లారీల యజమానులను బయటపెటివ్వ, పోలీసులపై ప్రధానంగా జిల్లా ఎసీ ్ప విశ్వజిత్‌పై ఎస్సీ,ఎస్టీ చట్టం, హత్యాయత్నం కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది.

ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరం అభినవ్, సిఎల్‌సి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, టిపిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నలమాస కృష్ణ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత అచ్యుత రామారావు, చలపతిరావు, డిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్య దర్శి అరుణానాయక్, కె.రామలింగం, విరసం నేత అరవింద్, సిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవేంద్ర, కెఎన్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బండారు లక్ష్మయ్య, టిడిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చిక ్కడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఒబిసి వర్గీకరణ సరే.. క్రీమిలేయర్‌ను పూర్తిగా ఎత్తివేయాలి

హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త :గత 20 ఏళ్లుగా కేంద్ర ప్రభుత ్వ విద్య, ఉద్యోగాల రిజర్వేషన్లను 4 గ్రూపులుగా విభజించాలని ఉద్యమాలు చేశామని..ప్రధానమంత్రులతో చర్చలు జరిపామని. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని..ఇప్పుడు విజయం సాధించామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య, ఉపాధ్యక్షులు గుజ్జకృష్ణ, జి. రమేష్‌లు తెలిపారు. ప్రధాని మోడీ కేంద్ర ఓబిసి రిజర్వేషన్లను గ్రూపులుగా వర్గీకరించాలని బుధవారం మంత్రివర్గలో నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ..ఇది చారిత్రాత్మకమని..బిసిల రెండవ విజయమని అభివర్ణించారు. గురువారం సెక్రటేరియట్ మీడియా సెంటర్‌లో వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రధానమంత్రి తీసుకున్న నిర్ణయం వల్ల కేంద్ర ఓబిసి జాబితాలోని 2600 కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. మండల్ కమిషన్ సిఫార్సుల ప్రకారం కేంద్రంలో ఓబిసి రిజర్వేషన్లను 1993 నుంచి అమలు చేస్తున్నప్పటికీ 2600 బిసి కులాల్లో ఇంతవరకు 1470 కులాలు, విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల ఫలితాలు పొందలేకపోయారన్నారు. బిసి కులాలలో కూడాచాలా హెచ్చుతగ్గుల వ్యత్యాసాలు ఉన్నావని, ఇప్పుడు వర్గీకరణ చేయడం వల్ల అన్నికులాలు సమన్యాయం జరుగుతుందన్నారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో 26 రాష్ట్రాలు ఓబిసి రిజర్వేషన్లు అమలు చేస్తున్నాయనీ, ఇందులో 9 రాష్ట్రాల్లో ఏబిసిడిలుగా వర్గీకరించి అమలు జరుపుతున్నాయని వారు పేర్కొన్నారు. ప్రధానిమోడీ తీసుకున్న నిర్ణయం వల్ల కేంద్రంతోపాటు అన్నీ రాష్ట్రాలు కూడా అమలు జరిపే పరిస్థితి ఏర్పడిందన్నారు. 2011న జనాభా లెక్కలతో కేంద్ర ప్రభుత్వం కులాలవారీ లెక్కలు సేకరించారనీ, కేంద్ర ప్రభుత్వం కూడా ఇందుకోసం ఒక ప్రత్యేక కమిటి వేసిందని కానీ ఇంవరకు కులాల వారీ లెక్కలు ప్రకటించలేదని కృష్ణయ్య ప్రభుతులు తెలిపారు. కులాల వారీ లెక్కలు ప్రకటిస్తేనే వర్గీకరణ జరుగుతుందని, ఎందుకంటే గ్రూపుల్లో చేర్చే కులాల జనాభా తెలిస్తే జనాభా ప్రకారం గ్రూపుల రిజర్వేషన్ల శాతం నిర్ణయించడానికి వీలవుతుందని, అప్పుడే వర్గీకరణ శాస్త్రీయంగా హేతుబద్దంగా జరుగుతుందన్నారు.

ఇదిలా ఉండగా క్రిమిలేయర్ ఆదాయ పరిమితిని పెంచడం కాదు..పూర్తిగా తొలగించాలన్నారు. కాగా జాతీయ బిసి కమిషన్‌కు రాజ్యాంగబద్దమైన హోదా కల్పించనందుకు.. అలాగే ఓబిసి రిజర్వేషన్లను వర్గీకరించినందుకు అక్టోబర్‌లో ప్రధాని మోడీని సన్మానించాలని నిర్ణయించినట్లు కృష్ణయ్య తెలిపారు. అలాగే పార్లమెంటులో బిసి బిల్లు పెట్టి, చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తామని..పార్టీలకతీతంగా అన్ని పార్టీల్లోని బిసిలు రాజకీయ రిజర్వేషన్లు సాధించడానకి పోరాడటానికి ముందుకు రావాలని కృష్ణయ్య ఈసందర్బంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గుజ్జకృష్ణ, గుజ్జరమేష్‌లతోపాటు నీల వెంకటేష్, నర్సింహా గౌడ్, సి. రాజేందర్, చీపురు మల్లేష్‌యాదవ్, జి. కృష్ణయాదవ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

టిటిడిపి

నేతల భేటీ

భవిష్యత్ కార్యాచరణపై చర్చ

హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త : తెలుగు దేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రమణ ఆధ్వర్యంలో గురువారం ఎన్టీఆర్‌భవన్‌లో సమావేశమైనారు. ఈసందర్బంగా వారు భవిష్యత్ పార్టీ ప్రణాళికపై చర్చలు జరిపారు. ప్రధానంగా నేరెళ్ల సంఘటనను అఃలపక్షంతో కలిసి బుధవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి కోవింద్‌కు ఫిర్యాదు చేసిన విషయాలను రమణ ఈసందర్బంగా పార్టీ నాయకులకు వివరించారు.

రాష్ట్రంలో మూడేళ్ల మూడు నెలలు పాలన పూరి ్త చేసిన టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో..ఆపార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయటంలో విఫలమైందని ఈసందర్బంగా ఎల్. రమణ మాట్లాడుతూ ధ్వజమెత్తారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు..హామీలను అమలు చేయకపోవడంపై త్వరలో ప్రజాక్షేత్రంలోకి పార్టీ నేతలందరూ వెళ్లాలని ఈసమావేశంలో చర్చించారు.

ఈసమావేశంలో పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు మోతు ్కపల్లి నర్సింహులు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్‌రావు, జాతీయ అధికార ప్రతినిధి అరవింద్‌కుమార్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు నర్సారెడ్డి, బుచ్చిలింగం, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రూ.34వేల కోట్లకు చేరిన ఐపిఎల్ బ్రాండ్ విలువ

న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన టోర్నీగా పేరుగాంచిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) బ్రాండ్ విలువ ప్రతి ఏడాది అమాంతం పెరుగుతోంది. ఐపిఎల్ పదో సీజన్‌లో వీక్షకుల సంఖ్య పెరగడంతో బ్రాండ్ విలువ దాదాపు రూ.34వేల కోట్లకు చేరింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఐపిఎల్ బ్రాండ్ విలువ ఏకంగా 26శాతం పెరగడం విశేషం. ప్రముఖ కార్పోరేట్ ఫైనాన్స్ సలహా సంస్థ డఫ్ అండ్ ఫెల్ప్స్ ఈ మేరకు ఐపిఎల్ విలువను లెక్కకట్టింది.గతేడాది ఐపిఎల్ బ్రాండ్‌విలువ రూ.26వేల కోట్లుగా పేర్కొంది. మొత్తంగా చూస్తే ఐపిఎల్ బ్రాండ్ విలువతో పాటు టోర్నీలో పాల్గొన్న జట్ల బ్రాండ్ విలువలు కూడా పెరిగాయని డఫ్ అండ్ ఫెల్ప్స్ సంస్థ ఎండి వరుణ్ గుప్త అన్నారు. రూ.678 కోట్లతో ముంబై ఇండియన్స్ జట్టు అగ్రస్థానంలో ఉండగా, రూ.634 కోట్లతో కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు రెండో స్థానంలో నిలిచింది. రూ.563కోట్లతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మూడో స్థానంలో నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లో ఐపిఎల్ మ్యాచ్‌లు చూసేవాళ్ల సంఖ్య 45శాతానికి పెరగడం, ప్రకటనలు, స్పాన్సర్‌షిప్, బ్రాడ్ కాస్టింగ్ వల్ల బ్రాండ్ విలువ పెరిగిందని డఫ్ అండ్ ఫెల్ప్స్ సంస్థ నివేదికలో వెల్లడించింది. అంతేకాదు ఐపిఎల్ టైటిల్ స్పాన్సర్‌షిప్ కోసం వివో రూ.2,200 కోట్లు చెల్లించడం కూడా బ్రాండ్ విలువ పెరిగేందుకు దోహదపడిందని తెలిపింది. గతే డాదితో పోలిస్తే ఐపిఎల్ ఫ్రాంచైజీలు విలువ కూడా యావరేజీగా 34శాతం పెరిగాయని నివేదికలో పేర్కొంది.

అజార్‌ని మోసం చేసిన హెచ్‌సిఏ?

నామినేషన్ తిరస్కరణపై కుట్ర?



హైదరాబాద్: ఈ ఏడాది జనవరిలో హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) ఎన్నికల్లో హెచ్‌సిఏ అధ్యక్ష పదవికోసం టీమిండియా మాజీ కెప్టెన్ మహ్మద్ అజహరుద్దీన్ నామినేషన్ దాఖలు చేశాడు. అజహర్ ఫిక్సింగ్ ఆరోపణలను సాకుగా చూపిస్తూ రిటర్నింగ్ అధికారి రాజీవ్ రెడ్డి అజహర్ నామినేషన్‌ని తిరస్కరించిన సంగతి తెలిసిందే. అయితే ఫిక్సింగ్ ఆరోపణలపై 2012లోఉమ్మడి హైకోర్టు నిర్ధోషిగా తేల్చిందనివాదించినప్పటికీ, బిసిసిఐ నుంచి స్పష్టత లేదని రిటర్నిగ్ అధికారి పట్టించుకోలేదు. దీంతో నామినేషన్ తిరస్కరణకు గురికావడం వెనుక పెద్ద కుట్ర దాగుందని వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే హెచ్‌సిఏ అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి అజహర్‌కి అర్హత ఉందా.. లేదా.. స్పష్టత ఇవ్వాలంటూ అప్పటి అడహక్ కమిటీ ఛైర్మన్ ప్రకాశ్ చంద్ జైన్ బిసిసిఐకి ఈమెయిల్స్‌లో రాశారు. అయితే ఆయన తనకు బిసిసిఐ నుంచి ఎటువంటి సమాధానం రాలేదని జైన్ చెప్పడంతో రిటర్నింగ్ అధికారి అజబీ నామినేషన్ తిరస్కరించారు. అయితే జనవరి 12వ తేదీన బిసిసిఐ ప్రకాశ్ చంద్ జైన్‌కు పంపిన ఈ మెయిల్‌లో అజహర్‌పై కేసు పెండింగ్‌లో లేదు కనుక పోటీకి ఎలాంటి అభ్యంతరాలు లేవని స్పష్టంగా పేర్కొంది. ప్రకాశ్ చంద్ గానీ, రాజీవ్ రెడ్డిలు ఈ లేఖను బయిట పెట్టకుండా తమకు బోర్డు నుంచి సమాచారం లేదంటూ అజహర్ నామినేషన్‌ను తిరస్కరించారు. అజహరుద్దీన్‌ని హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లోకి రాకుండా అడ్డుకునేందుకు ఈ కుట్ర జరిగినట్లు వినిపిస్తోంది. మరోవైపు అజహర్ నామినేషన్ తిరస్కరణకు గురైన సమయంలో బిసిసిఐ కూడా ఎందుకు స్పందించలేదనేది అర్థం కావడం లేదని ప్రశ్నగా మిగిలింది.

సొంతగడ్డపై పాక్ క్రికెటర్లకి గోల్డెన్ ఛాన్స్!



ఇస్లామాబాద్: పాకిస్తాన్ క్రికెటర్లకి ఓ సువర్ణావకాశం రాబోతోందని ఆ జట్టు కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ వెల్లడించారు. ఛాంపియన్స్ ట్రోఫీ అనంతరం పాక్ గడ్డపై క్రికెట్ ఆడేందుకు అగ్రశ్రేణి జట్లు ఆసక్తి చూపుతున్నాయని...ఈ ఏడాదిలో శ్రీలంక, వెస్టిండీస్ జట్లు పర్యటించబోతున్నట్లు సర్ఫరాజ్ వివరించాడు. అంతకంటే ముందే ప్రపంచ 11 జట్టు పాక్‌లో మూడు టీ20ల మ్యాచ్‌లు ఆడనుందని...ఈ సిరీస్‌లో జట్టులోని యువ క్రికెటర్లు తమ సత్తా నిరూపించుకోవాలని సూచించారు. మూడు టీ20లు ఆడేందుకు సెప్టెంబర్‌లో ప్రపంచ 11 జట్టు పాక్‌లో పర్యటిస్తుండటం శుభ పరిణామం. ఈ సిరీస్ అనంతరం అక్టోబర్‌లో శ్రీలంక, నవంబర్‌లో వెస్టిండీస్ పాక్ గడ్డపై మ్యాచ్‌లు ఆడనుంది. ఈ రెండు పర్యటనలే పాక్ క్రికెట్; అభిమానులకి చాలా కీలకం.ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచిన తర్వాత ఇక్కడ సొంతగడ్డపై ఫ్యాన్స్‌ని మెప్పించేందుకు జట్టులోని యువ క్రికెటర్లకి ఇదో గోల్డెన్ ఛాన్స్ అని సర్ఫరాజ్ వివరించాడు. 2009లో శ్రీలంక క్రికెటర్లు ప్రయాణిస్తున్న బస్సుపై మిలిటెంట్లు దాడి చేసిన అనంతరం పాక్ గడ్డపై ఏ అగ్రశ్రేణి జట్టు పర్యటించలేదు.

జాతీయ గీతాలాపన వద్దు

ఆరంభ మ్యాచ్‌లో పాడితే చాలని ఎస్ఎస్‌సి కొత్త నిబంధన



కొలంబో: భారత్-శ్రీలంక జట్ల మధ్య ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా గురువారం పల్లెకెలె వేదికగా రెండోవన్డే జరగుతోంది. అయతే మ్యాచ్‌కు ముందు ఇరు జట్లు జాతీయ గీతాలాపన చేయకుండానే పోరుకు సిద్ధమయ్యాయి. సాధారణంగా ప్రతి మ్యాచ్ ఆరంభానికి ముందు ఇరుదేశాల క్రికెట్ జట్లు జాతీయ గీతాలాపన చేసిన తరువాతే ఫీల్డ్‌లోకి దిగుతాయి. అయితే శ్రీలంక క్రికెట్ బోర్డు (ఎస్ఎస్‌సి) తీసుకొచ్చిన కొత్త నిబంధనతో అది ఒక సిరీస్‌లో మ్యాచ్‌కు మాత్రమే పరిమితమైంది. కేవలం సిరీస్ ఆరంభపు మ్యాచ్‌కు మాత్రమే జాతీయ గీతాలాపన ఉండాలంటూ ఎస్ఎస్‌సి కొత్త నిబంధన తీసుకరావడమే ఇందుకు కారణం. ఇక నుంచి స్వదేశంలో మ్యాచ్‌లు జరిగేటప్పుడు ఓపెనింగ్ గేమ్‌లో మాత్రమే జాతీయ గీతాలాపన ఉంటుందని ఆ దేశ క్రికెట్ మీడియా మేనేజర్ దినేశ్ రత్నసింఘం తెలిపారు.

మిథాలీరాజ్‌కి షారూక్ క్షమాపణలు





న్యూఢిల్లీ: భారత మహిళా జట్టు కెప్టెన్ మిథాలీరాజ్‌కు బాలీవుడ్ బాద్‌షా షారూక్ ఖాన్ క్షమాపణలు చెప్పాడు. షారూక్ హోస్ట్‌గా ఓ టివి షో త్వరలోనే రాబోతుంది. దీనికి సంబంధించిన ఎపిసోడ్ కోసం గెస్ట్‌లుగా తన ఫ్రెండ్ కరణ్ జోహార్, మిథాలీరాజ్‌లను షారూక్ ఆహ్వానించాడు. ఈ ఎపిసోడ్ షూట్ కోసం మిథాలీ రాజ్ కరెక్ట్ టైమ్‌కి రాగా...షారూక్, కరణ్ జోహార్ మాత్రం 3-4 గంటలు ఆలస్యంగా వచ్చారు. దీంతో వాళ్లు వచ్చే వరకు మిథాలీ రాజ్ అక్కడే వేచి ఉండాల్సి వచ్చింది. ఇటీవల ఇంగ్లాండ్ ముగిసిన మహిళల ప్రపంచకప్ సమయంలో మిథాలీ రాజ్ మాట్లాడుతూ షారూక్ ఖాన్ అంటే నాకు చాలా ఇష్టం. ఒక వేళ డేట్‌కి వెళ్లాలనుకుంటే అతనితోనే వెళ్తాను. షారూక్ మాట్లాడే స్టైల్ చాలా బాగా నచ్చుతుంది అని వెల్లడించింది. ఆలస్యంగా షూట్ స్పాట్‌కి వచ్చిన షారూక్...తమ కోసం మిథాలీరాజ్ చాలాసేపటి నుంచి ఎదురుచూస్తోందని తెలియగానే వెంటనే ఆమె దగ్గరికి వెళ్లి క్షమాపణలు చెప్పాడట. తను ఆలస్యంగా రావడానికి సహేతుకమైన కారణాలను మిథాలీకి వివరించిన తర్వాతే...షారూక్ ఎపిసోడ్ షూట్‌ని స్టార్ట్ చేశాడట.

స్టార్ నెట్‌వర్క్‌కి ఐపిఎల్ హక్కులు ఇవ్వొద్దు

బిసిసిఐ, కేంద్రానికి డిష్ టివి లేఖ

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ప్రసార హక్కులను స్టార్ నెట్‌వర్క్ యాజమాన్యానికి ఇవ్వొద్దని కేంద్ర సమాచార ప్రసారాల శాఖతో పాటు బిసిసిఐ సిఈఓ రాహుల్ జోహ్రీ, బిసిసిఐ పాలకుల కమిటీని డిష్ టివి కోరింది.ఈ మేరకు అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ డిష్ టివి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జవహర్ గోయల్ ఓ లేఖను సమర్పించారు. స్టార్ నెట్‌వర్క్‌కి ఇప్పటికే హోం సిరీస్, దేశవాళీ క్రికెట్‌తో పాటు ఐసిసి టోర్నమెంట్ ప్రసార హక్కులు, ఆసియా కప్ హక్కులు కూడా ఉన్నాయి. దీంతోపాటుగా ఇతర దేశాలైన ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్ క్రికెట్ టోర్నమెంట్ల ప్రసార హక్కులు కూడా ఉన్నాయి. తాజాగా ఐపిఎల్ ప్రసార హక్కులను కూడా స్టార్‌కే ఇస్తే క్రీడల ప్రసారాల విభాగంలో స్టార్ నెట్‌వర్క్ గుత్తాధిపత్యం పెరిగి, వీక్షకులు పెద్దమొత్తాల్లో సబ్‌స్క్రిప్షన్ ధరలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖను సమాచార శాఖ, బిసిసిఐ సీఈఓ రాహుల్ జోహ్రీలతో పాటు కాంపిటేషన్ కమీషన్ ఆఫ్ ఇండియా, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియాలకు కూడా ఆయన పంపారు. ఇలాంటి పరిస్థితి కాంపిటేటివ్ ప్రపంచంలో ఎంతమాత్రం మంచిది కాదని ఆయన పేర్కొన్నారు.

10 ఓవర్ల క్రికెట్‌కు సెహ్వాగ్, గేల్, అఫ్రిది సై

యూఏఈ: ఒకప్పుడు 50ఓవర్ల వన్డే మ్యాచ్ వస్తుందంటే క్రికెట్ అభిమానులు టివిలకు అతుక్కుపోయేవారు. రోజంతా మ్యాచ్ చూస్తూ ఎంజాయ్ చేసేవారు. ఆ తర్వాత అది 20 ఓవర్లకు వచ్చింది. టి20లు వచ్చిన తర్వాత 50 ఓవర్లకు కాస్త ఆదరణ తగ్గిందనే చెప్పాలి. ధనాధన్ గేమ్‌తో ఈ పొట్టి ఫార్మట్ అంతలా ఆకట్టుకుంటోంది. కానీ ఇప్పుడు దానికన్నా పొట్టిఫార్మట్ వచ్చేస్తోంది. అదే 10ఓవర్ల క్రికెట్. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వేదికగా ఈ టీ-10 లీగ్‌ను నిర్వహించనున్నారు. ఈలీగ్‌లో పాల్గొనడానికి వీరేంద్ర సెహ్వాగ్, క్రిస్ గేల్, షాహిద్ అఫ్రిది, కుమార సంగక్కరతో పాటు మరికొంతమంది అంతర్జాతీయ క్రీడాకారులు అంగీకరించారు. పంజాబీస్, పక్తూన్స్, మరాఠా, బంగ్లాస్, సింధీస్, కేరళైట్స్ తదితర జట్లు ఈ లీగ్‌లో పాల్గొననున్నాయి. అఫ్రిది పక్తూన్స్ జట్టుకు సారథ్యం వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఎమిరేట్స్ క్రికెట్ బోర్డుతో కలిసి టి టెన్ స్పోర్ట్స్ ఈలీగ్‌ను నిర్వహిస్తోంది. ఈ ఏడాది డిసెంబర్ 21న షార్జా క్రికెట్ స్టేడియంలో మొదలయ్యే ఈ టోర్నీ 24న ముగియనుంది. కేవలం నాలుగు రోజుల పాటే జరగనున్న ఈలీగ్ క్రికెట్ అభిమానులకు ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి. యూఏఈలో త్వరలో ఆటగాళ్ల వేలం జరగనుంది. ఈవేలంలో 20కిపైగా అంతర్జాతీయ స్టార్లు పాల్గొననున్నట్లు సమాచారం.

సూరారంలో రెచ్చిపోయిన దోపిడిదొంగలు

- ఒకే అపార్ట్‌మెంట్‌లోని 3ప్లాట్లలో చోరీ, సుమారు 49తులాల బంగారు ఆభరణాలు, రూ,7లక్షల నగదు అపరహారణ

- ఆధారాలు సేకరించిన క్లూస్‌టీం, సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎసిపి, బిల్డర్ నిర్లక్ష్యం, అపార్ట్‌మెంట్‌లో భద్రత చర్యలు శూన్యం

దుండిగల్, ఆగస్టు 24 ప్రభాతవార్త: అర్ధరాత్రి దోపిడి దొంగలు రెచ్చిపోయారు. ఒకే అపార్ట్‌మెంట్‌లోని 3ప్లాట్లలో చొరబడి అందినకాడికి ఎత్తుకెళ్ళారు. స్తానికంగా కలకలం రేపిన ఈసంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు.. బాధితులు తెలిపిన వివరాల ప్రకార...కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్ సూరారం డివిజన్ పరిధి శ్రీరాంనగర్‌లోని వెంకట ప్రణీత రెసిడెన్సీ బ్లాక్-బీ అపార్ట్‌మెంట్‌లో 3ఫ్లాట్లలో ఒకేసారి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. వెంకటప్రణీత అపార్ట్‌మెంట్‌లోని రెండవ అంతస్థులోని ఫ్లాట్-201లో నివాసం ఉంటున్న ఈవీ.చౌదరి, పక్కనే ఉన్న ఫ్లాట్-202లో కిరాయికి ఉంటున్న ఓఆర్ఆర్ ఉద్యోగి వెంకటశివారెడ్డి ఇంట్లో, 3వ అంతస్థులోని ఫ్లాట్-304 నివాసం ఉంటున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కార్తిక్ ఇంటి తాళలు విరగొట్టి లోపలికి ప్రవేశించి 49తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ,7లక్షల రూపాయలను దోచుకెళ్ళారు. తాళాలు వేసి ఫ్లాట్లను లక్ష్యంగా చేసుకున్న దొంగలు తాళలు బద్దలుకొట్టి లోనికి ప్రవేశించి బీరువాలు, కప్‌బోర్డ్స్‌ను పగులగొట్టి అందిన కాడికి ఎత్తుకెల్లారు. ఫ్లాట్-201లోని ఈవీ.చౌదరి ఇంట్లో రూ,2వేల నగదు, ఫ్లాట్-202లోని వెంకట శివారెడ్డి ఇంట్లో 35తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ,6లక్షల నగదు, ఫ్లాట్-304లోని కార్తిక్ ఇంట్లో 14తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ,83వేల నగదును ఎత్తుకెళ్ళారు.


సంఘటన స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరిస్తున్న ఎసిపి ఎ.శ్రీనివాసరావు

తల్లి వైద్యం కోసం దాచిన సొమ్ము: కాగా ఔటర్‌రింగ్‌రోడ్డు శాఖలో సివిల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న వెంకటశివారెడ్డి తన బార్య, కూతురు, తల్లిదండ్రులతో కలిసి ఫ్లాట్-202లో గత 3నెలలుగా కిరాయికి ఉంటున్నారు. వెంకటశివారెడ్డి తల్లి సరస్వతికి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఇటీవల నిమ్స్ వైద్యశాలలో చేర్పించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో వారి బంధువులకు సమాచారం అందించారు. దీంతో ఆమెను పరామర్శించేందుకు వారి బందువులు బుధవారమే వెంకటశివారెడ్డి ఇంటికి చేరుకున్నారు. తన తల్లి వైద్య ఖర్చుల కోసం దాచిన రూ,6లక్షల రూపాయలతో పాటు పరామర్శించేందుకు వచ్చిన బందువుల బంగారు ఆభరణాలు, వెంకటశివారెడ్డి కుటుంబసభ్యుల బంగారు ఆభరణాలు అన్ని ఇంట్లో దాచి బుధవారం రాత్రి 11గంటల సమయంలో ఇంటికి తాళం వేసి సరస్వతిని చూసేందుకు నిమ్స్ వైద్యశాలకు వెళ్ళారు. ఇక 304లో నివాసం ఉంటున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కార్తీక్ తన తల్లిదండ్రులతో కలిసి గండిమైసమ్మ చౌరస్తాలో ఓ ప్రైవేటు హాస్టల్‌ను ఏర్పాటు చేసేందుకు కొన్ని రోజులుగా ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. ఈక్రమంలో బుధవారం రాత్రి 7గంటల సమయంలో ఇంటికి తాళం వేసి తన కుటుంబసభ్యులం దరితో కలిసి గండిమైసమ్మలోని హాస్టల్‌కు వెళ్ళి రాత్రి అక్కడే పడుకున్నారు. ఈనేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి కొందరూ గుర్తు తెలియని దుండగులు అపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించి మూడు ఫ్లాట్ల తాళాలను పగులగొట్టి లోనికి ప్రవేశించి దోపిడికి పాల్పడ్డారు. కాగా ఉదయాన్నే ఇండ్ల తాళాలలు పగులగొట్టి ఉండటాన్ని గమనించిన ఇరుగుపొరుగు విషయాన్ని బాధితులకు తెలిపారు. దీంతో హుటాహుటిన తమ ఇండ్లను చేరుకున్న బాధితులు దొంగతనం జరిగిన గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ అందే శ్రీనివాసరావు: సూరారంలోని ఒకే అపార్ట్‌మెంట్‌లో ఉన్న 3ఫ్లాట్లలో దోపీడీ జరిగిన ట్లు దుండిగల్ పోలీసుల ద్వారా సమాచారం అందుకున్న పేట్ బషీరా బాద్ ఏసీపీ అందె శ్రీనివాసరావు, సీఐ శంకరయ్యలు హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకున్నారు. ఆయా ఫ్లాట్లను సందర్శించి దోపిడి జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్‌టీం రంగంలోని దించి ఆధారాలను సేకరించారు. అదే సమయంలో బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అపార్ట్‌మెంట్‌లో భద్రత చర్యలు శూన్యం: సూరారం శ్రీరాంనగర్‌లోని వెంకటప్రణీత రెసిడెన్సీ బ్లాక్-బీ అపార్ట్‌మెంట్‌లో మొత్తంగా 16ఫా ట్లు ఉన్నాయి. అయితే అపార్ట్‌మెంట్ భద్రత కోసం బిల్డర్ ఏలాంటి చర్యలు చేపట్టలేదు. కాగా ఇక్కడ పనిచేస్తున్న వాచ్‌మెన్ ఈనెల 17నుండి విధులకు హాజరుకావడం లేదు. దీంతో దొంగలకు అన్ని విషయాల్లో కలిసొచ్చినట్లు పలువురు తెలుపుతున్నారు. ఇక అపార్ట్‌మెంట్ నిర్మాణాన్ని పరిశీలిస్తే బిల్డర్ కాసుల కోసం కక్కుర్తి పడినట్టుగా ఉందని, ఎక్కడా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కొనుగోలుదారుల నెత్తిన చెయ్యిపెట్టినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. నాసిరకం తలుపులు, కిటికీలతో పాటు ఎంతమాత్రం రక్షణ లేని గ్రిల్స్‌ను ఏర్పాటు చేయడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. సంవత్సరం క్రితమే అపార్ట్‌మెంట్ నిర్మాణాన్ని పూర్తి చేసిన బిల్డర్ అధిక ధరలకు ఫ్లాట్లను విక్రయించి సొము్మ చేసుకున్నట్లు తెలుస్తుంది. కాగా కనీసం అపార్ట్‌మెంట్‌కు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయలేదు. భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలతో పాటు భద్రత చర్యలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్న బిల్డర్ల పట్ల తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

రెండవ రోజున గాంధీకి వచ్చిన గవర్నర్

సికింద్రాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త: రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ రెండవ రోజు కూడా సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి వచ్చారు. ఆయన గురువారం వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. బుధవారం నాడు కుడికాలి ఏర్పడిన ఆనె చికిత్స కోసం ఆయన గాంధీ ఆసుపత్రికి వచ్చిన సంగతి తెలిసిందే. అయితే దానికి శస్త్ర చికిత్స జరపాలని వైద్యులు సూచించారు. ఈ నేపథ్యంలో గురువారం వచ్చిన గవర్నర్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవన్‌కుయమార్ ప్రధాన భవనంలోని నాలుగవ అంతస్తులోని లాబరేటరీకి తీసుకెళ్లారు. ఫిట్‌నెస్ పరీక్షలతో పాటు గవర్నర్ రక్తనమూనాలను వైద్యులు సేకరించారు. అన్ని పరీక్షలు పూర్తయిన తరువాత గవర్నర్ తిరిగి వెళ్లారు. గవర్నర్ నరసింహన్ కాలి మడిమకు ఏర్పడిన ఆనె తొలగింపునకు శస్త్ర చికిత్స చేయాల్సి వస్తుందని, అందులో భాగంగా రెండవ రోజు ఆసుపత్రికి వచ్చిన గవర్నర్‌కు వివిధ రకాల వైద్య పరీక్షలతో పాటుగా, రక్తనమూనాలను సేకరించాలమని సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవన్‌కుయమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ నరసింహారావు నేత తెలిపారు. శస్త్ర చికిత్స ఎప్పుడు నిర్వహించాలో తేదీపై నిర్ణయం తీసుకోలేదని, ఆపరేషన్ తరువాత మాత్రం పదిహేను రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. నేను ఫిట్‌గానే ఉన్నానంటు గవర్నర్ వైద్య నిపుణులతో పేర్కొన్నట్లు తెలిసింది. వైద్యపరీక్షల్లో భాగంగా ఆయనకు గాంధీలో ఫిట్‌నెస్ పరీక్షలు కూడా నిర్వహించారు.

అర్జున్‌రెడ్డి సినిమాలో అభ్యంతరకర సన్నివేశాలు తొలగించాలి: విహెచ్


గురువారం కేంద్ర సెన్సార్‌బోర్డు కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న విహెచ్, కాంగ్రెస్ కార్యకర్తలు

హైదరాబాద్ (కవాడిగూడ), అగస్టు 24 ప్రభాతవార్త: అర్జున్‌రెడ్డి సినిమాలో అభ్యంతరకరంగా ఉన్నటువంటి సన్నివేశాలను తక్షణమే తొలగించాలని లేనట్లయితే సినిమా చూసిన యువత తప్పుదోవ పట్టే ప్రమాదం ఉందని రాజ్యసభ మాజీ సభ్యులు వి.హనుమంతరావు అన్నారు. సినిమాలోని అశ్లీల, అభ్యంతరకర దృశ్యాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ కవాడిగూడ సిజివో టవర్స్‌లోని కేంద్ర సెన్సార్‌బోర్డు కార్యాలయం ముందు గురువారం కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. చిత్ర నిర్మాత, దర్శకులకు, కేంద్ర సెన్సార్ బోర్డుకు వ్యతిరేకంగా నాయకులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం హనుమంతరావు మాట్లాడుతూ అర్జున్‌రెడ్డి సినిమాతో యువతకు లేనిపోని ఆలోచనలు రావడంతో పాటు పెడదారిపట్టే ప్రమాదం ఉందన్నారు. గోడలపైనా, ఆర్టీసి బస్సుల మీద సినిమాకు సంబంధించిన లిప్‌లాక్ పోస్టర్లు అంటించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వినాయ చవితి పండుగ సందర్భంగా ఇటువటి సినిమాను విడుదల చేయడం దురదృష్టకరమన్నారు. సెన్సార్‌బోర్డు తక్షణమే స్పందించి సినిమాలోని అసభ్యకర, అశ్లీల, అభ్యంతరకర దృశ్యాలను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ధర్నా తర్వాత సెన్సార్‌బోర్డు అధికారులను కలిసిన వి.హనుమంతరావు వారికి వినతిపత్రం సమర్పించారు. కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీనగర్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

లండన్‌లో సైక్లింగ్ రైడ్‌లో వెండి పతకాలు సాధించిన బృందానికి కెసిఆర్ అభినందన

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,ఆగస్టు24 :లండన్‌లో జరిగిన 1436 కిలోమీటర్ల సైక్లింగ్ రైడ్‌ను విజయవంతంగా పూర్తి చేసి వెండి పతకాలు సాధించిన తెలంగాణ బృందాన్ని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రిఆ కల్వకుంట్ల చంద్రశేఖరరావు అభినందించారు. లండన్‌లో గత జూలై 30 నుంచి ఆగస్టు 4 వరకు 1436 కి.మీ. సైక్లింగ్ రైడ్ జరిగింది. లండన్ నుంచి ఎడిన్ బర్గ వరకు ఈ రైడ్ జరిగింది, ప్రపంచ వ్యాప్తంగా ఆనేక టీమ్‌లు పాల్గొన్నాయి. తెలంగాణ రాష్ట్రం నుంచి ఇంటెలిజెన్స్ డిఎస్పీ వి. సదానందరెడ్డి నాయకత్వంలోని సైక్లిస్టులు పాల్గొని వెండి పతకం సాధించారు. ఈ బృందంలో సదానందరెడ్డితో పాటు రాజేష్ కృష్ణమనేని, ప్రద్యుమ్న పెన్మచ,గౌతమ్ నార్నె, సాయిరామ కృష్ణ, కృష్ణ కూనం, జితేందర్ దద్వాయి ఉన్నారు. వీరంత గురువారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రిని కలిశారు. ముఖ్యమంత్రి వారిని అభినందించారు.

ఎన్‌జిఆర్ఐ ప్రతిష్టాత్మక అవార్డుకు సైంటిస్టు షకీల్ అహ్మద్ ఎంపిక

హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్తబె: ప్రతిష్టాత్మకో ఎన్‌జిఆర్ఐ-ఎహెచ్ఐ ఇండియన్ హైడ్రాలజీ లెక్చర్ అవార్డ్-2014కు హైదరాబాద్‌లోని సిఎస్ఐఆర్-ఎన్‌జిఆర్ఐ చీఫ్ సైంటిస్ట్ డా.షకీల్ అహ్మద్ ఎంపికయ్యారు. ఎన్‌జిఆర్ఐ హైదరాబాద్‌లో డా. షకీల్ అహ్మద్ 1982లో చేరారు. మైన్స్ పార్సిటెక్ నుండి ఆయన 1987లో పిహెచ్‌డి చేశారు. ఆయన ఆస్ట్రేలియా, ఇరాన్, ఈజిప్టు, కెన్యా, సుడాన్, చైనా, పాకిస్తాన్ లాంటి అనేక దేశాల్లో లెక్చర్స్ ఇచ్చారు. డా. అహ్మద్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ హైడ్రోజియోలజిస్ట్స్ నేషనల్ కమిటీ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ఆయన అనేక జాతీయ అవార్డులు అందుకున్నారు.

వచ్చే ఏడాది హైదరాబాద్‌లో సెంటర్‌ను ఏర్పాటు చేయనున్న ఆస్‌లార్స్ అకాడెమి

హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త: వైద్య, విద్యాలో మరో బ్రాండ్ ఇమేజ్ సంస్థగా హైదరాబాద్‌ను తయారు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆస్‌లర్స్ ఆకాడమి ప్రకటించింది. వచ్చే ఏడాది నుంచి హైదరాబాద్ తమ ఆకాడమి కే ంద్రాన్ని ఏర్పాటు చే యనుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. అంత ర్జాతీయ, జాతీయ స్థాయి గుర్తింపు కలిగిన హైదరాబాద్ కేంద్రం పనిచేసేందుకు ఆసక్తిని చూపుతున్నారని.... అందుకే ఈ చర్యలకు శ్రీ కారం చుట్టనున్నట్లు చెప్పారు. ఇప్పటికే తమ సంస్థ దేశంలో చెన్నయ్, కొల్‌కత్తా, బెంగుళూరు కొచ్చి కేంద్రాలున్నాయని తెలిపారు. యుకేలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ పరీక్ష కేద్రానికి తమ సంస్థ మెడి కల్ స్కిల్స్ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలకుగాను ఫెడరేష న్ ఆఫ్ రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్ అవార్డును అందజేసిందని తెలిపారు.మెడికల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఈ సంస్థను 2012లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

'దోస్త్ తుది విడత సీట్ల అలాట్‌మెంట్ 31న'

హైదరాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త: దోస్త్ అడ్మిషన్ల తుది విడత సీట్ల కేటాయింపు ఈనెల 31న చేస్తామని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ పాపిరెడ్డి తెలిపారు. ఈమేరకు విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వెబ్ ఆప్షన్లకు ఈనెల 26 నుంచి 29 వరకు గడువు ఇచ్చామన్నారు. 31న సీట్లను కేటాయించగా..సెప్టెంబర్ 1 నుంచి 4 లోపు ఆయా కాలేజీల్లో చేరాలని విద్యార్థులకు ఆయన సూచించారు.

26న టిఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల సమావేశం

భూ రికార్డుల ప్రక్షాళన విజయవంతంపై అవగాహన

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,ఆగస్టు24: ఈనెల 26న మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ భవన్‌లో టిఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేల సంయుక్త సమావేశం నిర్వహించాలని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. 80 ఏండ్ల తర్వాత రాష్ట్రంలో భూ రికార్డులను ప్రక్షాళన చేసే విప్లవాత్మక కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతున్నదని, దీన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు నిర్వహించాల్సిన బాధ్యతపై సమావేశంలో చర్చ జరుగు తోందని కెసిఆర్ వెల్లడించారు. గ్రామ,మండల,రైతు సంఘాల నిర్మాణం కూడా జరగాల్సి ఉన్నందున ఈ సమావేశాన్ని అత్యంత కీలకమైనదిగా భావించి హాజరు కావాలని ఆయన ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను కోరారు.

వినాయక మండపాలవద్ద జాగ్రత్తలు పాటించాలి

హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త: వినాయక మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ మండప నిర్వాహకులు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. విద్యుత్ ఫ్యూజెస్‌ను చెక్ చేసుకోవాలని నేచురల్, ఎర్త్ వైరింగ్ ఒకే సైజులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. బైపాస్ ఫ్యూజులు లేకుండా చూడాలని ఓవర్‌లోడ్ లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. మండపాల వద్ద వాటర్ హీటర్, టీ కిట్స్, స్టౌ తదితర విద్యుత్ పరికరాలను వినియోగించరాదని, విద్యుత్‌కు సంబంధించిన పనులు చేసేసమయంలో రబ్బర్ గ్లౌజులు ధరించాలని, ఇతర జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ పనులు వైర్‌మెన్, సూపర్‌వైజర్ పర్మిట్ తీసుకున్న తర్వాతే లైసెన్స్‌డ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో నే జరుగాలని, వైరింగ్ సక్రమంగా ఉందా, లూజ్ కనెక్షన్ ఉందా అనేది చెక్ చసుకోవాలని, స్విచ్‌బోర్డు, పవర్ సాకెట్స్‌లు మండపాల పమీపంలో ఉండకుండా చూడాలని కనీసం 1.5 మీటర్ల ఎత్తున ఉండేలా చూడాలని సూచించారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ద్వారా విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనివల్ల ఎలాంటి నష్టం వాటిల్లకుండా పండుగలను ఆనందంగా జరుపుకోవచ్చని సూచించారు.

కేంద్రంలో ఒబిసిలను వర్గీకరించడాన్ని స్వాగతిస్తున్నాం

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్,ఆగస్టు24,ప్రభాతవార్త: ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఓబీసీలకు అమలవుతున్న 27శాతం రిజర్వేషన్లలలో బిసిలను వర్గీకరించి అందరికీ సమన్యాయం చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సం క్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం, జాతీయ కమీషన్‌కు రాజ్యాంగభద్ధత, ఓబీసీలను వర్గీకరించడానికి కమీషన్ ఏర్పాటు తదితర చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడం బిసిలందరూ పూర్తిగా హర్షిస్తున్నామని అన్నారు. అలాగే ఏ సామాజిక వర్గానికి లేని క్రిమిలేయర్‌ను బిసిలపై రుద్దడం తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. క్రిమిలేయర్‌పై జాతీయ కాంగ్రెస్ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, ఈ వైఖరి కా ంగ్రెస్ పార్టీ మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు. అలాగే ఓబిసిలను వర్గీకరించడానికి కే ంద్రప్రభుత్వం ఇచ్చిన 12 వారాల గడువు ఎంతమాత్రం సరిపోదని, దీనిని కనీసం 12 నెలలకు పెంచాలని ఆయన కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండాలంటే బిసిల విభజన శాస్త్రీయంగా జరగాలని, వర్గీకరణతో బిసిలకు సమన్యాయం జరగేలా ఉండాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల అంతర్గత కలహాలకు దారి తీయకుండా చూడాల్సిన భాద్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు. వర్గీకరణ జరగాలంటే 2011 సంవత్సరంలో దేశంలో సేకరించిన జనాభా లెక్కలను కేంద్రం అధికారికంగా వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వివిధ బిసి సంఘాల నేతలు యస్.దుర్గయ్య, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్. విక్రంగౌడ్.కనకాల శ్యాం కురుమ, సింగం నాగేశ్వర్‌గౌడ్, మహేష్‌యాదవ్, గూడూరు భాస్కర్‌మేరు, రాంబాబు, ఇంద్రరజక, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒబిసి కులాల వర్గీకరణను స్వాగతిస్తున్నాం

ఎస్‌సి వర్గీకరణలో కేంద్ర ప్రభుత్వ జాప్యం: మంద కృష్ణ మాదిగ

సికింద్రాబాద్, ఆగస్టు 24 ప్రభాతవార్త: ఓబిసి కులాల వర్గీకరణ వల్ల అత్యంత వెనకబడిన కులలకు ప్రయోజనం కలుగుతుందని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఓబిసి కులల వర్గీకరణకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. సికింద్రాబాద్ పార్సిగుట్టలోని ఎంఆర్‌పిఎస్ జాతీయ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంద కృష్ణ మాట్లాడుతూ సమాజంలోని బిసి కులాల్లో అటు రాజకీయంగా, ఇటు ఆర్థికంగా బల బలపడిన కులాలకు చెందినవారే 90 శాతం మంది రిజర్వేషన్ల ఫలాలు పొందుతున్నారుని తెలిపారు. కేంద్రం నిర్ణయం వల్ల అనేక పేద వర్గాల ఉన్నతి సాధ్యమౌతుందన్నారు. దళితుల్లో కడా ఇటువంటిరకమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా బపడిన వర్గాలే రిజర్వేషన్ల నుంచి ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణపై కేంద్రం ఎందుకు సరైన నిర్ణయం తీసుకోవాడం లేదన్నారు. దళితుల్లో సైతం అత్యంత వెనకబడిన వర్గాలున్నాయని, అటువంటి వారికి రిజర్వేషన్‌ల ఫలాలు దక్కడం లేదన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణ జరిగినప్పుడే అటువంటి వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని 1965వ సంవత్సరంలోనే లోకూర్ కమిషన్ స్పష్టం చేసిన విషయాన్ని మంద కృష్ణ గుర్తు చేశారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో ఉషా మెహ్రా కమిటీ కూడా లోకూర్ తరహాలో నివేదిక ఇచ్చిందన్నారు. అయినప్పటికి నాటి యుపిఎ, నేటి ఎన్‌డిఎ ప్రభుత్వాలు వర్గీకరణలో జాప్యం చేస్తున్నాయని విమర్శించారు. అప్పట్లో వర్గీకరణ వల్ల దళితులు ఎదుగుతారని, ఆర్థికంగా లాభపడ్డ కొందరు అడ్డుతగిలారని, అదే విధంగా నేడు కూడా జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.


గురువారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న జానారెడ్డి, చిత్రంలో షబ్బీర్ అలీ తదితరులు

కాళేశ్వరం ప్రజాభిప్రాయసేకరణ సందర్భంగా కాంగ్రెస్ నేతలపై దాడి అప్రజాస్వామికం: జానారెడ్డి

హైదరాబాద్ ఆగస్టు 24 ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణంకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు తమ అభిప్రాయం చెప్పనివ్వకుండా టిఆర్ఎస్ నేతలు అడ్డుకోవడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్షానేత కె.జానారెడ్డి విమర్శించారు. గురువారం అసెంబ్లీ ప్రెస్‌హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై పోలీసులు, టిఆర్ఎస్ కార్యకర్తల దాడిని జానారెడ్డి తీవ్రంగా ఖండించారు.ప్రాజెక్టులు కట్టాలా వద్దా అని అధికారులు అని ప్రశ్నించడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీయే ప్రాజెక్టులకు అడ్డుపడుతోందని టిఆర్ఎస్ నేతలు ప్రచారం చేయడం సరికాదన్నారు. ప్రాజెక్టులు కట్టొద్దనేది తమ అభిమతం కాదని స్పష్టం చేశారు. ప్రజలకు తమకు రావాల్సిన పరిహారంపై ప్రశ్నించడం వారి హక్కు అని స్పష్టం చేశారు. ప్రశ్నించిన వారిపై పోలీసులతో దాడి చేయడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం భూసర్వే చేయిస్తుందనే దానిపై మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ భూసేకరణ విధివిధానాలు బయటపెడితే సమాచారం తెలుస్తుందన్నారు. అఃలపక్షంను పిలిసి చర్చిస్తే తాము దానికి సూచనలు సలహాలు ఇస్తామన్నారు.శాస్త్రీంగా చేస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుందన్నారు. ప్రజలకు ఉపయోపడే వాటిని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందన్నారు.శాసనమండలి విపక్షనేత షబ్బీర్ అలీ మాట్లాడుతూ వ్యవస్థను పరిరక్షించాల్సిన పోలీసులే దాడులకు దిగడం అన్యాయమని అన్నారు. నేరెళ్ల సంఘటనతో కూడా పోలీసులకు బుద్ధి రాలేదన్నారు. పోలీసులను వాడుకుని ప్రభుత్వం ప్రజావ్యతిరేక నిర్ణయాలు అమలు చేయాలని చేస్తోందని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణకి పోలీసులు మోహరించి ప్రజలను భయాందోళనకు గురి చేశారని విమర్శించారు. అనుభరాహిత్యం, మొండితనంతో కెసిఆర్ పాలనకు ఎదురుదెబ్బలు తగులుతున్నాయన్నారు. భూ సర్వేకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని, గతంలో చేసిన సమగ్ర కుటంబంసర్వే ముందు బయటపెట్టాలని అన్నారు. విధి విధానాలు లేకుండా సర్వే చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. . నట్రిపుల్ తలాక్‌పై మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ సుప్రీం తీర్పు పూర్తి స్థాయిలో వచ్చాక చూసి స్పందిస్తామన్నారు.

సదావర్తి భూములను పరిరక్షించాలి: సిపిఐ నారాయణ

హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త: సదావర్తి ట్రస్టు భూముల పరిరక్షణకు ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ భూముల అమ్మకంతో పాటు వేలం వేయడాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన రాష్ట్ర సిఎం చంద్రబాబు సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి తర పున గురువారం నారాయణ లేఖ రాశారు. అత్యంత ఖరీదైన భూముల అమ్మకానికి సంబంధించిన వ్యవ హారాలను ప్రభుత్వం విరమించు కోవాలని సూచిం చారు. ప్రజల ఆసక్తితో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ భూములను కాపాడాలన్నారు. భూముల పరిరక్షణ పట్ల స్పందించని ప్రభుత్వం వాటి అమ్మకానికి చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. భూముల పరిరక్షణ అంశాన్ని గాలికొది లేయడంతో ఇప్పటికే ఈ ట్రస్టు భూమిలో అనేక మంది ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తుల కబంధ హస్తాల్లో పోయిం దని ఆందో ళన వ్యక్తం చేశారు. చెన్నయ్ నగరానికి నడిబొడ్డునున్న ఈ భూములనుపరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాని దేనని స్పష్టం చేశారు. సాధారణ ప్రజల సంక్షేమం కోసం రాజా వాసిరెడ్డి వెంకట్రాది నాయుడు 471 ఎకరాలను సదావర్తి ట్రస్టు ఇచ్చార ని తెలిపారు. ఇక్కడ ఎకరం భూమి రిజిస్ట్రేషన్ విలువ ఆరు కోట్ల రూపాయ లుండగా ప్రభుత్వం ఈ భూమిని కేవలం 22 కోట్ల రూపాయలకే అమ్మకానికి పెట్టిందని తెలిపారు. ఈ ప్రయత్నాలను విరమించుకొని భూముల పరిర క్షణకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.

విలీన దినోత్సవాన్ని స్వాతంత్ర్య ఉత్సవంగా జరపాలి: సీపీఐ తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా స్వాతంత్ర్య ఉత్సవంగా జరపాలని సీపీఐ డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సందర్భంగా సాయుధ పోరాట త్యాగాలను అనేక సందర్భాలలో టీఆర్ఎస్ అధినేత చంద్ర శేఖర్‌రావు ప్రస్తావించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుర్తు చేశారు. విలీన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని నాడు టీఆర్ఎస్ సైతం డిమాండ్ చేసిందన్నారు.

అక్టోబరు నుంచి నూతన ఎక్సైజ్ పాలసీ

హైదరాబాద్,ఆగస్టు 24 ప్రభాతవార్త: నూతన ఎక్సైజ్ పాలసీ అక్టోబరు నుంచి ప్రారంభం కానుంది.సుప్రీంకోర్టు గురువారం ఇచ్చిన ఆదేశాలమేరకు కొత్త నిబంధనలు అమలు కానున్నాయి.జాతీయ రహదారికి 500 మీటర్ల దూరంలో వైన్స్,బార్లు ఏర్పాటు విషయంలో నిబంధనలు విధించడంతో కొందరు కోర్టును ఆశ్రయించారు.ఏప్రిల్ 1 నుంచి జాతీయ రహదారులకు 500 మీటర్ల దూరంలో మద్యం విక్రయాలు నిలిపివేశారు.ఈ విషయంలో కోర్టులో కేసు నడుస్తుంది.చాలా కాలం ఈ కేసు కోర్టులో పెండింగ్‌లో కొనసాగింది.తాజాగా వెలువడిన తీర్పు ప్రకారం ఎక్సైజ్ పాలసీలో కొన్ని మార్పులు రానున్నాయి. ముఖ్యంగా వైన్స్,బార్‌ల నిర్వహణ భారంగా మారుతున్నం దున ఫీజు విషయంలో వెసలుబాటు కల్పించడం,జనభా ప్రాతిపదికన షాపుల నిర్వహణ, షాపుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు స్వీకరించడం, మరింత పారదర్శకంగా షాపుల నిర్వాహణతో పాటు ప్రస్తుత నిబంధనలు కాకుండా ఎక్కువ సంఖ్యలో షాపులు నిర్వహించే విధంగా ఎక్సైజ్ పాలసీ రాబోతుంది. ఇందుకోసం అధికారులు నిబంధనలను సిద్ధం చేయనున్నారు.

పదోన్నతులకోసం 13 మంది ఎంపిక

హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త: వివిధ ప్రభుత్వ విభాగాల్లో పదోన్నతుల కోసం అర్హులైన 13 మందిని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.జోషి నేతృత్వంలోని కమిటి ఎంపిక చేసింది. బిసి సంక్షేమ శాఖ, హోం, విద్య తదితర విభా గాల్లో నుండి ఈ ఎంపిక జరిగింది. బిసి సంక్షేమ శాఖ డిప్యూటి డైరెక్టర్‌తో పాటు 5గురు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, ఇద్దరు సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్ ఒకరు డిప్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ (హోం) నలుగురు విద్యాశాఖ నుండి పదోన్నతులకోసం ఎంపికైన వారిలో ఉన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.